# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, జూలై 23, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- V నంబరు --6

శక సంవత్సరము - 1926, శ్రావణం - 1

**FRIDAY, THE 23rd JULY, 2004**

**12 L.A. I (II) S. VOL-- V No. - 6**

1 - Sravan , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

# ( పన్నెండవ శాసనసభ)

**( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు ఇరువై నాల్గవ రోజు )**

**శుక్రవారము, జూలై 23, 2004**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**23-7-2004**

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. సభా సమక్షములో ఉంచిన పత్రములు
5. 2004-2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . XL (40) – ప్రభుత్వరంగ సంస్థలు
అభ్యర్థన నెం . XXXIX (39) – ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్స్
అభ్యర్థన నెం . XXXVII (37) – పర్యాటన, కళలు, సంస్కృతి
అభ్యర్థన నెం . XXXVI (36) – పరిశ్రమల, వాణిజ్యం
అభ్యర్థన నెం . XXVI (26) – మత సంబంధ ధర్మాదాయాల నిర్వహణ
అభ్యర్థన నెం . XXIX (29) – అడవులు, శాస్త్ర, సాంకేతి పర్యావరణం
అభ్యర్థన నెం . XX (20) – కార్మిక, ఉపాధి కల్పన

(ప్రతిపాదించబడినవి)

6. అనధికార తీర్మానము (తిరస్కరించబడింది)

7. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

ప్రభుత్వ సర్వీసులో పనిచేయుచున్న తాత్కాలిక మరియు కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరణ చేయుట గురించి

8. ప్రకటన

రైల్వే వినియోగదారుల సంఘాల మెంబర్ల నియామకం గురించి

----------

## సభా కార్యక్రమము

MR. SPEAKER: Adjournment Motion given notice of by Sri T. Devender Goud and others regarding the decision of the Government in issuing order for implementation of 5% reservation to Minorities without taking the Assembly into confidence and without giving thought though it is in Session, lead to stay order of the High Court is dis-allowed.

Another Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and others regarding the stay order of the High Court on 5% reservation to Minorities in Education and Employment thereby the students who had already taken admission are gitated is dis-allowed.

Another Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy and others regarding the stay order of the High Court on 5% reservation to Minorities in Education and Employment is dis-allowed.

Another Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy regarding agitation among B.C. students in the State for non-payment of College fees by the Government due to them and for imprisoning the agitating students of Mahabubnagar in jail is dis-allowed.

The final Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu regarding the need to take up alternate arrangements to vacate the stay order of the High Court or to appeal in Supreme Court on implementation of 5% reservation to Minorities to avoid loss to students in the academic year is dis-allowed.

శ్రీ నోముల నరసింహయ్య(నక్రెకల్): సబ్‌జుడిస్ అయ్యే విషయం మాట్లాడము. ఇక్కడ ప్రధానమైన విషయం ఏమంటే immediately after GO మైనారిటీస్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో రిజర్వేషన్స్ ఇచ్చారు. They are in the line. వారి పరిస్థితి ఏమిటి? వారి పరిస్థితి అగమ్యగోచరంగా, గందరగోళంగా ఉంది. తమరు చెప్పిన ఆదేశాలను శిరసావహిస్తాము. అటువైపు వెళ్లము. Government must take care of it.

MR. SPEAKER: The whole issue is before the Court. Once it is in the Court, the matter becomes sub-judice and till judgment is given, it can't be taken up in the House.

SRI T. DEVENDER GOUD: We know the legal position. We know our limitations. We know the limitations of this House. But still there are issues that can be discussed in the House.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్(నాగర్ కర్నూలు): అధ్యక్షా, 1996లో మోసపోయాము. మరలా 2004లో మోసపోవాలా? ప్రభుత్వంనుండి స్పష్టత ఉండాలి. మైనారిటీస్ పరిస్థితి ఏమిటి?

మిస్టర్ స్పీకర్: మీరు ఇచ్చిన ఎడ్‌జర్‌మెంట్ మోషన్‌లు ఇప్పుడే చదివి వినిపించాను. ఈ ఇస్యూ కోర్టు ముందు ఉంది కాబట్టి మీరు కోర్టు ఇచ్చిన స్టే మీదగాని, ఈ ఇస్యూ మీదగాని చర్చించటం భావ్యం కాదు.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: ఈ సభలో చర్చించినందువల్ల స్పష్టత వస్తుంది.

మిస్టర్ స్పీకర్: కోర్టులో ఉన్న ఇస్యూ రాకుండా మీరు వేరే ఫామ్‌లో రండి. I will definitely examine it and take a decision.

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ): గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు పేపర్లలో వచ్చింది.

MR. SPEAKER: You come in a different form, I will examine it.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: ఇంతకంటే ఎజెండా ఏమి ఉంటుంది సర్.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి(ఇందుర్తి): మైనారిటీలు 5% రిజర్వేషన్ వస్తుందని ఆశపడ్డారు. కోర్టు తీర్పుద్వారా వారికి నిరాశ మిగిలింది.

MR. SPEAKER: Your Adjounment Motions are clearly sub judice. మీ ఆవేదనను అర్థంచేసుకున్నాను. ఈ ఇస్యూ ఇక్కడ చర్చించటం సబ్‌జుడిస్ కాబట్టి మీరు వేరే రూల్‌క్రింద రండి. దానిని ఎగ్జామిన్‌చేస్తాను. I will definitely examine and consider it.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి ప్రకటన పత్రికల్లో వచ్చింది.

MR. SPEAKER: You come in a different form. You come under a different rule. I will definitely examine it. I can allow it. As the matter is sub judice I can't permit anyone to speak.

(INTERRUPTIONS)

You come under a different rule. You are all experienced Legislators here. You come under a different rule. Let me examine.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: ఇది చాలా ముఖ్యమైన అంశం.

మిస్టర్ స్పీకర్: ఈ అంశం ముఖ్యం కాదని నేను అనటంలేదు. I appreciate your concern. Clearly the matter is before the Court. Hence it is sub judice. It can't be taken up. Therefore, you come under different rule. You come in a different form. Definitely I will get it examined.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: కేసు మెరిట్స్‌లోకి పోవటంలేదు. జరుగుతున్న పరిస్థితుల మీద మా ఆందోళన చెప్పాలి. పిల్లల పరిస్థితి అంతా గందరగోళంలో పడిపోయింది. దానికి మార్గం ఏమిటో చర్చించాలి. ఈ సభలో అంతకంటే ముఖ్యమైన విషయం ఏముంటుంది?

MR. SPEAKER: You know the rule position. you seethe rule 65. The rule 65(7) is very clear. The Motion shall not deal with any matter which is under adjudication by Court of law having jurisdiction in any part of India.

SRI T. DEVENDER GOUD(Medchel): We know the rules.

శ్రీ ఇ. దయాకరరావు(వర్ధన్నపేట): కోర్టుకు వెళతారని తెలుసు. కావాలనే మోసం చేశారు.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: 1995లో ఈ పరిస్థితి వచ్చింది. ఆరోజు కోర్టుకు వెళ్లారు. ఈనాడు మరలా జి.ఓ. ఇచ్చారు. మరలా కోర్టుకు వెళ్లటం జరిగింది. దీనిపై చర్చించాలి.

MR. SPEAKER: The matter is sub judice. You come under a different rule. Definitely, I will examine it.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: ఇది చాలా ముఖ్యమైన విషయం.

MR. SPEAKER: I am not denying. The matter is sub judice. మీరు వేరే రూల్‌క్రింద రండి. Definitely I will examine. Any matter which is not sub judice, if you come under different rule, I will definitely allow it.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి: ముఖ్యమంత్రిగారు దీనిపై స్పందించారు. దీనిపై అసెంబ్లీలో ఒక ప్రకటన చేస్తే బాగుంటుందని అనుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: ఎజెండా చాలా ఉంది. Non-official resolutions, question hour, demands, 304 లు ఉన్నాయి. మీరందరూ సహకరించాలి.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: దీనిపై చర్చించాలి. We are unable to show our faces. గతంలో ఏమి జరిగిందో అదే ఇప్పుడు కూడా జరుగుతోంది. ఈ అంశాలను పరిశీలించటానికి దయచేసి చర్చించాలి.

MR. SPEAKER: You come under a different rule. I will definitely examine it. Once the Adjournment Motion is dis-allowed, we can't take it up.
ఉ.8.40

మిస్టర్ స్పీకర్: ఒకసారి అడ్జర్న్‌మెంట్ మోషన్ డిజెలౌ అయిన తరువాత we cannot take up the matter. కిషన్ రెడ్డిగారు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ కూడా డిజెలౌ చేశాను. He may come in a different form. మీరు కూర్చోవాలి. ఇష్యూస్ చాలా ఉన్నాయి. ఏజెండా చాలా ఉంది. అయామ్ గోయింగ్ టు క్వశ్చన్ అవర్.

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్): బిసిల విషయంలో చర్చించాలి అనుకున్నాము. బిసిల విషయం సబ్ జుడిస్ కాదు. వారిని మహబూబ్ నగర్‌లో జైలులో పెట్టారు.

SPEAKER: You come under a different rule. I will definitely allow.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్: ఆ విషయం కాకుండా ఇంకో విషయం చర్చించాలి. ప్రజలు మిమ్ములను నిలదీస్తారు.

మిస్టర్ స్పీకర్: క్వ .నె..402 . I am going to Question Hour. మీరందరూ సహకరించాలి. ఈ ఇష్యూ సబ్ జుడిస్ కాబట్టి మీరు వేరే రూల్ క్రింద రండి. I am reiterating once again. ఈ ఇష్యూను క్లోజ్ చేయడం లేదు. మీరు వేరే రూల్ క్రింద రండి. వేరే రూల్ క్రింద రెయిజ్ చేయండి. చర్చించడానికి అవకాశం ఉంటుంది. I will definitely allow it.

(అంతరాయం)

శ్రీ చాడా వెంకట రెడ్డి:అధ్యక్షా, ఒక అడ్వయిజ్ . దీని గురించి ప్రభుత్వంతో ఒక స్పష్టమైన స్టేట్‌మెంట్ ఇప్పించండి. కోర్టులో ఉంది కాబట్టి స్టేట్‌మెంట్ ఇప్పించండి.

మిస్టర్ స్పీకర్: 15 నిమిషాల నుండి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. Adjournment Motion has been dis-allowed. Once it is dis-allowed, it cannot be taken up.

శ్రీ జి.కిషన్ రెడ్డి: ఫీజుల గురించి ఆందోళన చేస్తే బిసి విద్యార్థులను జైలులో పెట్టారు. వారిని జైలు నుండి విడిపించాలి.

మిస్టర్ స్పీకర్: ఈ సమస్యను చర్చించవద్దని చెప్పడం లేదు. అడ్జర్న్‌మెంట్ మోషన్ క్రింద డిజెలౌ చేశారు. అది కోర్టులో ఉంది . సబ్‌జ్యుడిస్ కాబట్టి ఏ విధంగా టేకప్ చేయాలో పరిష్కారం కావాలని, సలహాలు ఇవ్వాలని అనుకుంటే వేరే రూల్ క్రింద I will examine it and take it up. ఒకసారి డిజెలౌ అయిన తరువాత I cannot allow. క్వశ్చన్ అవర్ టేకప్ చేయాలి. ఎజెండా చాలా ఉంది. క్వశ్చన్ అవర్ ఉంది. ప్రయివేటు మెంబర్స్ రెజల్యూషన్స్ ఉన్నాయి. 304లు ఉన్నాయి. There is a lot of Agenda.

శ్రీ చాడా వెంకట రెడ్డి: ముఖ్యమంత్రిగారు ఢిల్లీ నుండి స్పందించారు.

శ్రీ ఎన్.నర్సింహయ్య: పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. రూల్ 66 సర్............

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః అడ్జర్‌మెంట్ మోషన్ డిజెలౌ అయిన తరువాత పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటే ఎలా? బిజినెస్ స్టార్ట్ కాకుండానే పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటే ఎలా? అయామ్ సారి నర్సింహయ్యగారూ. క్వశ్చన్ అవర్ స్టార్ట్ అయిన తరువాత you try to attract the Chair. ఎజెండా స్టార్ట్ కాలేదు. శాసనసభ్యులకు ఛైర్‌ను, ఎలా ఎట్రాక్ట్ చేసుకోవాలో తెలుసు. We have not taken up Agenda as yet. Where is the question of point of order?

శ్రీ ఇ.దయాకర్ రావుః మరొక్కసారి మైనారిటీలను మోసం చేసింది. కోర్టులో పోతుందని తెలుసు. తెలిసి ఉండి మోసం చేశారు.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్ః గవర్నమెంట్‌ను చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ః నర్సింహయ్యగారూ,ఎజెండా స్టార్ట్ కాలేదు. So, there is no question of point of order. The second thing is అడ్జర్న్‌మెంట్ మోషన్ డిజెలౌ అయింది. సబ్జక్ట్ ఇంపార్టెన్సు ఉంది కాబట్టి మీరు వేరే రూపంలో రండి. Definitely I allow it. It is a very senstive issue. విద్యార్థుల భవిష్యత్తు ఏమిటి అనేది, the issue is before the Court. ఇష్యూ కోర్టులో ఉన్నప్పుడు we cannot take it up. You are very senior Member. After Question Hour, you come under different rule. I will definitely examine it.

(అంతరాయం)

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్ఃదేవేందర్ గౌడ్‌గారు ఈ ఇష్యూను ఎలా రెయిజ్ చేయాలో you have got options. After Question Hour you raise it. ప్రశ్నోత్తరాల సమయం . ఈ ఇష్యూ పైన my stand is very clear. I am giving you so many options.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్ః ఎవరు మైనారిటీలకు అన్యాయం చేస్తున్నారో బయట పెట్టాలి.

SPEAKER: The matter is sub judice. Let us qo into Question Hour now. Kindly co-operate.
ఉ.8.50

శ్రీ ఎన్.నర్సింహయ్యః అధ్యక్షా, నేను సబ్జెక్ట్ లోకి పోను. నాకు ఒకసారి మైకు ఇవ్వండి. ఒక సూచన మాత్రం చేస్తాను.

(అంతరాయం)

MR.SPEAKER: After Question Hour, there will be Tea Break and during that period I will convene a meeting with the Floor Leaders so as to sort out the problem. క్వశ్చన్ అవర్ అయిన తరువాత ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ కాండక్ట్ చేసి అందులో ఈ విషయం గురించి సార్టవుట్ చేయిస్తాను. దయచేసి కూర్చోండి. ప్లీజ్.....

శ్రీ ఎమ్. ఎ. గఫూర్:	ఈ విషయంలో ప్రభుత్వ వైఖరి ఏమిటో స్పష్టం చేయమనండి సార్?

MR.SPEAKER: I have already told you. I cannot allow anybody as the matter is subjudiced.

(Interruptions)

There are two issues involved i.e. when the Adjournment Motion is disallowed, there is no question of allowing anybody to discuss the matter and secondly as sensing the importance of the issue, I have already assured you that I would convene a meeting with the Floor Leaders. అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్ అలౌ అయిన తరువాత ఇక దానిగురించిమాట్లాడడం సమంజసం కాదు. టీ బ్రేక్‌లో హౌస్ అడ్జర్న్ అయిన వెంటనే ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ కాల్‌ఫార్ చేస్తాను. ఆ సమయంలో దానిగురించి ప్రభుత్వం ఏమి చెబుతుందో వినండి. దానిపై మీరు శాటిస్ఫై కాకపోతే అప్పుడు మీరు కావాలంటే వేరే ఫామ్‌లో వస్తే అలౌ చేస్తాను.

శ్రీ సిహెచ్ వెంకట రెడ్డి: అధ్యక్షా, ఈ విషయంలోగవర్నమెంటు మౌనంగా వుండడం సమంజసం కాదు. దీనిపై కనీసం ఒక స్టేట్‌మెంట్ అయినా ఇవ్వమని చెప్పండి. మీరు గవర్నమెంటుకు డైరెక్ట్ చేయండి అధ్యక్షా.

MR.SPEAKER: Since the Adjournment Motion is disallowed, there is no question of directing the Government to reply. Please co-operate with the Chair.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ముస్లిమ్ మైనారిటీల జీవో కోర్టు పరిధిలోని అంశం కాబట్టి దాన్ని చర్చిస్తే సబ్‌జుడిష్ అవుతదుంది. కాని మహబూబ్‌నగర్‌లో బీసీ విద్యార్థులను జైళ్లల్లో పెట్టారు. కనీసం ఆ విషయం చర్చించడానికైనా అనుమతివ్వండి.

(అంతరాయం)

MR.SPEAKER: I request you to please come under a different rule, so that I will allow you.

SRI AKBARUDUDDIN OWAISI (Chandrayanagutta): Mr. Speaker, Sir, I request the Government to please come with a Statement.

MR.SPEAKER: I request all the Members to kindly understand the situation and I have also made my stand very clear that all the options are kept open before the House. Now, the issue is not before the Government, the issue is before the Chair. As I have already told you that I will convene a meeting with the Floor Leaders wherein the issue can be sorted out. I am giving you many options.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, ప్రభుత్వం దొంగ జీవో ఇచ్చి ముస్లిమ్ మైనారిటీలను మోసం చేసింది.ఈ ప్రభుత్వానికి ఆ జీవో అమలు విషయంలో చిత్తశుద్ధి లేదు సార్.గవర్నమెంటును ఈ విషయం మీద ఒక స్పష్టమైన స్టేట్‌మెంటు ఇవ్వమని చెప్పండి సార్.

(అంతరాయం)

MR.SPEAKER: After Question Hour, I will call the Floor Leaders.

(Interruptions)

You have already taken half an hour time. Please cooperate with the Chair. To-day is the Members' day and non-official resolutions are there. There are certain rules and procedures according to which the business of the House has to be conducted.

(Interruptions)

Many options are opened before the House, therefore, you please utilise them.

శ్రీ పి. కేశవ్: సార్, ఈ ప్రభుత్వం చేయబోయే పనుల గురించి గాని, తీసుకోబోయే నిర్ణయాల గురించి కాని ఈ సభలో చెప్పడం లేదు సార్, అవన్నీ వార్తా పత్రికలద్వారానే తెలుసుకోవలసి వస్తున్నది. ఇదేం పద్ధతి సార్? ఈప్రభుత్వం హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవడం లేదు. ఇది మంచి పద్ధతి కాదు సార్?

శ్రీ ఇ. దయాకర్ రావు: అనీ విషయాలపైనా మాట్లాడే రోశయ్య గారు ఈ విషయంలోస్పందించి ఏమైనా చెప్పమనండి సార్?

శ్రీ పి. కేశవ్: ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయమనండి సార్?

శ్రీ ఎమ్.ఎ గఫూర్: అధ్యక్షా, ముస్లిమ్ ప్రజల మనో భావాలు దెబ్బ తినే పరిస్థితి వుంది సార్. ముస్లిమ్ మైనారిటీలకు రిజర్వేషన్ అమలు చేస్తారా లేదా అన్న విషయంపై ప్రభుత్వం స్పష్టంగా చెప్పవలసిన అవసరముంది సార్? ప్రభుత్వాన్ని దీని మీద ఒక స్టేట్‌మెంట్ ఇవ్వనమని చెప్పండి సార్?

(అంతరాయం)

శ్రీ సిహెచ్. వెంకట రెడ్డి: అధ్యక్షా, హైకోర్టు పరిధిలో వున్న ఈ విషయంపై చర్చించడం సబ్‌జుడీస్ అవుతుందనుకుంటే ప్రభుత్వం వైఖరి ఏమిటో స్పష్టం చేస్తు ప్రభుత్వాన్ని ఒక స్టేట్‌మెంట్ ఇమ్మనండి.
ఉ.9.00

శ్రీ జి. కిషన్ రెడ్డి:అధ్యక్షా, మహబూబ్ నగర్‌లో బిసి విద్యార్థులను జైలులో పెట్టారు. దాని గురించి కూడా స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరుతున్నాను.

MR.SPEAKER: You please come under a different rule.

శ్రీ జి.కిషన్ రెడ్డి: ఈ రోజు కూడా అన్ని విషయాలు చర్చిస్తున్నాము. బిసి విషయాలు చర్చించాలని బిఎసిలో అనుకున్నాము.

మిస్టర్ స్పీకర్: Let us go to the Question Hour.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, 294 మంది శాసనసభ్యులు ఉన్నటువంటి సభలో ఒక మెంబర్ ఎన్నిసార్లు, ఎంత కాలం డిస్టర్బ్ చేయగలడనేది కిషన్‌రెడ్డిగారు రుజువు చేస్తున్నారు. మీ వాదన మీరు చెప్పారు. వారు మాట్లాడారు. దయచేసి ప్రభుత్వం వైపు నుండి కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి తప్ప అది లేకుండా........

(అంతరాయం)

మీకు ఆఫ్‌యాన్‌అవర్ అయినా సరిపోలేదు. రెండవది, మీకు గోల చేయడం తప్ప ఇంకోటి ఏముంది? కొంతమంది శాసనసభ్యులు తెల్లవారి లేచి శాసన సభలో కాలు పెట్టేముందే ఎలా డిస్ట్రబ్ చేయాలో , ఏ మి చేయాలో నెత్తిన ప్రమాణం చేసి వస్తారు. ఆషామాషీగా మాట్లాడే విషయం కాదు. ప్రభుత్వం మైనారిటీలకు రిజర్వేషన్ ఇవ్వాలని గతంలో ప్రయత్నం చేసింది. కోర్టులో స్ట్రక్‌డౌన్ అయింది. దరిమిలా వచ్చిన ప్రభుత్వం దాని గురించి శ్రద్ధ తీసుకోలేదు. అది అంతా పాత కథ. లేటెస్ట్‌గా మైనారిటీలకు చిరకాలంగా ఉన్న కోరికను దృష్టిలో పెట్టుకొని ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో సదుపాయాలు కల్పించే నిమిత్తం ఐదు శాతం ఇవ్వాలని జి.ఓ. ఇష్యూ చేశాము. ఆ రోజు ప్రస్తావన వస్తే చెప్పాము. జిఓ మాత్రం చాలదని సబ్జెక్ట్ టు ది కరక్షన్, అక్బరుద్దీన్ ఒవైసీగారు, మరొకరు మాట్లాడుతూ దీనికి సపోర్టు కావాలంటే త్వరలో చట్టం తెస్తామని చెప్పాము. దానిని మేము చిత్తశుద్ధితో చేస్తాము. నిన్న కోర్టులో పిటిషన్ ఎవరు వేశారో అందులో రహస్యం లేదు. విశ్వ హిందూ పరిషత్ వారు, ఇది చెల్లదని కోర్టులో పిటిషన్ వేశారు. ఇది చాలదని బిజెపి వారు పార్లమెంట్‌లో ప్రస్తావన చేస్తామని బాహాటంగా అన్నారు. మా ప్రభుత్వానికి సంబంధించినంత వరకు దీనిని లీగలైజ్ చేసి చక్కగా ఇంప్లిమెంట్ చేయడానికి వారికి న్యాయం జరగడానికి ఆలోచిస్తున్నాము. యాభై శాతం మించి ఉండకూడదనే సందర్భాలున్నాయి. వాటిన్నింటిని దృష్టిలో పెట్టుకొని, ఉన్న రిజర్వేషన్సుకు ఏ మాత్రం ఎఫెక్ట్ కాకుండా అదనంగా ఈ సౌకర్యాలు ఇవ్వాలని అనుకున్నాము. కోర్టులో ఇంటెరిమ్ ఆర్డర్ ఇచ్చారు. 27వ తేదిన పోస్ట్ చేసినట్టుగా ఉంది. ఈ రెండు, మూడు రోజులలో ఒక అనిశ్చితమైన పరిస్థితి వచ్చింది. ముఖ్యమంత్రిగారు, నేను లీగల్ ఎక్స్‌పర్ట్సము కాదు . కాబట్టి ముఖ్యమంత్రిగారు రాగానే, వారు నేను లీగల్‌గా ఎలా పరిశీలన చేయాలో, అడ్వకేట్ జనరల్‌తో, అవసరమయితే సీనియర్ అడ్వకేట్సుతో, నేషనల్ లెవెల్‌లో ఉన్న వారితో మాట్లాడి దీనిని ఎలా చేయాలో అమలు పరిచే పద్ధతి ఏమిటని ఆలోచించి నిర్ణయం తీసుకుంటాము. కోర్టు ఇంటెరిమ్ ఆర్డర్ ఇచ్చిందని కొంతమంది చంకలు ఎగర వేసుకొని పండగలు, ఉత్సవాలు చేసుకొని స్వీట్సు పంచుకున్నట్టుగా తెలిసింది. ఈ ప్రభుత్వం దానికి తయారుగా లేదు. దాన్ని ఇంప్లిమెంట్ చేయడానికి వచ్చిన అవరోధాలను తొలగించాలని ప్రయత్నం చేస్తున్నాము. మనసున్న మిత్రులు సలహాలు చెప్పండి. దీనికి ఉన్న ఇంపెడిమెంట్స్ ఏ విధంగా తొలగించవచ్చో, ఏ రకంగా చేయాలో సలహాలు ఇవ్వండి. కోర్టులో జడ్జిమెంట్ వచ్చినప్పుడు , ముఖ్యమంత్రిగారు, ప్రతిపక్ష నాయకులు, కిషన్ రెడ్డిగారూ వారు ఢిల్లీలో ఉన్నారు. బహుశా అక్కడ చూసి ఉంటారు. రాజశేఖర్ రెడ్డిగారు దీనిని చట్టం చేస్తామని అన్నారు. కోర్టులో స్ట్రక్ అప్ అయింది. చట్టం చేస్తే పరిష్కారం కలుగుతుందనే భావ నతో అన్నారు. కేశవ్‌గారు దానిని అపహాస్యం చేస్తున్నారు. ముందు ఇది తీర్చాలి అంటున్నారు. చంద్రబాబుగారు మీరు కూడా ఆలోచించండి. మీరు చాలా సార్లు బిజెపితో స్నేహం ఉన్నా, మాకు పరిమితమైన స్నేహమేనని, మాది సెక్యులర్ భావాలు కల పార్టీ అనే మాట చాలాసార్లు చెప్పారు. ముస్లిం మైనారిటీలకు సహాయం చేయడంలో మీకు రెండవ అభిప్రాయం ఉందని అనుకోవడం లేదు. వారితో స్నేహం ఉన్నా పరిమితంగా ఉంటుంది. ఈ వ్యవహారంలో సలహాలుంటే చెప్పండి. సిపిఐ, సిపిఎమ్, ఇతర మిత్రులు, బిజెపి వారు చెప్పినా వారికి సహాయం చేయడానికి మరొకటి చేయడానికి ఉంటె చెప్పండి. కావాలంటే మీతో కూర్చుని మాట్లాడుతాము. 27వ తేది వరకు ఆగుదామనే ధోరణి లేదు. ముఖ్యమంత్రిగారు రాగానే మిగిలిన పనులు పక్కకు పెట్టి ఈ విషయంపై సమగ్ర ఆలోచన చేసి, జారీ చేసిన జిఓ స్ఫూర్తికి భంగం కలుగ కుండా వారికి సహాయం ఎలా చేయాలనే దృష్టితో సాగుతుంది. దయచేసి మీరు అర్థం చేసుకొని సహకరించండి. సహకరించే మనస్సు లేకపోతే దూరంగా ఉండండి. వ్యతిరేకించే వారుంటే వ్యతిరేకించండి. ఇప్పుడే చర్చించి సభలో తీర్మానం చేయాలంటే అయ్యేది కాదు. లీగల్‌గా అన్ని కోణాల నుండి ఆలోచించాలి. కేవలం హామీ ఇచ్చేది అయితే we are at it and we are very serious about the issue. మేము ఏదైతే కమిట్‌మెంట్ చేశామో, దానిని ఆనర్ చేయడానికి, ఉన్నటువంటి ఇంపీడ్‌మెంట్సు తొలగించకుంటూ ఎలా ముందుకు వెళ్లాలనే దానిని సరైన స్ఫూర్తితో ఎలా అమలు చేయాలని ........

మిస్టర్ స్పీకర్: I will convene a meeting with the Floor Leaders during the course of Tea Break.

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్య: మోస్ట్ వెల్‌కమ్. అధ్యక్షా, ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచినప్పుడు వారి సలహాలు తీసుకొని ఏ రకంగా ప్రొసీడ్ కావాలని మేము ఆలోచిస్తున్నాము. ఆవిధంగా మాకు అభ్యంతరం లేదు.

MR.SPEAKER: The issue is very clear. Giving a mike is not an issue. The Government has also stated that they would keep all the legal options open. I have also made it clear that I would convene a meeting with the Floor Leaders wherein this issue could be sorted out.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: స్పీకర్ సర్, మాకు లీగల్ పొజిషన్సు తెలియక కాదు. లిమిటేషన్సు తెలియక కాదు. డిబేటు జరిగిన సందర్భంలో మేము ఫస్ట్ రేయిజ్ చేశాము. డిబేట్ జరిగిన రాత్రికి రాత్రే ఈ విధంగా మీరు జిఒ ఇష్యూ చేశారు. ఈ జిఒ యొక్క లీగల్ వాలిడిటీ సరిగా ఎక్సర్‌సైజ్ చేయలేదని, దీనిలో ప్రాబ్లమ్స్ వస్తాయని, ప్రాబ్లమ్స్ ఎలా ఓవర్‌కమ్ చేయాలో, ఆ రోజే చెప్పాను. సొల్యూషన్ కూడా చెప్పాను. 9వ షెడ్యూల్‌లో ఎలా పెట్టారు? యాక్ట్ ఎలా తీసుకురావాలని ఆర్గ్యూ ఆరోజు మేము వారితో మాట్లాడాము...........

(అంతరాయం)

అన్ని పార్టీల వారు చర్చించాము. లీగల్ ఒపీనియన్ తీసుకున్నాము. 45 రోజుల క్రితం జరిగిన సందర్భంలో చాలా జాగ్రత్తగా ఆలోచన చేయండని సూచనలు తీసుకొని చేయమని చెప్పాము. దానికి వచ్చిన పరిణామాలు చూస్తే మైనారిటీలు చాలా అన్యాయంగా వెనుకబడి పోతున్నారు. న్యాయం చేయాలనే ప్రయత్నం చేస్తున్నామో లీగల్ ఫ్రేమ్ వర్క్‌లో చేస్తే వారికి న్యాయం జరుగుతుంది. రాత్రి పెడుతున్నారు. తొందర పడుతున్నారని పెద్దలు అందరూ చెప్పారు. చెప్పినా వినిపించుకోకుండా చేశారు. మమ్ములను సలహాలు ఇవ్వమన్నారు.
ఉ.9.10

వూరికే ఏదో మోసం చేసే పద్ధతిలో మీరు చెయ్యవచ్చా?

( అంతరాయం )

MR. SPEAKER : That is not the issue. I have to set the records straight because this is happening everyday. All the Members insisted that the Government should react. Then, the Government said that they are examining all the legal options.

శ్రీ కె. రోశయ్య : సభ్యులందరూ కాదు, మనం మాట్లాడుదాము. లీడర్స్‌ను పిలిచి మాట్లాడుదామంటే మీరు సలహా ఇవ్వండి. దేవేందర్ గౌడ్ గారు దయచేసి ఒక మాట వినండి. ఇదివరలో మీరు చేసిన పొరపాటు గురించి చెప్పానండి. మంచి సూచన ఏదైనా వుండి, మేము వినకుండా వుంటే మేము సరిదిద్దుకుంటాము. మీరు చెప్పిన ప్రకారంగానే వారికి సాయం జరగాలి. సాయం చేయడానికి మీరు ఏ సూచన ఇచ్చినా అములుచేస్తాము. ఈసారి మేము ఆ పొరపాటు చేయకుండా మీరు చెప్పిన

సూచన ప్రకారంగా వెళదాము. మంచి జరగాలనేదే తప్ప ఎవరు సూచన చేసినా మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. అందులో మీలాంటి వారు, అనుభవమున్న వారు మంచి సూచన చేస్తే most welcome.

( అంతరాయం )

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, తమరు నోటీస్ చేయండి, వారు కూడా నోటీసు చేస్తున్నారు. ఏం జరుగుతున్నా మేము చాలా సైలెంట్‌గా కూర్చున్నాము. వెంకట రెడ్డి గారు, గఫూర్ గారు ఒకటికి రెండు సార్లు మీరు ఒక మాట చెప్పమని మమ్మల్నిను కోరితే, డిమాండ్ చేస్తే నేను ఆ డిమాండ్‌కు తలొగ్గి లేచాను తప్ప, నేను మా పాలసీ స్టేట్‌మెంట్ చేయడానికి గాని, లీగల్ యాస్పెక్ట్స్‌లోకి వెళ్లడానికి గాని, మరొకరిని ఏదో అనడానికి గాని నేను ప్రయత్నం చేయలేదు. ఐ ఫీజీధీ ష్టా ఠాజూఝ్మటి. మిత్రులందరూ మాట్లాడుతున్నారు విందామనే వుద్దేశంతో నేను వున్నాను. దయచేసి వారి డిమాండ్‌ను మీరు విని కూడా రోశయ్య గారు లేచారు, రోశయ్య గారు చెప్పారు అంటే న్యాయం కాదు. మీరు కూడా ఆలోచించండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, రోశయ్య గారికి ధన్యవాదాలు, వారు రెస్పాండ్ అయ్యి చెప్పారు.కాకపోతే వారు చెప్పిన సబ్జెక్టు కూడా మనమందరమూ విన్నాం. The matter is sub judice. We cannot go into the merits of the entire issue అని ఉంటే we can understand. నిన్ననే ముఖ్యమంత్రి గారు ఢిల్లీలో ఆల్‌రెడీ ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. Merits of the case అనుకుంటూ కూడా ఆ మాటర్ సబ్‌జ్యూడీస్‌గా వున్నప్పుడు నేను ఒక చట్టమును తీసుకువస్తానని వారు ఒక ప్రకటన చేశారు. నేను అనేది ఏమిటంటే ఈ గవర్నమెంట్ సిన్సియర్‌గా దీనిమీద ప్రయత్నం చెయ్యడం లేదు. తెలియకనైనా గాని, సిన్సియారిటీ లేకపోవడం వలన గాని. కనుక దీని పైన .....

(INTERRUPTIONS FROM SRI NOMULA NARASIMHAIAH)

MR.SPEAKER: Narasimhaiah garu, please take your seat. We will have the Floor Leader's Meeting. ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌లో ఎంతసేపు మాట్లాడాలనుకున్నా మీరు మాట్లాడవచ్చు. It is an Adjournment Motion which was disallowed. Please cooperate. మినిష్టరు గారు మాట్లాడాలని మీరు అన్నారు. మినిష్టరు గారు మాట్లాడిన తరువాత వారు మాట్లాడారు కాబట్టి మీరు మాట్లాడాలంటే I cannot allow the discussion. Kindly understand. Devender Goud garu. I am convening the Floor Leaders' Meeting. If you are not satisfied, you will have the option. The Adjournment Motion is disallowed. I cannot allow the Debate on this. Please understand.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, నా రిక్వెస్ట్ ఏమిటంటే టోటల్‌గా ఈ విషయంలో గవర్నమెంట్ బ్లాంక్‌గా వుందని నా ఉద్దేశం. దీనిలో అనుమానం లేదు. సిన్సియర్‌గా కూడా లేదు. ఇమ్మీడియట్‌గా మీరు ఆఫీసర్లను పిలవండి. We will find a solution to the problem. దానికి అవసరమైన సజెషన్స్ కొరకు ఈ హౌస్‌లో ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి. మేము దానిలో మెరిట్స్‌కు పోము. లీగల్ లిమిటేషన్స్‌ను దాటం కాని ప్రొసీజర్ చెబుతాము. How to solve this issue? ముస్లింలకు ఏ విధంగా న్యాయం జరగాలో, చట్టబద్ధతను ఏవిధంగా తీసుకొనిరావాలో, దాని మూలంగా ఎక్కడా కూడా ప్రాబ్లం రాకుండా మేము ప్రొసీజర్ చెబుతాము.

( అధికారపక్షం, తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : I have to set the records straight. Narasimhaiah garu, you express your viewpoint.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇప్పుడు వున్నటువంటి పరిస్థితులలో మొసలి కన్నీరు కార్చడం న్యాయం కాదు. చట్టం తేవడానికి గాని, ఈ అంశం చర్చించడానికి పూర్తిగా ఇబ్బంది వున్న మాట తమకు చెప్తాను. దీనితో మేము ఏకీభవిస్తున్నాము. పెద్దలు రోశయ్య గారు మేము ఎంతో ఇన్‌సిస్ట్ చేసిన తరువాత రెస్పాండ్ అయ్యారు, అందుకు మా ధన్యవాదాలు. నేను తమరి ద్వారా కోరేదేమిటంటే కొంతమంది అడ్మిషన్స్ తీసుకున్న తరువాత immediately issuing the G.O. కొన్ని హర్డిల్స్ వచ్చి వున్నాయి. ఈ హర్డిల్స్‌ను ఎట్లా ఫేస్ చేయాలనేది ఒకటి. వీళ్లకు వున్న ఇబ్బందులు ఎలా తొలగించాలనే దానికి తమరు చెప్పినట్లుగా మీరు ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెడితే సరిపోదు. మీరు చెప్పిన దానిలో మరొక అంశం వుంది. ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ కాకుండా మంత్రిగారు రెస్పాండై ప్రిన్సిపల్ సెక్రటరీని పిలిపిస్తే అసలు రిజర్వేషన్లకు మొత్తం తిలోదకాలు ఇచ్చారు. అందుకని దయచేసి తమరిని కోరేదేమిటంటే ఈ విషయంలో అధికారులను పిలిపించడమే కాకుండా దానికి సంబంధించి వాళ్లు ఏమి చర్యలు తీసుకున్నారు, ఏరకంగా ఫేస్ చేయడానికి వారి వైపు నుండి వారు చెబుతున్నారు అనే విషయాలు తెలుసుకోవాలి. దయచేసి ఇబ్బందులలో వున్నటువంటి ముస్లింలను ఆదుకోవడం కోసం, బీదలను ఆదుకోవడం కోసం ఒక్కటిగా వుందాము తప్ప దీనిలో బి.సి.లకు వ్యతిరేకం అన్నట్లు అనడం మంచిది కాదు.

శ్రీ సిహెచ్. వెంకట రెడ్డి : అధ్యక్షా, మేము ప్రభుత్వ చిత్తశుద్ధిని ఏ మాత్రం శంకించడం లేదు. జీవో తెచ్చారు కాబట్టి లీగల్ లిటిగేషన్స్ వచ్చాయి. ఈ లీగల్ లిటిగేషన్స్‌ను ఏ విధంగా ఫేస్ చెయ్యాలనే ఉద్దేశంతో ఈ ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌ను పెట్టారు. మీటింగ్‌లో డిస్కస్ చేయడం కోసం ఆఫీసర్లను కూడా పిలిస్తే దానిలో క్లారిటీ వస్తుంది. దానిలో ఏదైతే వుందో వెంటనే చట్టం తీసుకొని రావడానికి చర్యలు తీసుకొనవచ్చును. కోర్టు ఆర్డర్ వలన ఇప్పుడు కాలేజీలలో, స్కూల్స్‌లో అడ్మిషన్స్ ఆగిపోయాయి. విద్యార్థులలో సహజంగా ఆందోళన వుంది. అందువలన ఈ ఆందోళనను, ఆవేదనను తొలగించడం కోసం తక్షణమే చర్యలు తీసుకొని, దానిపైన క్లారిటీగా ప్రభుత్వం చిత్తశుద్ధిని కనబరచి, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.

MR. SPEAKER : I have convened the Floor Leaders' Meeting. Without going into the subject, you express your views.

SRI AKBERUDDIN OWAISI :

جناب اکبر الدین اویسی ۔ میں حکومت سے یہ کہنا چاہتا ہوں کہ 1994ء میں اسی طریقہ کا ایک جی۔او جاری ہوا تھا وہ برخواست ہوگیا ۔ اب بھی جو جی۔او جاری کیا گیا ہے اس پر ہائی نے حکم التواء جاری کردیا ہے۔ مزید اس جی۔او کوئی نقصان نہ ہو اس تعلق سے حکومت تمام فلور لیڈرس کی ایک میٹنگ طلب کرے۔ میں حکومت سے یہ بھی درخواست کرتا ہوں کہ اس میٹنگ میں اڈوکیٹ جنرل کے علاوہ مزید قانون داں لوگوں کو بھی طلب کریں تو بہتر ہوگا ۔

---

I would like to bring to your notice one more point. And that is with regard to reservation pertaining to Backward Classes community. Sir, 'BC' categorisation is also standing on only a G.O. It is not standing on a Bill or an Act. The High Court has issued stay orders with regard to the G.O. pertaining to extension of 5% reservation to Muslim Minorities. If any body goes to the court, it may happen even in the case of 'BCs.' also. Therefore, I request the Government to take all the necessary steps by having discussions with the concerned and see that the rights of BCs. as also the Muslim minorities are safeguarded.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, బి.సి. రిజర్వేషన్‌కి సంబంధించి ఇష్యూ చేసిన జీవో న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా ఇష్యూ చేశారు. అడ్మిషన్స్ అవుతున్నాయి కనుక ముందర జీవో ఇష్యూ చేశారు. ప్రభుత్వం ఏదో పొరపాటు చేసిందనే దానికి ఆస్కారం లేదు. ఎందుకంటే నిన్న కోర్టులో జరిగిన ఆర్గుమెంట్స్‌ను చూశాము. ఆ ఆర్గుమెంట్స్‌లో అడ్వకేట్ జనరల్ గారు

స్ట్రాంగ్‌గా పాయింట్ రెయిజ్ చేశారు. ఈ 5 శాతం రిజర్వేషన్స్‌ను అలాగే వుంచుతూ 27వ తేదీ నాడు టేకప్ చేస్తామని కోర్టులో చెప్పారు.

ఉ. 9.20

రోశయ్య గారు చక్కటి స్టేట్‌మెంట్ ఇచ్చారు. అడ్వకేట్ జనరల్‌తో, సీనియర్ లాయర్స్‌తో మాట్లాడి, సరిచేస్తామన్నారు. వారి ప్రయత్నాన్ని అభినందిస్తున్నాను. మీటింగ్ పెట్టాలని సూచిస్తున్నాను.

శ్రీ ఎ. గోవింద నాయక్(ఖానాపూర్): ప్రభుత్వం చాలా స్పష్టంగా ముస్లింలకు రిజర్వేషన్ అమలు చెయ్యాలనే ఉద్దేశంతో స్టేట్‌మెంట్ ఇచ్చారు. మంచిదే. లీగల్ ప్రాబ్లమ్స్ వచ్చాయి కనుక అడ్వకేట్ జనరల్‌తో పాటు, సీనియర్ మోస్ట్ అడ్వకేట్స్‌కు సంబంధించి, సీనియర్ ఆఫీసర్స్‌ను పిలిచి, పరిశీలించడానికి ప్రయత్నం చెయ్యాలి. చాలా స్పష్టంగా గవర్నమెంట్ చెప్పింది.

శ్రీ జి. కిషన్ రెడ్డి: వాయిదా తీర్మానం నేను కూడా ఇచ్చాను. దాని విషయం మాట్లాడుతుంటే రోశయ్య గారు లేచి నేను ఒక్కడినే సభను స్థంభింపచేస్తున్నట్లు నా పేరు తీసి, అనడం న్యాయం కాదు.

మిస్టర్ స్పీకర్: మీ అభిప్రాయం చెప్పండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: న్యాయస్థానంలో ఉన్నప్పుడు చర్చించరాదు అనే దాంతో ఏకీభవిస్తున్నాను. మహబూబ్‌నగర్‌లో బి.సిలు ఫీజు బకాయిలు చెల్లించాలంటే, వారిని జైలులో పెట్టారు. ఆ విషయం చర్చించాలకని ఉంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: ఐ యాం సారీ. కూర్చోండి. You come in a different form. I will definitely allow.

శ్రీ పి. కేశవ్: వారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడవచ్చు. మేము మాత్రం ఊరికే కూర్చోవాలా? I am not yielding. Why he has referred my name?

MR. SPEAKER: I am sorry. You cannot debate like that. Please take your seat. This is not porper. I am sorry. I cannot permit you. I have to run this House.

శ్రీ పి. కేశవ్: హాఫ్ మినిట్ టైం ఇవ్వండి. I want to set the records straight. గవర్నమెంట్‌కి ఇది పద్ధతి కాదు. మిమ్మల్ని అడుగుతున్నాను. నేమ్స్ రెఫర్ చెయ్యడం కరెక్ట్ కాదు.

శ్రీ కె. రోశయ్య: ఈ విషయంలో ఎటువంటి అరమరికలు లేకుండా, మైనారిటీస్ న్యాయం చెయ్యాలని మనసులో ఉంది. అనుసరించే పద్ధతిలో, మేము ఏదో పద్ధతిలో పోతే అవరోధాలు వచ్చాయి. వాటిని సార్ట్ అవుట్ చేసుకునే ప్రయత్నాన్ని చెయ్యడానికి ఒక్క గంట కూడా ఆలస్యం కాకుండా,ఈ రోజే, తమ ఛేంబర్‌లో కలుద్దాము. లీగల్‌గా అడ్వకేట్-జనరల్‌ను పిలిచి, డిస్కస్ చేస్తే మంచిది అన్నారు. నలుగురూ అదే భావిస్తే, ఈ రోజునే పిలుద్దాము. సాయంత్రం అయింది, చీకటి పడింది, వెళ్లిపోవాలని అనుకోకుండా ఉంటే, ఆలస్యమయినా ఈ రోజే పిలుస్తాము.

'( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం)

శ్రీ ఇ. దయాకర రావు: ఏమిటండీ ఆ భాష? దీనిలో మాకు ఇష్టం లేదు, వారికే ఇష్టముంది అన్నట్లు చెబుతున్నారు.

శ్రీ కె. రోశయ్య: సమస్య మీద చిత్తుశుద్ధి ఉంది. మైనారిటీలకు సహాయం జరగాలి అనే ఉద్దేశం ఉంటే ఇటువంటి మాటలు అక్కరలేదు. ఒకటే చెబుతున్నాను. ఈ రోజునే ఆలస్యం లేకుండా, తమ ఛేంబర్‌లో మీటింగ్ అయిన తరువాత నెసిసిటీని బట్టి పిలుస్తాము. ముఖ్యమంత్రిగారి సమక్షంలో పిలుస్తాము. కొంచెం లేటయినా కూర్చోండి. సమస్యకు పరిష్కారం కనుక్కున్నాము.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెం. ......

(ఇంటరప్షన్స్)

SRI P. KESHAV : Let them maintain restraint. They cannot refer the names. వారి ఇష్టం వచ్చినట్లు పేర్లు తెస్తే మంచిది కాదు. కనుకనే అడుగుతున్నాము.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ప్రయివేటు కాంట్రాక్టర్లకు నీటి పారుదల ప్రాజెక్టులు

Q. No. 211 (402)

Sri Yanamala Ramakrishnudu (Tuni) and Sri Ch.Rajeshwar Rao (Sirisilla)- Will the Minister for Major Irrigation be pleased to state:

a) Whether there is any proposal with the Government to entrust 34 Irrigation Projects to the Private Contractors; and
b) If so, the details thereof?

**MINISTER FOR MAJOR IRRIGATION (SRI PONNALA LAXMAIAH):**

a) No, Sir.
b) Does not arise.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మంత్రిగారు వారి ఆన్సర్‌లో మొదటి ప్రశ్నకు లేదని, రెండవ ప్రశ్నకు తావు లేదని అన్నారు. అయితే మాకుండే ఇన్ఫర్మేషన్ ప్రకారం దాదాపు 34 స్కీములకు ప్రీ క్వాలిఫికేషన్ టెండర్స్ పిలిచారు అనే ఇన్ఫర్మేషన్ ఉంది. దీని మీద పత్రికలలో దుమారం లేవనెత్తబడింది. మంత్రిగారిని అడిగేది, ఎన్ని ప్రాజెక్టులకు ప్రీ క్వాలిఫికేషన్ టెండర్స్ పిలిచారు? టోటల్ ఎమౌంట్ ఎంత? దీనిలో ఓన్లీ లోకల్ అంటే జాతీయ టెండర్లు పిలిచారా? గ్లోబల్ టెండర్స్ ఏమయినా పిలిచారా? లేకపోతే నేషనల్ కాంట్రాక్టర్స్ టెండర్స్ పిలిస్తే, ఎంత మందిని షార్ట్ లిస్ట్ చేశారు? ఆ పేర్లు ఏమిటి? సభకు తెలియచెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ఈ ప్రభుత్వం పెండింగ్‌లో గల 26 ప్రాజెక్టులను రెండు సంవత్సరాలలో, అయిదు సంవత్సరాలలో పూర్తి చెయ్యదలచిన దరిమిలా, ఈ ప్రాజెక్టులకు అనుగుణంగా దఫాల వారీగా ఈ ప్రీ క్వాలిఫికేషన్ బిడ్స్‌ను పిలవడానికి నిర్ణయించాము. మొదటి దశలో రు. 200 కోట్లు, రు. 400 కోట్లు టర్నోవర్ కలిగి ఉండే వారిని పిలిచాము. అది ప్రాసెస్‌లో ఉంది.

ఇంకా పూర్తి కాలేదు. సెలెక్షన్స్ కాలేదు. తరువాత వచ్చే సూచనల ప్రకారం, రు. 50 కోట్ల నుంచీ రు. 100 కోట్ల వరకూ పని చెయ్యగలిగే కాంట్రాక్టర్లకు, బిల్డర్స్‌కు నోటిఫికేషన్ త్వరలోనే చెయ్యబోతున్నాము. బడ్జెటులో చెప్పిన విధంగా 2 సంవత్సరాలలో, 5 సంవత్సరాలలో ప్రాజెక్టు పూర్తి చేసేందుకు, వాటిని దృష్టిలో పెట్టుకుని ప్రీ క్వాలిఫికేషన్ ప్రక్రియ ప్రారంభిస్తాము. ఇంకా ప్రాసెస్‌లో ఉంది. సభ్యుల సలహాలు, ఉద్దేశాలు ఇంకా ఏమయినా ఉంటే, తప్పకుండా ప్రభుత్వం తీసుకుంటుదని మనవి చేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడుః ప్రీ క్వాలిఫికేషన్ టెండర్స్‌కి గైడ్‌లైన్స్ ఏమిటి? గ్లోబల్ టెండర్స్ ఎందుకు పిలవలేదు? కారణాలేమిటి?

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావుః గౌరవ మంత్రిగారు శాసన సభలో టెండర్స్ పిలిచారా అంటే లేదు అన్నారు. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అని చాలా స్పష్టంగా చెప్పారు. కానీ చాలా కథ జరిగి పోతోంది. ప్రీ క్వాలిఫికేషన్ టెండర్స్ పిలిచారు. దాని వెనుక ప్రతి వారికీ కొన్ని ప్యాకేజీలు పెట్టారు. గైడ్‌లైన్స్ గురించి మా సభ్యులు అడిగారు. వాటిలో సామాన్యమయిన, సాధారణ కాంట్రాక్టర్లకు ఆస్కారం లేకుండా, చాలా పెద్ద పెద్ద తిమింగలాల వంటి వారికి అవకాశం ఉండేట్లు గైడ్‌లైన్స్ పెట్టారు. వచ్చిన వారిలో 20, 30 మంది ఉంటే, షార్ట్‌లిస్ట్ చేసి, 10 మందిని సెలెక్ట్ చెయ్యబోతున్నారు. అ అక్షరం నుండి క్ష వరకూ ఎస్టిమేట్స్ తయారు చేసుకోవడం, పెట్టుబడి పెట్టడం, వడ్డీతో సహా గవర్నమెంట్ చెల్లించే పద్ధతిలో చేసుకోడానికి పూనుకున్నారు. ఇంత దూరం వచ్చిన తరువాత ఆలోచిస్తున్నాము అని చెప్పడం అంటే ప్రభుత్వం మొదలే ఆలోచించి, ఈ పద్ధతిలో పోవడం మంచిది కాదు. ఇన్ని వేల కోట్ల రూపాయల ప్రాజెక్టుల నిర్మాణం, వేల మంది కాంట్రాక్టర్లకు ఇస్తే, అందరికీ పని కల్పించే విధంగా, అందులో కూడా న్యాయం చెయ్యడం ధర్మం కనుక, ఈ టెండర్స్ విధానం మళ్లీ సభ ముందు ప్రవేశపెడతారా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః మొదటి దఫాగా ప్రీ క్వాలిఫికేషన్‌కు పిలవడానికి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. There is a document and that is a public document. It is already published in the newspapers.There is nothing secret about it. We are also planning to issue a further notification keeping the guidelines as Rs.50 crores and Rs.100 crores. ఆ ప్రకారం ఈ విధంగా కొంత మంది క్వాలిఫై అవుతారు. ఆ తరువాత ప్రాజెక్టులకు ప్యాకేజీల వారీగా, ఇండివిడ్యువల్‌గా టెండర్స్ పిలిచే అవకాశముంది. ఆందోళన అవసరం లేదు. ఇదొక ప్రక్రియ ప్రారంభమయింది. రెండవ సారి పిలుస్తాము. 34 ప్రాజెక్టులను ప్రయివేటుకు అప్పగిస్తారా అంటే ఆ ప్రసక్తే లేదు. ఈ్యఖ లో ఉండి,కొంత పూర్తయి, ఇన్వెస్టిగేషన్, ఎస్టిమేషన్ అయిన ప్రాజెక్టులు ఉన్నాయి. కొన్ని లైవ్ ఎస్టిమేట్స్ మాత్రమే ఉన్నాయి. ఇది దృష్టిలో పెట్టుకుని ఆయా ప్రాజెక్టులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటాము. ఏ మాత్రం దాపరికం లేదు. పెద్ద, చిన్న దరఖాస్తులు రు. 50 కోట్లు, రు. 100 కోట్ల పరిధిలో ఏ మేరకు తెస్తారు అనేది పూర్తి నిర్ణయం చేసిన తరువాత చేస్తాము.

మిస్టర్ స్పీకర్ః నెక్స్ట్ క్వశ్చన్ .....

ఉ. 9.30

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, నా ప్రశ్నకు సమాధానం రాలేదు. గైడ్ లైన్స్ ఫ్రేం చేశారా అన్నాను. ఇవి పది మందికే సెట అయ్యేట్లు చేశారు అనే అలిగేషన్ ఉంది. వేల కోట్ల రూపాయల విలు వ చేసే ప్రాజెక్టులకు గ్లోబల్ టెండర్స్ పిలుస్తారా? పది మందిని సెలెక్ట్ చెయ్యబోతున్నారనే సమాచారముంది. పది మందికే ఉపయోగించడం కాకుండా గ్లోబల్ టెండర్స్ పిలిచే అవసరం ఉంది. అవసరమయితే గైడ్‌లైన్స్ మార్చాలి. ఎవరు తయారు చేశారు? సభ తెలుసుకోవాలి. గ్లోబల్ టెండర్స్ ఎందుకు పిలవ లేదు? పది మందికే వర్తించేట్లు గైడ్‌లైన్స్ తయారు చేశారు?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: వచ్చే 5 సంవత్సరాలకలో 26 ప్రాజెక్టులకు గాను చాలా పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేసే అవసరం ఉంది కనుక మొదటి దఫాగా ఎంత మంది క్వాలిఫై అవుతారు, ఎంత మంది ఉత్సాహం చూపుతారు అనే ఉద్దేశంతో డాక్యుమెంట్ చేసి, నోటిఫికేషన్ ఇచ్చాము. 24 వచ్చాయి. ప్రాసెస్ ఫైనలైజ్ చెయ్యలేదు. సెకెండ్ నోటిఫికేన్ ఇస్తున్నాము అనే విషయం చెప్పాను. అనుమానాలు, అపోహలు అవసరం లేదు. ఆరోపణలకు అవకాశం లేకుండా చేస్తాము.

(ఇంటరప్షన్స్)

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

( తెలుగు దేశం పార్టీ సభ్యులు వారి స్థానాల నుండి ముందుకు వచ్చి, సరైన సమాధానం రాలేదంటూ అభ్యంతరం తెలుపసాగారు.)

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెం. 212, మినిస్టర్ ఫర్ కోఆపరేషన్.

డా. ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, వీల కోట్ల రూపాయలకు సంబంధించిన వ్యవహారం. కావాలని ఇదంతా జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్: నో, ఐయాం సారీ. కూర్చోండి.

## వ్యవసాయ సహకార సంఘాలకు ఆర్థిక వనరులు

ప్రశ్న నెం . 212 (144)

సర్వశ్రీ ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు) , ఎ. ప్రభాకర రెడ్డి(సర్వేపల్లి), పి. శ్రీనివాసులు రెడ్డి(కోవూరు), ఆనం రామనారాయణ రెడ్డి(రాపూరు), ఎం. వెంకట రమణ (తిరుపతి)– గౌరవనీయులైన సహకార శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) వ్యవసాయ సహకార సంఘాల ఆర్థిక వనరులను మెరుగుపరిచే కార్యాచరణ ప్రణాళిక ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?
ఆ) అయితే వాటి వివరాలు ఏమిటి?
ఇ) నెల్లూరు జోన్‌లో అనేక సహకార సంఘాలు నష్టాలతో నడుస్తున్న విషయం వాస్తవమేనా?
ఈ) అయితే అందుకు గల కారణాలేమిటి?

**సహకార శాఖ మంత్రి ( శ్రీ కన్నా లక్ష్మీనారాయణ):**

అ మరియు ఆ) రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు వ్యవసాయ సహకార సంఘాలను తిరిగి పునరుద్ధరించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది.

ఇ) అవునండీ

ఈ) నష్టాలకు గల కారాణాలు

1) ఆధార వనరులు తక్కువగా ఉండడం.

2) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల స్థాయిలో అత్యధిక సిబ్బంది వ్యయం.

3) రైతులకు వ్యాపార అవకాశాలను కల్పించడంలో రుణాలు ఇవ్వడాన్ని పెంచడంలో అశక్తత.

4) పి.ఎ.సి, డి.సి.సి.బి స్థాయిలో కొరవడిన ఆర్థిక, ద్రవ్య క్రమశిక్షణ.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః ఆధ్యక్షా, రైతులకు జీవనాడి సహకార బ్యాంకులు ......

(ఇంటరప్షన్స్)

MR. SPEAKER: This is bad. It is already 9.30 A.M. I am sorry. Please take your seats. I am sorry. This is question-hour. We have crossed one hour. Please take your seats.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః రైతులకు జీవనాడి సహకార బ్యాంకు వ్యవస్థ. సహకార బ్యాంకు రైతులను తమ ఖాతాదారులుగా భావిస్తుంది. రైతులు కూడా మా బ్యాంకు సహకార బ్యాంకు అని చెప్పే పరిస్థితి ఉంది. వాణిజ్య బ్యాంకులలో రైతులను సెకెండ్ క్లాస్ సిటిజన్స్‌గా భావించే పరిస్థితి ఉంది. ఈ 9 సంవత్సరాల నుంచీ పసుపు పచ్చ గొడుగు క్రింద చార్మినార్ బ్యాంకు, వాసవీ బ్యాంకు అనే పేరుతో సహకార బ్యాంకులు .........

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

( తెలుగు దేశం పార్టీ సభ్యులు '' రు. 40 వేల కోట్ల విలువ గల పనులు, ఈ విధంగా చెయ్యడం తప్పు '' అంటూ అభ్యంతరాలు తెలుపసాగారు.)

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ అవర్‌లో కూడా ఇదేమిటండీ? సప్లిమెంటరీలకు అవకాశం ఇచ్చాను. We have already lost one hour. Two supplementaries are over. Now, single supplementary. The Minister has answered adequately. This is question-hour. You cannot insist. This is question-hour.

( తెలుగు దేశం పార్టీ నుండి తీవ్ర అంతరాయం)

(అధికార పక్ష సభ్యులు క్వశ్చన్ అవర్ చేపట్టాలంటూ అడగసాగారు.)

MR. SPEAKER: We have lost time. Two supplementaries are over. Hereafter single supplementary. ఛైర్‌తో సహకరించాలి. ఎజెండా చాలా ఉంది. ఇతర సభ్యుల ప్రశ్నలున్నాయి. ఒక్కొక్క ప్రశ్నకు అరగంట అంటే ఎట్లా? సారీ. If you are not satisfied you put one more question. We have already lost one hour. What is this? I had to finish the agenda. It is my responsibility and you have to co-operate. సప్లిమెంటరీస్

అడిగారు. సమాధానం ఇచ్చారు. మీరు శాటిస్‌ఫై కాకపోతే మరొక ప్రశ్న వెయ్యండి. If you are not happy you can come up with one more question. You come in another form. But, this is not the way

డా. ఎన్. జనార్ధన రెడ్డిః ఇది ట్రాన్స్‌పరెంట్ కుంభకోణం. పూర్తిగా నిర్లక్ష్యంగా, నిర్లజ్జగా, సిగ్గు, ఎగ్గు లేకుండా చేస్తున్నారు. దోచుకోండి, దోచుకోండి...........

శ్రీ పి. కేశవ్ః మిలియన్ డాలర్ క్వశ్చన్......

మిస్టర్ స్పీకర్ః వన్ మినిట్ కూర్చోండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః దోపిడీ చేస్తున్నారు. దోపిడీ రాజ్యం. అంతా దోపిడీ అవుతోంది.

మిస్టర్ స్పీకర్ః ఒక్క నిమిషం కూర్చోండి. క్వశ్చన్ అవర్‌లో ఈ రకంగా చేస్తే ఎట్లా? మీకు తెలుసు. జనార్ధన రెడ్డిగారూ రెండు, మూడు సప్లిమెంటరీలు ఇచ్చాను. ప్రతి ప్రశ్నకూ టైం లిమిట్ ఉంటుంది.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః పూర్తిగా దోపిడీ జరుగుతోంది.

MR. SPEAKER: What is this behaviour? ఇంకా ఇన్ఫర్మేషన్ కావాలంటే ఇంకొక ప్రశ్న వెయ్యండి. One, two and three supplementaries I have given. I have fixed time-limit. What is relevant to the question has been answered. If you are not satisfied you put one more question. What is this? Ruling the whole House? I will not allow. There should be flexibility.

ఉ 9.40

MR. SPEAKER: You cannot hold the House like this. What is this? I am sorry. I cannot permit like this. ఈ హౌస్‌లో చాలా మంది కొత్త సభ్యులు వచ్చారు కాబట్టి I have given.

(అంతరాయం)

మీరు అడిగారు. వారు జవాబు చెప్పారు. The issue is each question is allotted some time. ఔనండీ. మీరు ఏదైనా అడగండి. ప్రతి ఒక్క ప్రశ్నకు మనం కొంత సమయం కేటాయించాలి. ఒకటే ప్రశ్న పైన గంట, రెండు గంటలు మాట్లాడుతుంటే మిగతా ప్రశ్నలకు అవకాశం లేకుండా ఉంటే ఎట్లా? మీరే చెప్పండి. I am sorry. My job is to ensure that all questions are answered and for that you have to co-operate. Otherwise, you have got other options.
మీరు వేరే ప్రశ్న వేయండి. ఆ విధంగా ఒక పద్ధతి ఉంటుంది కాని ఇదేమిటి?

డా. ఎన్. జనార్ధన రెడ్డి:- కోట్లు దోచేస్తున్నారు సర్.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- I am sorry. This is not the way. I am sorry. Supplementaries have been answered. What more do you want? వారు అడిగిన సప్లిమెంటరీస్‌కు వారు ఆన్సర్ చెప్పారు. The Government has given reply. What more do you want? This is very bad behaviour. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

ఔనండీ.  మీరు వెళ్లి కూర్చోండి. This is very bad behaviour. ఒకసారి, రెండు సార్లు, మూడు సార్లు అడుగుతారు.  మీకు జవాబు రాకపోతే వేరే ఫోరమ్‌లో  రండి.  అంతే కాని మీరు ఇక్కడకు రావడం ఏమిటి?

(అంతరాయం)

మీకు ఇన్ని సప్లమెంటరీస్‌కు అవకాశం ఇచ్చాను.  what more do you want? If you are not satisfied either you protest or you put some other question.  Every day Question Hour లో ఈ విధంగా ఏమిటి?  మీరు ఇక్కడ కు రావడం ఏమిటి? Please take your seats.

(అంతరాయం)

మీరు మీ సీట్లలోకి పోకుండా ఎట్లా వస్తుంది?  I am sorry.  I have given ample time for supplementaries.I am sorry.  What is this?  This is bad.  Other questions have to be taken up.  Please take your seats.  The Minister has replied.  You take your seats.  Please take your seats.

(At this juncture almost all the Hon'ble Members from TDP rose from their seats and talking.  The Hon'ble Speaker was on his legs and appealing to resume their seats.)

MR. SPEAKER: Minister garu on this question రామకృష్ణుడు గారు ఏదైతే సప్లమెంటరీస్ అడిగారో any thing is more to add on it?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- అధ్యక్షా, దాపరికానికి ఏమీ ఆస్కారం లేదు.  నేను బడ్జెటు డిమాండ్‌లో కూడా, ఈ రోజు సమాధానంలో కూడా చాలా స్పష్టంగా చెప్పాను.  రెండు సంవత్సరాలలో, ఐదు సంవత్సరాలలో చేసే ప్రాజెక్టుల ప్రక్రియ ప్రారంభించడానికి ఒక అవకాశాన్ని, ఒక ప్రక్రియను ప్రారంభించాలి.  అందులో భాగంగా ఈ డాక్యుమెంటరీ ప్రీ క్వాలిఫికేషన్ బిడ్ కొరకు  ఏ మేరకు వస్తారో, ఎంతమేరకు వస్తారో ఆ అవసరాన్ని తెలుసుకోవడానికి పిలిచారు.  ఇది అక్కడికక్కడ ఫైనలైజ్ చేసి ఎవరో కంట్రాక్టర్సుకు ఇస్తున్నాము అన్న అపోహ సరైనది కాదు.  రెండవ నోటిఫికేన్ కూడా ఇస్తున్నాము.  నేను బడ్జెటులో కూడా ఈ రాష్ట్రంలో ఉండి బయట రాష్ట్రాలలో పని చేసే వారు, ఈ రాష్ట్రంలో ఉత్సాహంగా ముందుకు వచ్చేవారు వారికి అవకాశాలు కల్పించే విధంగా తప్పని సరిగా ఈ ప్రాసెస్ ఉంటుంది.  వేరియస్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ గురించి ఆలోచిస్తున్నాను.  ఇందులో ఏ మాత్రం అపోహలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం మీ సలహాలు స్వీకరిస్తుంది.  దీనిలో ఏ మాత్రం అపోహ లేదు.  ఇంకో విషయం – ఫైనాన్షియల్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రాసెస్ కూడా ఆలోచన జరుగుతోంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్:- దేవేందర్ గౌడ్‌గారూ మీకు నా అనుమతి లేదు.

శ్రీ వై. రామకృష్ణుడు:- నేను రెండు స్పెసిఫిక్ క్వశ్చన్స్ అడిగాను.  రెండవ నోటిఫికేషన్ పిలుస్తారా, లేదా అని అడగలేదు. నేను అడిగింది చాలా స్పెసిఫిక్‌గా అడిగాను.  Because it is pertaining to thousand of crores of rupees. ఇంచుమించు  రు.46 వేల కోట్ల విలువ గల ప్రాజెక్టులకు పిలుస్తున్నారు . గ్లోబల్ టెండర్స్ ఎందుకు పిలవడం లేదు అని అడిగితే మంత్రి గారు సమాధానం చెప్పలేదు.  ప్రీ క్వాలిఫైడ్ లిస్ట్‌లో 10 మంది పెద్ద కంట్రాక్టర్స్ మన రాష్ట్రానికి సబంధించిన వారే.  ఆ పేర్లు

చెప్పలేదు. ఆ పేర్లు చెప్పవలసిన అవసరం ఉంది. ప్రజలకు డౌట్స్ ఉన్నాయి. మాకూ డౌట్స్ ఉన్నాయి. పత్రికలకు డౌట్స్ ఉన్నాయి. అది చెప్పమనండి. Let him come forward.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:– అధ్యక్షా, ఇప్పుడే ప్రాసెస్ స్టార్ట్ అయింది. We have recieved 24 applications. అవి ప్రాసెస్‌లో ఉన్నాయి. ఏ మేరకు, ఎంత మేరకు క్వాలిఫైడ్ అవుతారు అన్నది పూర్తి అయిన తరువాత హౌస్ దృష్టికి తెస్తాను. దాపరికానికి ఆస్కారం లేదు. ఇది కేవలం ప్రాసెస్ మాత్రమే. గ్లోబల్ టెండర్స్ గాని, నోటిఫికేషన్ టెండర్స్ కాని ఏమాత్రం తేడా లేకుండా ఆ కండిషన్స్ అన్నీ అలాగే ఉంటాయి. అందరికీ అవకాశం ఇచ్చాము. దానిలో 24 మంది మాత్రమే పార్టిసిపేట్ చేశారు. సాధ్యాసాధ్యాలను, తదుపరి విషయాలను కూడా పరిశీలించి సరైన నిర్ణయం తీసుకుంటాము. దానిలో మీ సలహాలు కూడా తీసుకుంటాము. ఇందులో అనుమానాలకు, అపోహలకు ఆస్కారం లేదు.

శ్రీ వై. రామకృష్ణుడు:– అధ్యక్షా, జనరల్‌గా టెండర్స్‌కు టైమ్ 21 డేస్ ఇస్తారు. 21 డేస్ కాకుండా 7 డేస్ లోనే టెండర్స్ పిలిచారు. అందరూ తెలుసుకునే అవకాశం లేదు. ఇంత తొందరగా పిలవవలసిన అవసరం ఏముంది? ఎందుకు గ్లోబల్ టెండర్స్ పిలవలేకపోయారు? దానికి కారణం ఏమిటి? ఏ గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేశారు? ఎవరికి అనుకూలంగా గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేశారో చెప్పవలసిన అవసరం ఉంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:– ఇన్ని సంవత్సరాల నుంచీ ఇన్ని ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉంటే సరైన స్పందన లేకుండా ఉన్నారు. ఈ రోజు ప్రభుత్వం కట్టుబడి ఉంది. 26 ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నవి తీసుకోవడానికి ప్రయత్నం చేసే సందర్భంలో ప్రభుత్వం మీద బురద చల్లే కార్యక్రమం తప్ప పనులు చేయడానికి అవకాశం లేదు. దమ్ముంటే సలహాలు ఇవ్వండి. మేము ఖచ్చితంగా అమలు చేస్తాము.

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధన రెడ్డి:– దోపిడీ చేస్తున్నారు సర్. ఎట్లా?

MR. SPEAKER: Please take your seats. I am not permitting anyone. What is this? I am sorry. The question is closed. I am sorry.
ఉ.9.50

(Interruptions)

MR. SPEAKER: He said that he will come back to the House. వారు చెప్పారు ఫైనలైజ్ అయిన తరువాత హౌస్‌లో చెబుతానని. Please take your seats. Let me make it clear. జనార్ధనరెడ్డిగారూ, మీరు శాటిస్‌ఫై కాకపోతే మీకు ఆప్షన్స్ వున్నాయి. మీరు ఆ ఆప్షన్స్ యూజ్ చేసుకోండి. ఇప్పుడే జవాబు రావాలంటే ఎలా? You cannot dictate terms to the Chair. It is very unfortunate. How much time do you want for each question? It is very unruly. This is not proper. Kindly take your seats. నేను మొదటిరోజు నుండి చెబుతున్నాను. ఈ విధంగా డిక్టేట్ చేయడం ప్రాపర్‌గా లేదు. ఐ యాం సారీ . ఈ ఫ్లెక్సిబిలిటీ సభలో కొత్త సభ్యులు వున్నందున, అందరినీ ఎకామొడేట్ చేయడం కోసం యిస్తున్నాను. If you are not satisfied with the reply, you have a right to protest. You use that option. What is this? మీరు ప్రభుత్వం యిచ్చిన జవాబుతో సంతృప్తిపడకపోతే , మీకు ఆప్షన్స్ వున్నాయి. మీరు వాటిని యూజ్ చేసుకోండి. He said that he will come back to the House. When the Government said that they will come back to the House, you should be satisfied. What more do you want? It is very unruly. Please take your seats. హౌస్ సమయాన్ని వృథా చేయకండి. We are trying to accommodate lot of members. It is a very

unruly behaviour. You are losing question hour. నేను నిన్న కూడా చెప్పాను. ఈరోజు చెప్పాను. అజెండా చాలా వుంది. ఎన్నో ప్రశ్నలు వున్నాయి. ఒక్క ప్రశ్నకు గంట పడితే ఎలా? You are losing time. We cannot afford to lose time. If you are not happy with the reply, you have other options.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: రు. 40 వేల కోట్లకు డోర్ ఓపెన్ చేశారు.

మిష్టర్ స్పీకర్: డిమాండ్స్‌పై చర్చ జరిగింది. 304లు వున్నాయి. చాలా బిజినెస్ వుంది. Government said that they will come back to the House. What more do you want? If you are not happy with that, you protest. ఒక్క ప్రశ్నకు గంటసేపు పడితే ఎలా?

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: ఆరు నెలలు అన్నారు. రెండు నెలల్లోనే దోపిడీ మొదలుపెట్టారు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, సభలోని మిత్రులకు చాలా అపోహలు వున్నట్లున్నాయి. అపోహలను నివారణ చేయవలసిన అవసరం ప్రభుత్వానికి వుంది. నేను తమ ద్వారా లక్ష్మయ్య గారికి ఒక సలహా చెప్పదలచుకున్నాను. వారికి – టిడిపి వారికి – అపార అనుభవం వుంది. తొమ్మిదిన్నర సంవత్సరాలు టెండర్ సిస్టమ్‌లో గాని, రు. 5600 కోట్ల బియ్యం పంపిణీ చేసినప్పుడు ఆడిట్ లేకుండా చేయడంలోగాని, ఎట్లా చేశారో వారిని సలహా అడగండి. వారి సలహా ప్రకారం నడుస్తే యిబ్బంది వుండదు. దయచేసి వారి నుండి మంచిమంచి సలహాలు తీసుకోండి. నేను ఒకటే మనవిచేస్తున్నాను. సభాకార్యక్రమాలు ఎజండా ప్రకారం జరగడం వారికి యిష్టం లేదు. అజెండా ప్రకారం 304 రావడం వారికి యిష్టం లేదు. దాన్ని మనసులో పెట్టుకొని , ఈ రకంగా చికాకు, చిక్కు పెడుతున్నారు. క్వశ్చన్ అవర్ లేదు, ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఎలా చేయకుండా డిజ్‌ఎలా చేసినా ఎలా చేసిన మేరకు చర్చ జరిగింది. అయినా ఒప్పుకున్నాము. ఏదయినా వుంటే స్పెసిఫిక్‌గా రాండి. వారికి తెలియంది కాదు.

( ఇంటరప్షన్స్ )

రు. 5,600 కోట్ల బియ్యానికి ఆడిట్ లేకుండా చేశారయ్యా? ఆడిట్ అనేది లేకుండా, లెక్క పత్రం అనేది లేకుండా చేశారు. మీరా మాట్లాడేది?

( ఇంటరప్షన్స్ )

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: ఎవరు దొంగలు? మీరే దొంగలు .

మిష్టర్ స్పీకర్: మీరు కూర్చోండి.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: రెండు నెలల్లోనే నిలువు దోపిడీ మొదలుపెట్టారు వీరు.

శ్రీ కె. రోశయ్య: ఒక్క ప్రశ్న ద్వారానే అన్ని సమస్యల పరిష్కారం ఎన్నడూ సాధ్యం కాదు. ప్రశ్నోత్తరాల కాలంలో ప్రతిపక్షంలోని గౌరవసభ్యులు సమాచారం సేకరించడానికి ప్రయత్నం చేస్తారు. ప్రభుత్వం తన దగ్గరున్న సమాచారం అరమరికలు లేకుండా చెప్పాలి. ఒకవేళ ఆ సమాచారంతో తృప్తి కలుగకపోతే , మరొకసారి మరొక సప్లిమెంటరీ వేయాలి, లేదా మరొక ఫార్మ్‌లో తమ దగ్గరకు రావచ్చు. తమ సందేహాలను బిఎసిలో చెప్పవచ్చు. ఈ వ్యవహారంలో త్వరితంగా, పారదర్శకంగా పనిచేయాలి . సక్రమంగా, దోపిడీకి ఆస్కారం లేని పద్ధతిలో చేయాలి. గతంలోని ఆరోపణలు పునరావృతం కాకుండా చేయాలనే చిత్తశుద్ధితో

వున్నాము. దయచేసి అర్థం చేసుకోండి. మీ దృష్టిలో యిది పొరబాటని అనుకుంటే కమాన్, చెప్పండి. దీనికి యింత గందరగోళం అక్కరలేదు.

మిస్టర్ స్పీకర్: సభలో డిజ్ ఆర్డర్ గాని, యిస్యూ యింపాస్ వున్నప్పుడు, సమస్య వచ్చినప్పుడు లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ యింటర్‌వీన్ అవుతారు. అది పద్ధతి. Whenever the House needs his assistance he advises. Hon'ble Minister said that he would come back to the House with information. ఆ తరువాత మరలా ఈ యిస్యూను లేవనెత్తడం మంచిది కాదు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ఒక్క నిముషం .

మిస్టర్ స్పీకర్: రామకృష్ణుడు గారు సిగ్నెటరీ . He is a signatory. I have to decide who has to talk.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, ఒకే పార్టీ నుండి అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్, దేవేందర్ గౌడ్ గారూ. సేమ్ పార్టీ అయినా సర్టెన్ ప్రొసీజర్స్ వుంటాయి. వారు సిగ్నెటరీ, వారి ప్రశ్న అది.

మిస్టర్ స్పీకర్: ఆ రకంగా ఎప్పుడూ యివ్వలేదా?

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: వారు పార్టీ డెప్యూటీ లీడర్. వారికి అవకాశం యివ్వండి.

. ( ఇంటరప్షన్స్ )

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, లెజిస్లే టివ్ ఎఫైర్స్ మినిస్టర్‌ను మీరు అడిగారు సజెషన్స్ యివ్వవలసిందిగా . సజెషన్స్‌కు, అడ్వయిజ్‌కు, ఎలిగేషన్స్‌కు తేడా వుంది. అది గుర్తించవలసిన అవసరం వుంది. ఇస్యూ గురించి మాట్లాడడం, సజెషన్స్ యివ్వడం వేరు. ఎలిగేషన్స్ చేయడం వేరు. 118 సంవత్సరాల హిస్టరీ వున్న కాంగ్రెస్ పార్టీ తెలియపర్చాలి. తులాభారాలు, బోఫోర్స్‌లు యింకా చాలా వున్నాయి. అవి కాదు యిక్కడ కావలసింది. మాకు ప్రాజెక్టులు కంప్లీట్ కావాలి. ప్రాజెక్టులను ట్రన్స్‌పరెంట్ మెథడ్‌లో చేయవలసిన అవసరం వుంది. ఇక్కడ ట్రాన్స్‌పరెంట్ మెథడ్ కనబడడం లేదు. అది మా అనుమానం . దానికి సమాధానం చెప్పండి అంటే చెప్పడం లేదు. లిస్ట్ చూపించలేదు, గ్లోబల్ టెండర్స్ చూపించలేదు. ఎన్ని ప్యాకేజెస్ అనేదానికి సమాధానం చెప్పడం లేదు. మేము ఊరికే కూర్చోడానికి రావాలా? అంతే కాకుండా ఏదయినా అభిప్రాయం చెప్పాలనుకున్నప్పుడు మా పార్టీ తరఫున మా లీడర్స్ చెప్పే అవకాశం వుంటుంది. మాకున్న సందేహాలను గురించి అడిగాము. మా పార్టీ తరఫున మా లీడర్‌కు అవకాశం యివ్వాలి. అవకాశం లేకుండా వుండడం బాగాలేదు. మా లీడర్‌కు అవకాశం యివ్వండి, వారి అభిప్రాయం చెబుతారు. తరువాత బిజినెస్ కంటిన్యూ చేద్దాము.

ఉ.10.00

మిస్టర్ స్పీకర్ః రామకృష్ణుడుగారు, మీరు కూడా గతంలో ఇక్కడ /స్పీకర్‌గా/ కూర్చున్నారు. You are losing time. క్వశ్చన్ అవర్‌లో అందరూ మాట్లాడాలంటే ఎలా? సభ్యులందరి దగ్గర ఇన్‌ఫర్మేషన్ ఉంటుంది. అందరికీ ఆవేదన ఉంటుంది.

We have to run the House. There are certain procedures. చంద్రబాబుగారిని పిలిచినపుడు మీరు మాట్లాడితే ఎలా?

(అంతరాయం)

MR.SPEAKER: It is already 10.00 a.m. Please take your seats.

శ్రీ టి.దేవేందర్ గౌడ్‌: స్పీకర్ సర్, ఈ సభలోని గౌరవ సభ్యులు కూడా తెలుసుకోవలసిన ఒక ముఖ్య విషయం . Why we are agitating is... I am putting one question to the Government. ఇది రు.40 వేల కోట్లకు సంబంధించిన టెండర్ వ్యవహారం . మనమంతా కష్టపడి అప్పులు తెచ్చి, వడ్డీలకు తెచ్చిన డబ్బు ఈ రోజు ప్రాజెక్టు కట్టాలనే నిర్ణయానికి వచ్చారు. ఆ సందర్భంలో ~~ఈనాడు~~ ప్రీబిడ్...........

(అంతరాయం)

ఒకసారి వినండి. లోపల ఏమి జరుగుతుందో మీకు కూడా తెలవాలి. మీరు తెలుసుకుంటే మీకు కూడా అర్థమవుతుంది. ప్రీ బిడ్ కోసం ప్రీ క్వాలిఫికేషన్సు పిలిచారు. ఈ గవర్నమెంట్‌లో ప్రీ బిడ్ క్వాలిఫికేషన్‌కు కావాలసిన కండిషన్సు పది మంది కాంట్రాక్టర్లకు మాత్రమే వర్తించే విధంగా పెట్టారు, పెట్టినారు. వాళ్లు రు.40 వేల కోట్ల కాంట్రాక్ట్ కొట్టివేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అందులో మనకు తెహ్రి డామ్ కట్టిన ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు సబ్ కాంట్రాక్ట్ తీసుకున్న బిడ్ డామ్ కాంట్రాక్టర్సు .................

(అంతరాయం)

MR.SPEAKER: Minister Garu.. I called Minister for Major Irrigation. We cannot go on like this. It is very unfortunate. Please take your seats.

శ్రీ పి. లక్ష్మయ్యః అధ్యక్షా, ఇది ఆరోపణల కోసం వేసిన ప్రశ్నలాగే ఉంది. ఈ టెండర్ ప్రక్రియకు సంబంధించి టెండర్ నోటిఫికేషన్ రెండు ఇంగ్లీషు పేపర్లలో , తెలుగు పేపర్లలో వేశాము. వెబ్‌సైట్‌లో ఉంది. దీనికి 20 వేల మంది అప్లై చేశారు. That process is going on. Why are the members agitated over that?

(అంతరాయం)

ఈ ప్రశ్నకు సమాధానం ఈ రోజే కాకుండా బడ్జెట్ డిమాండులో కూడా నేను స్పష్టంగా చెప్పాను. ఎనిమిది ప్రాజెక్టులు రెండు సంవత్సరాలలో, మిగతా 18 ప్రాజెక్టులు ఐదు సంవత్సరాలలో పూర్తి చేయడానికి ఈ రెండు మాసాల ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగా ప్రీ బిడ్ క్వాలిఫికేషన్సుకు పిలిచాము. This is not the end of it. We are only evaluating it. We want to see how the response is. We want to involve as many bidders and contractors as possible. That is only a beginning, Sir. దీని మీద ఆరోపణలు కాని, ట్రాన్స్‌పరెన్సీ లేకుండా ఉంది అనడానికి ఆస్కారం లేదు. మీ సలహాలు తప్పనిసరిగా తీసుకుంటామని చెప్పాము. ఇంత కంటే సమాధానం ఏమి కావాలో నాకు అర్థం కావడం లేదు.

స్పీకర్: క్వ . నెం . 212 మినిస్టర్ ఫర్ కోపరేటివ్స్

శ్రీ కె.లక్ష్మీ నారాయణ: అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎంత ఖర్మ చేశారోనండి. ఇటువంటి తెలుగుదేశం పార్టీ వారికి 20 సంవత్సరాలు ప్రజలు అవకాశం ఇచ్చినా ఏమి చేయలేకపోయారని, మేము చేస్తున్నామని, మమ్ములను కూడా చేయనివ్వమంటే, ఇదేమి ఖర్మ అండీ? మేమెలాగు చేయలేకపోయాము, మిమ్ములను కూడా చేయనివ్వమంటూ కంకణం కట్టుకు కూర్చున్నారు. ఎంత ఖర్మండీ. ఆంధ్ర రాష్ట్ర ప్రజలను ఈ విధంగా తగల పెట్టడానికి ప్రయత్నం చేస్తే ఎలా?

(అంతరాయం)

రైతులంటే ఎంత వ్యతిరేకత ఉన్నదో ఇప్పుడు అర్థమవుతుంది. అప్పులు తెచ్చారు, పన్నులు వేశారు, ప్రాజెక్టు కట్టలేకపోయారు. ప్రాజెక్టు కడదామంటే ఈ విధంగా అడ్డు తగలడం బాగోలేదు. ఈ ప్రశ్న కూడా రైతులకు సంబంధించింది.

SRI T.DEVENDER GOUD: We want to protest, Sir.

మిస్టర్ స్పీకర్: మినిస్టరు గారు వన్ మినిట్. For protest you should not go into the subject. సబ్జక్ట్‌లోకి వెళ్లకుండా ప్రొటెస్ట్ చేయండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ఇది మోస్ట్ ఇంపార్టెంట్ విషయం . రు.40 వేల కోట్ల కాంట్రాక్ట్ విషయం గురించి మినిస్టరుగారిని అడిగాను. ప్రీ బిడ్ క్వాలిఫికేషన్సులో కొంతమందికి మాత్రమే అవకాశం వచ్చే విధంగా ఇవన్నీ తయారు చేస్తున్నారు. టెండర్‌లో ఎవరు క్వాలిఫై అయ్యారో సభ ముందు పెట్టమని మేము కోరాము. కండిషన్సు ఏమిటో శాసన సభ అయిపోగానే ఇమ్మీడియట్‌గా తెలియచేయండి. మా యొక్క ఎలిగేషన్‌కు సమాధానం చెప్పమని ఎంత చెప్పినా, ప్రభుత్వం వినకుండా మొండి వైఖరితో సమాధానం ఇవ్వకుండా దాటవేసే కార్యక్రమం చేసి, ఈ కాంట్రాక్టర్సుకు వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చిన, వడ్డీకి తెచ్చిన డబ్బును కొంతమంది కాంట్రాక్టర్సు కొట్టివేయడానికి చేస్తున్న ప్రయత్నానికి, వారిని బలపరిచే విధంగా చేస్తున్న దానికి నిరసనగా మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

(అంతరాయం)

SRI K.LAKSHMINARAYANA: Sir, I want to make it clear..

(అంతరాయం)

మీరెంత అడ్డుపడాలని ప్రయత్నం చేసినా రాజశేఖర్ రెడ్డిగారు ఈ రాష్ట్రంలో ఉన్న రైతుల సంక్షేమం గురించి చేసే ప్రయత్నం ఆపేది లేదు. మీ నాయకుడి సంగతి మాకు తెలుసు. వారికి మేలు చేసే ఏ ప్రయత్నం అయినా గండి కొట్టడానికి ప్రయత్నం చేస్తారు. 1989-94కు సంబంధించిన ప్రొసీడింగ్సు చూడండి.

(అంతరాయం)

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః నమస్కారం అధ్యక్షా, మినిస్టరుగారు సమాధానం చెప్పిన తరువాత నేను ప్రశ్న అడుగుదామంటే నన్ను అడగనివ్వకుండా ఇందాకటి నుంచి నాచేత ఎన్ని గుంజీలు చేయించారు. తొమ్మిది సంవత్సరాల నుంచీ గతంలో ..........

(అంతరాయం)

ఉండవయ్యా . ప్రశ్న అడుగుతూ ఉంటే అది ఎందుకు, అది ఎందుకు అంటే ఎందుకు ప్రశ్న వేయడమనా? ఇందాకటి నుండి చూస్తున్నాను. నేను లేవడం, వాళ్లు అల్లరి చేయడం, అంతకు ముందు తొమ్మిది సంవత్సరాలు, అంతకు ముందు పది సంవత్సరాలు మొత్తం కలిపి 20 సంవత్సరాలు రైతులను సర్వ నాశనం చేశారు. ఇవాళ ఉన్న దానికి రాజశేఖర్ రెడ్డిగారు ముందుకు వచ్చాక స్వర్ణయుగం స్టార్ట్ అయింది. రైతాంగం, సహకార వ్యవస్థ బాగు పడాలని కృషి చేస్తుంటే, ఈ విధంగా అడ్డుకుంటున్నారు. మేము ఏమి చెప్పలేము.

ఉ.10.10

ఇంతకన్న ఏమీ చెప్పలేము.

( సభ్యులు శ్రీ నాగం జనార్దన రెడ్డి నుంచి అంతరాయం)

చాల్లేవయ్యా. బియ్యం తినేశావు.

అధ్యక్షా, రైతులకు జీవనాడి సహకార బ్యాంకులు. సహకార బ్యాంకులు తమ ఖాతాదార్లు రైతులనుకుంటాయి. అదే విధంగా, రైతులు కూడా తమ బ్యాంకు ఏది అంటే సహకార బ్యాంకు అంటారు. అదే విధంగా కమర్షియల్ బ్యాంకుల్ని అడిగితే డిపాజిటర్లు, ఇండస్ట్రియల్ లోన్సు – వీళ్లు మాత్రమే కమర్షియల్ బ్యాంకుల ఖాతాదారులు అనుకుంటారు.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : ఎప్పుడు ఏ ప్రశ్న వచ్చిందో, ఎందుకు వేస్తున్నామో చెబుతాము. సెకండ్ క్లాస్ సిటిజన్సుగా కమర్షియల్ బ్యాంక్సులో రైతులను చూస్తారు. ఒక్కపసుపు గొడుగు కింద దాదాపు 95-96 నుంచి చార్మినార్, వాసవి, కృషి బ్యాంకులని ఈ సహకార వ్యవస్థ పేరు చెప్పుకుని కొన్ని వందల, కోట్ల రూపాయలు తినేశారు. ఇంతకన్న వేరే చెప్పాలా? కాబట్టి దీనిపై శ్రద్ధ చూపించ వలసిన అవసరం ఉంది. ఈ బ్యాంకులలో రైతు అడుగు పెట్టాడంటే లోను తీసుకోడానికో, లేక తిరిగి కట్టడానికో తప్ప మరొకదానికి కాదు. ఈ రోజు బ్యాంకులు, సొసైటీలు మూత పడే పరిస్థితి ఉంది. వీటికి ఒక ప్యాకేజీని ప్రభుత్వం రిలీజు చేస్తుందా? వీటిని పునరుద్ధరించ వలసిన అవసరం ఉంది. నాబార్డు గాని, రిజర్వు బ్యాంకు గాని వీటిని ఆదుకోవలసిన పరిస్థితి ఉందని మంత్రి గారికి మనవి చేస్తున్నాను. మంత్రి గారిని కోరేది, వీటికి ఒక ప్యాకేజీ రిలీజు చేస్తారా?

9 సంవత్సరాల నుంచి గత తెలుగుదేశం ప్రభుత్వం వ్యవసాయం వద్దు, అసలు వ్యవసాయం చేయడం దండగ అని చెప్పి చెప్పి, ఈ సహకార వ్యవస్థను, బ్యాంకులను 1995-96 నుంచి లార్జ్ స్కేల్ ఇండస్ట్రియల్ వాళ్లకు లోన్సు ఇచ్చి, ఈ బ్యాంకులను దివాళా తీయించడం వాస్తవమా కాదా? అదే విధంగా షార్టు టెర్మ్ లోన్సు, మీడియం టెర్మ్ లోన్సును ఏకం చేసి, లాంగ్ టెర్మ్ లోన్సుగా అగ్రికల్చర్ లోన్సును ఇచ్చి, ఇండస్ట్రియల్ లోన్సు, కమర్షియల్ లోన్సు, పంట్లాం లోన్సు ఇచ్చారు. నేను అడిగేది, ఈ కోఆపరేటివ్ బ్యాంకులలో ప్యాంట్లు, షర్టులు వేసుకున్న వాళ్లను రానిస్తే ఏమవుతుంది? ఆ రైతులు నాశనం అయిపోయారు. ఆ బ్యాంక్సునన్నింటినీ మూత పడేశారు. దాదాపు 7 నుంచి 20 సంవత్సరాల లోన్సుతో దివాళా తీస్తే వాటిని మనం సరిచేసుకోవలసిన అవసరం ఉంది. ఆ అవకాశం లేదా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

అదే విధంగా ఏప్రిల్ 2002 నుంచి క్లాజ్ 116ను అమలు చేసి, ఎంప్లాయీస్‌కి జీతాలు ఎక్కువ అనే పేరుతో జీతాలను ఆపివేయడం వల్ల ఈ రోజు సొసైటీలు సరిగా పని చేయకపోవడం వాస్తవమా కాదా? ఇవన్నీ రిఫారమ్సు కావు. హైదరాబాదులో ఎ.సి. రూమ్సులో కూర్చుని చేస్తే అవి రిఫారమ్సు కావు. అదే విధంగా మా నెల్లూరు కోఆపరేటివ్ బ్యాంకు చాలా బాగా ఉండేది. అది సిరిసంపదలతో ఉండేది. ఆ తర్వాత పసుపు చొక్కాల వాళ్ల చేతులలో పడింది. వాళ్లు తీసుకున్నప్పటి నుంచి అది ఎండిపోయి, మోడుబారిపోయింది. ఈ రోజు దానిని రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో చిగురింపజేయాలని కోరుతున్నాను. అదే విధంగా 1995 నుంచి వాతావరణం సగం, తెలుగుదేశం పార్టీ పాలనలో సగం ఈ కోపరేటివ్ వ్యవస్థ చిన్నాభిన్నం అయింది. ఇది రాజకీయ నాయకుల అడ్డాగా మారింది.

శ్రీ వై. రామకృష్ణుడు : పాయింటాఫ్ ఆర్డర్ అధ్యక్షా.

MR. SPEAKER : Ramakrishnudu garu, this is question hour.

SRI Y. RAMAKRISHNUDU : Sir, my Point of Order is related to Question Hour.

శ్రీ వై . రామకృష్ణుడు : రూల్ 50 అధ్యక్షా. It is related to Prohibition of discussion in Question Hour ... Sir, it says that " No discussion shall be permitted during the time for questions under Rule-38 in respect of any question or of any answer given to a question." అధ్యక్షా, దాదాపు వారం, పదిరోజుల నుంచి చూస్తున్నాం. ప్రతి క్వశ్చన్‌లో డిబేట్ చేయడం, క్వశ్చన్సు అడగకపోవడం జరుగుతోంది. Debate is not permitted under this rule. డిబేట్ చేయడానికి అవకాశం లేదు. వంద కాదు ఎన్నయినా క్వశ్చన్సు వేయమని చెప్పండి, మాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, వారికి తెలిసున్న రూల్సు నాకు తెలియకపోవచ్చునేమో గాని, నేను ఇప్పటికి 4 క్వశ్చన్సు వేశాను, కావాలంటే మంత్రి గారిని అడగమనండి. వారు వినరు. రైతుల సమస్యలను వారు వినరు. పంట్లాంలు వేసుకుని, కోట్సు వేసుకుని, టై కట్టుకుని బయట బ్యాంకులను ముంచేస్తున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు : ఇదేమిటి అధ్యక్షా? ఈయన వేసుకున్నది పంట్లాం కాదా?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : నేను రైతును కాను కదా! అధ్యక్షా, రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. మా బ్యాంకు రాజకీయ అడ్డాగా మారింది. నేను 3 క్వశ్చన్సు వేశాను. వారు అడ్డం పడుతున్నారు. మిమ్మల్ని చూసి మేము నేర్చుకోవాలయ్యా. చాలా ఏళ్ల నుంచి ఉన్నారు. మిమ్మల్ని చెడగొడితే ఎట్లా?

అధ్యక్షా, చెన్నూరు బ్యాంకు ఉంది. ఎన్నికలలో ప్రెసిడెంటుగా నిలబడి పోటీ చేయకుండా ఉన్నందుకు వారికి కానుకగా బ్యాంకులో అగ్రికల్చర్ లోన్సు కాకుండా చెన్నూరు సొసైటీలో ఒక కోటి రూపాయలు సమర్పించారు, గత కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు వాళ్లు. అదే విధంగా 1996 నుంచి మేము కరువులో, సైక్లోనులో ఉన్నాము. అటువంటి వాళ్లకు 2002 నుంచి లోన్సు ఇవ్వడం ఆపేశారు. లోన్సు ఇవ్వడం లేదు. సెక్షను 11 కింద ఈ రోజు ఈ బ్యాంకు వచ్చింది. ప్రత్యేకంగా ఒక ప్యాకేజీ స్కీమును ఈ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు ఇవ్వవలసిన అవసరం ఉంది. గతంలో ఉన్న అధ్యక్షులు అందరూ దీనిని సర్వనాశనం చేశారు. ఆనాటి మంత్రి ఆఖరుకు హరిజనుల పేరుతో కారు తీసుకున్నారు. అటువంటి పరిస్థితి ఉంది. అలాగే 2002 లో 162,163 జీవో ప్రకారం ఖరీఫ్ వడ్డీ రాయితీ అన్నారు. ఇంకా ఏ లోన్సూ లేకుండా ఉంటేనే, ఆ కండిషన్‌తో అమలు చేయమన్నారు. ఏ లోన్సూ లేకుండా రైతులు ఎట్లా ఉంటా రధ్యక్షా? అది కూడా కంటి తుడుపు చర్యగా ఉండబోతోంది. ఒకటే ప్రశ్న మంత్రి గారిని

అడగబోతున్నాను. షార్టు టెర్మ్, మీడియం టెర్మ్ లోన్సును లాంగ్‌టెర్మ్ లోన్సుగా ట్రీట్ చేసే అవకాశం ఉందా లేదా? అదే విధంగా చెన్నూరు కోఆపరేటివ్ సొసైటీని సర్వనాశనం చేయడానికి కంకణం కట్టుకున్న పరిస్థితి ఉంది. దానిని ఎంక్వయిరీ చేయిస్తారా? లేదా? అదే విధంగా 2002 నుంచి ఫ్రెష్ లోన్సు లేకుండా పోవడానికి రూ.50 కోట్లు నెల్లూరు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు నష్టపోయింది. నేను కోరేది, మండలానికి ఒక సొసైటీ ఆచరణ యోగ్యం అవుతుందా? సొసైటీ మీద ఎంక్వయిరీ వేయించండి.
ఉ 10 . 20

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గౌరవసభ్యులు వివేకానంద రెడ్డిగారు. చెప్పినట్లు సహకార వ్యవస్థ సవతితల్లి ప్రేమగు గురైన మాట వాస్తవం . దీనికి సంబంధించి మొత్తం చెప్పాలంటే చాలా ఉంది . రీ క్యాపిటలైజేషన్‌కు సంబంధించి క్వశ్చన్ వేశారు . 2000 సంవత్సరంలో కపూర్ కమిటీ రికమండేషన్స్ ఇవ్వడం, దానిని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్సెప్ట్ చేసి కపూర్ కమిటీ డిసిసిబి, ప్యాక్స్‌లకు ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇవ్వాలని రికమండ్ చేయడం, దాంట్లో భాగంగానే సెంట్రల్ గవర్నమెంట్ అప్పట్లో వికె పాటిల్ గారి నాయకత్వంలో టాస్క్‌ఫోర్స్ వేయడం, రు 100 కోట్లకు సెంట్రల్ బడ్జెట్‌లో పెట్టారు . అది యుటిలైజేషన్ కాలేదు . They have also accepted Kapoor Committee's recommendations without forming guidelines for Rs.100 crores. 2003-2004 లో సెంట్రల్ బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదు . 2004-2005 ఇన్‌టెరం బడ్జెట్‌లో రు 15 వేల కోట్లు బడ్జెట్‌లో పెట్టారు గానీ దానికి కూడా సరైన గైడ్‌లైన్స్ పెట్టిన పరిస్థితి లేదు . దీనికి రీసెంట్‌గా – ప్రతిదానికి ఆన్సర్ చెప్పనివ్వరు, క్వశ్చన్ మాట్లాడనివ్వరు ఏమిటి ఈ పద్ధతి ? ఇట్లా ఎట్లా ? మీరు చేయలేదు, మమ్ములను చేయనివ్వరు, ప్రతిదానికి అడ్డంగా సైంధవుడు పండుకున్నట్లు పండుకుంటే , వాస్తవాలుచెబుతున్నాను, ఈ విధంగా అడ్డంగా పండుకుని క్షణం మమ్ములను ముందుకు పోనివ్వరు ఈ పరిస్థితి ఉంటే ఎట్లా ? ఈ మధ్య సెంట్రల్ ఫైనాన్స్ మినిస్టరు చిదంబరం గారు బడ్జెట్ ప్రవేశపెట్టినపుడు రు 15 వేల కోట్లు యాక్సెప్ట్ చేస్తూ, టాస్క్‌ఫోర్స్ వేసి ఇంప్లిమెంట్ చేస్తామని అన్నారు . ఇది రీ క్యాపిటలైజేషన్‌కు సంబంధించిన విషయం . రెండవది నెల్లూరు కోపరేటివ్ సొసైటీకి సంబంధించి ఇది సెక్షన్ 11 క్రింద ఉన్న మాట వాస్తవం . దీంట్లో సెక్షన్ 35 క్రింద విజయనగరం, శ్రీకాకుళం వీటిని రివైవ్ చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకుని ఆ రెండు జిల్లాల్లో రైతులకు సేవచేసేదానికి ఆప్కాబ్ నుండి వాడుకోడానికి వారు డ్రాట్ గురించి మాట్లాడుతూ చెప్పారు . ఇంకొకటి నెల్లూరు డిసిసిబి బ్యాంకు లాస్‌లో ఉన్న మాట వాస్తవం . మొత్తం 199 సొసైటీలకు గాను 181 సొసైటీలలో రు 30 కోట్ల నష్టం ఉంది . మూడవది చెన్నూరు, ఇందుకూరు పేట సొసైటీల గురించి ఏదైతే ఎంక్వయిరీ కావాలని అన్నారో దాని మీద ఖచ్చితంగా రూల్స్ ప్రకారం పిటీషన్ ఇస్తే ఎంక్వయిరీ చేయించి ఎవరయితే అవినీతికి పాల్పడిన వారిపై ఖచ్చితంగా చర్య తీసుకుంటానని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

## గోదావరి పరీవాహక ప్రాంతంలో బొగ్గు నిల్వలు

**ప్రశ్న నెం. 213 (738)**

సర్వశ్రీ ఇ రాజేందర్(కమలాపూర్), సోలిపేట రామలింగా రెడ్డి (దొమ్మాట)– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ రాష్ట్రంలోని గోదావరీ పరీవాహక ప్రాంతాలలో మొత్తం ఏ మేరకు బొగ్గు నిక్షేపాలు లభ్యంగా వున్నాయి ?

బి ఈ నిక్షేపాలను వెలికితీసేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా శాశ్వత ప్రణాళిక ఉందా ?

సి అయితే, దాని వివరాలేమిటి ?

ముఖ్యమంత్రిగారి తరఫున ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి (శ్రీ కె రోశయ్య ):

ఎ రాష్ట్రంలోని గోదావరీ పరీవాహక ప్రాంతాలలో మొత్తం భూగర్భ బొగ్గు నిక్షేపాలు 1 .1 . 2004 తేదీ నాటికి 16697 మిలియను టన్నులు వున్నాయి .

బి, సి కంపెనీ 12వ ప్రణాళిక కాలం 2016-17 చివరి నాటివరకు ఒక శాశ్వత ప్రణాళికను రూపొందించింది . ఈ కాలంలో ఎస్‌సిసిఎల్ రు 3635 కోట్ల అంచనావ్యయంతో 25 క్రొత్తప్రాజెక్టులను ప్రారంభించాలని ప్రజాళిక రూపొందిస్తున్నది . 3004-05 సంవత్సరానికి ఎస్‌సిసిఎస్ బొగ్గు లక్ష్యం 35 మిలియను టన్నులుగా ఉంది . కంపెనీ 2008-09 నుండి 40 మిలియను టన్నులు వార్షిక లక్ష్యాన్ని సాధించాలని ఉద్దేశిస్తున్నది .

శ్రీ ఇ రాజేందర్ : స్పీకర్ సర్, గోదారీ పరీవాహక ప్రాంతం 350 నుండి 400 కిలోమీటర్ల విస్తీర్ణం ఉంది . మంత్రిగారు చెప్పినట్లు 16 వేల నుండి 17 వేల మెట్రిక్ టన్నులు ఉందని చెప్పారు . ఈ రోజు టార్గెట్ 2004-05 నాటికి 35 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని టార్గెట్ పెట్టారు . ఏ లెక్క ప్రకారం చూసినా 400 సంవత్సరాలకు సరిపడా బొగ్గు నిల్వ ఉంది . 95-96 లో 26 టన్నులయితే ఈ రోజు 35 మిలియన్ టన్నుల బొగు ఉత్పత్తి అంటున్నారు . 95-96 నాటికి 1లక్ష 16 వేల మంది ఉద్యోగులు ఉంటే ఈ రోజు 96 వేలకు పడిపోయిందని చెబుతున్నాము . తప్పకుండా బొగ్గు ఉత్పత్తి చేయడం ఎంత ముఖ్యమో, ఎంప్లాయిమెంట్ జనరేషన్ కూడా అంతే ముఖ్యం కాబట్టి , ప్రస్తుతం ఎంప్లాయిమెంట్ జనరేషన్ తగ్గుతున్నది కాబట్టి దీని గురించి ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా ? ఓపెన్ క్యాస్ట్ మైన్స్ ఆపరేట్ చేయడం వలన పెద్దపెద్ద ఛానల్స్ ఏర్పడి భూగర్భ జలాలు తగ్గిపోతుంది అనే ఆందోళన ఉంది . పర్యావరణం దెబ్బతినడానికి ఆస్కారం ఉంది . భూగర్భజలాలు తగ్గపోవడం వలన అనేక ఇబ్బందులు వస్తున్నాయి . భూకంపాలు వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి ప్రస్తుతం ఓపెన్ క్యాస్ట్స్ 60 పైగా ఉన్నాయి . రాబోయే కాలంలో ఓపెన్‌క్యాస్ట్ మైన్స్‌కు పోకుండా ఎంప్లాయిమెంట్ జనరేషన్, పర్యావరణ పరిరక్షణ, భూగర్భజలాల పరిరక్షణ రీత్యా అండర్‌గ్రౌండ్ మైనింగ్ ఎంకరేజ్ చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా ?

శ్రీ కె రోశయ్య : అధ్యక్షా, సింగరేజీ కాలరీస్ గానీ మరొక సంస్థ గానీ మనకున్న బొగ్గు నిక్షేపాలను పైకి తెచ్చి వాటిద్వారా అనేకమయిన పరిశ్రమలు విద్యుదుత్పత్తికి ఉపయోగించే ప్రధానమైన లక్ష్యంతో ఏర్పడింది . ఎంప్లాయిమెంట్ జనరేషన్‌కు ప్రత్యేకించింది కాదు . పెరుగుతున్న కొద్దీ ఎంప్లాయిమెంట్ జనరేషన్ పెరుగుతుంది . అది వారికి కూడా తెలుసు, ఇప్పుడు ఉన్న ఎంప్లాయిమెంట్ కాకుండా రాబోయే కాలంలో ఇంకా అనేక స్టేజెస్ వున్నాయి . గోదావరీ పరీవాహక ప్రాంతంలో ప్రూవ్డ్ రిజర్వ్స్ స్పష్టంగాచాలా దగ్గర దగ్గర బోర్స్ వేసి స్టిరీకరించి ఇంత ఉన్నది అని తేల్చింది 8091 మిలియన్ టన్నుల ఇండికేట్ చేసింది . పరిసర ప్రాంతాలలో 6092 మిలియన్ టన్నులు ఉంది . ఇన్ ఫ్లో 2514 మొత్తం 16,697 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉన్నాయి . వీటిని రాబోయే 25 మైన్స్‌ను ఆపరేట్ చేయడం ద్వారా రు 3635 కోట్ల అంచనా వ్యయంతో ఈ కార్యక్రమం చేయాలని అనుకున్నారు . ఓపెన్‌క్యాస్ట్ మైన్స్ మంచిదా కాదా అనేది టెక్నికల్ ఒపీనియన్, మీ సలహా కూడా దృ ష్టిలో పెట్టుకుని ఓపెన్‌క్యాస్ మైనింగ్ వలన అడ్వాంటేజ్ ఉందా డిస్ అడ్వాంటేజ్ ఉందా చూచి అంతిమంగా నిర్ణయం సాంకేతికంగా తీసుకోవాలి గానీ నేను మంత్రిగా కాదని, అవునని చెప్పే పరిస్థితి కాదు .

## జూరాల జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు

ప్రశ్న సెం .214( 601)

సర్వశ్రీ సి నర్సిరెడ్డి(మక్తల్), జి చిన్నా రెడ్డి(వనపర్తి), శ్రీమతి ఎస్ స్వర్ణ సుధాకర్ (అమరచింత) - గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ జూరాల జలవిద్యుత్ ప్రాజెక్టు ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల ఉమ్మడి రంగ ప్రాజెక్టు అన్న విషయం వాస్తవమేనా ?

బి	అయితే, ఇది ఎప్పటిలోగా పూర్తవుతుంది ? ఎంత విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం జరుగుతుంది ?

**ముఖ్యమంత్రి గారి తరఫున ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య):**

ఎ	అవునండీ .

బి	ప్రాజెక్టు మొదటి యూనిట్‌ను 2006, నవంబరు నాటికి ప్రారంభించడం జరుగుతుంది అటు తరువాత 4 నెలల అంతరంతో మిగతా యూనిట్లను ప్రారంభించడం జరుగుతుంది .

ఉ.10.30

శ్రీ సి.నర్సిరెడ్డి : అధ్యక్షా, ఈ జల విద్యుత్ ప్రాజక్ట్‌కు సంబంధించి 1978లో డా. చెన్నారెడ్డి గారికి, దేవరాజ్ అర్స్ గారికీ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ప్రాజక్ట్ పూర్తి చేసిన తరువాత ఉత్పత్తి అయ్యే కరెంటును సమానంగా పంచుకోవాలని ఆ రోజు తీర్మానం చేసుకున్నారు. జూరాల ప్రాజక్ట్ రిజర్వాయర్ పూర్తయిన తరువాతనే ఈ ప్రాజక్ట్ సాధ్యమవుతుందనేది అందరికీ తెలుసు. ఏది ఏమైనా 4, 5 సంవత్సరాలు కావస్తోంది. అయితే ఈ 4, 5 సంవత్సరాలలో ఈ ప్రాజక్ట్‌ను ఏ మాత్రం చేపట్టకుండా కేవలం కేర్ టేకర్ గవర్నమెంట్ వున్నప్పుడు మాత్రమే ఈ ప్రాజక్ట్‌ను టేకప్ చేయడం జరిగింది.

దీనికి సంబంధించి గ్లోబల్ టెండర్స్‌ను పిలవడం జరిగింది. ఈ గ్లోబల్ టెండర్లలో ఐదుగురు పాల్గొన్నారు. అందులో ముగ్గురిని ఎలిజిబిలిటీ లేదని మొదట్లోనే తీసివేయడం జరిగింది. మిగిలిన ఇద్దరూ టెండర్లను పొందాక సి.ఎం.ఇ. అనే ఆర్గనైజేషన్‌కు ఈ కాంట్రాక్ట్ ఇవ్వడం జరిగింది. ఈ కాంట్రాక్ట్‌ను ఏప్రిల్ 28వ తేదీన ఇవ్వడం జరిగింది అంటే ఎన్నికల కౌంటింగ్‌కు మధ్యన ఏ పీరియడ్ అయితే వుందో, ఆ పీరియడ్‌లో ఈ కాంట్రాక్ట్‌ను ఇవ్వడం జరిగింది. ఈ ప్రాజక్ట్ యొక్క విలువ మొత్తం రు.547 కోట్లు.

ఇదేమీ చిన్న కాంట్రాక్ట్ కాదు, చాలా పెద్ద కాంట్రాక్ట్. అది కూడా జెన్‌కో వారు ఈ కాంట్రాక్ట్ టెండర్లను బోర్డ్ ముందర పెట్టకుండా కేవలం పర్చేజ్ కమిటీ ముందు మాత్రమే వుంచి, వారితో ఒప్పించి ఈ కాంట్రాక్ట్‌ను సి.ఎం.ఇ. వారికి ఇవ్వడం జరిగింది. ఇది న్యాయబద్ధమైన పద్ధతిలో జరగలేదు. ఇందులో ఏమైనా చేతులు మారాయా అనే అనుమానం కూడా మాకు కలుగుతోంది. తెలుగుదేశం ప్రభుత్వం 9 సంవత్సరాలు అధికారంలో వుండి ఒక్కనాడు కూడా ఈ విషయం గురించి ఆలోచించకుండా కేర్‌టేకర్ ప్రభుత్వంగా వున్నపుడు మాత్రమే ఈ విషయం గురించి ఆలోచించవలసిన అవసరం ఏమొచ్చింది ? అది కూడా బోర్డ్ ముందర పెట్టకుండా పర్చేజ్ కమిటీ ముందర పెట్టి అంగీకరింపజేయడానికి గల కారణమేమిటి ?

ఇక రెండో విషయం ఏమిటంటే, బి.హెచ్.ఇ.ఎల్. వారు కూడా ఇందులో టెండర్ వేయడానికి ముందుకు వచ్చారు. వారిని ప్రారంభంలోనే తొలగించడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : మీరు క్వశ్చన్ వేయండి.

శ్రీ సి.నర్సిరెడ్డి : అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. దీనిని చాలా లోతుగా చర్చించాల్సిన అవసరం వుంది. ఇది ఒక్క సప్లిమెంటరీతో అయిపోయేది కాదు. మీరు కావాలంటే ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయండి, మాకు అభ్యంతరం లేదు.

MR.SPEAKER: I can postpone it, but I cannot assure you the date of posting.

## కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణ

L.A.Q.No. 215 (223)

Given notice of by Sarva Sri N.Narasimhaiah, T. Veerabhadram(Khammam), M.A Gafoor, P Ramaiah (Giddaluru), s. Rajaiah (Bhadrachalam), K.Venkatanarasaiah (Madhira), M. Narsimha (Ibrahmpatnam), K.Lakshman Murthy (Naguru) and J. Ranga Reddy (Miryalaguda) - Will the Minister for Labour and Employment be pleased to state:

a) hether it is a fact that contract labour is being engaged in work of regular nature;
b) Whether it is also a fact that the Government has decided to abolish employment of Contract Labur in work of regular nature; and
c) If so, whether the government will take steps to regularise their services?

**MINISTER FOR LABOUR AND EMPLOYMENT (SRI G. VINOD):**

a) Yes, Sir,
b) No Sir,
c) Does not arise Sir.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానంలో ముందు ' ఔనని', తరువాత ' కాదని ' అంటున్నారు, ఇందులో కొంత ఇబ్బంది వుంది. ఇప్పటికే అనేక రకాలైన ఇబ్బందులను పడుతూ కాంట్రాక్ట్ కార్మికులు వెట్టి చాకిరీ చేస్తున్నారు. ఉదాహరణకు ట్రాన్స్‌కోలో కాని, జెన్‌కోలో కాని, ఆపరేషన్స్ డివిజన్‌లో కాని, చాలా మంది పీస్ వర్క్ కాంట్రాక్ట్ తీసుకుని, వారిచేత వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారు. వారికి ఇవ్వవలసిన వేతనంలో కనీసం సగం కూడా ఇవ్వడం లేదు. వీసంలో మాసం కొట్టేస్తున్న పరిస్థితి వుంది. దయచేసి మంత్రిగారు తన సమాధానాన్ని వారి అధికారులతో ఒకసారి రెవ్యూ చేయించుకుంటే మీకు వాస్తవాలు తెలుస్తాయి. విద్యుత్ బోర్డ్‌లో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 20000 మంది కాంట్రాక్ట్ కార్మికులు నిన్న అసెంబ్లీకి వచ్చారు. వారి పేరుతో డ్రా చేస్తున్నది రు.2500 అయితే, వారికి ఇస్తున్నది రు.1000 నుంచి రు.1500 మాత్రమే. దీనిని సరి చేస్తారా లేదా ? అట్లాగే సుమారు 5000 మంది కార్మికులు ఎన్.టి.పి.సి.లో పని చేస్తున్నారు. వారి పేరుతో వేతనాలను డ్రా చేసి పడి తింటున్నారు. ఆ కార్మికులను రెగ్యులరైజ్ చేయడానికి అవకాశం వుందా ?

సింగరేణి కాలరీస్ సంస్థలో కాని, మునిసిపాలిటీలలో కాని, గ్రామ పంచాయతీలలో కాని కనీస వేతనాలను అమలు చేసే పరిస్థితులు లేవు. కనీస వేతనాలకు సంబంధించి కాంట్రాక్టర్లు కాంట్రాక్ట్ పద్ధతిలో డ్రా చేసుకుంటూ, వీరికి చాలా తక్కువగా ఇచ్చి వెట్టి చాకిరీ చేయించుకునే పరిస్థితులు వున్నాయి. ఇది ప్రభుత్వం దృష్టికి వచ్చిందా లేదా ? వాస్తవంగా మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఒక చిన్న సబ్‌మిషన్ ఏమిటంటే, ఎన్ని అరుపులు, కేకలూ పెట్టినా, ఇప్పుడు ఇటు వైపున్న పెద్దలే ఈ కాంట్రాక్ట్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టారు. వారే కార్మికుల పొట్టలు కొట్టారు. కనీసం మీరైనా వారి బ్రతుకు తెరవు కోసం ఇస్తున్న డబ్బును వారికి న్యాయంగా

చెందేలా చర్యలు తీసుకునే ప్రయత్నం వుందా లేదా అనేది చెప్పాలంటున్నాను. అసలు ఈ కాంట్రాక్ట్ సిస్టమ్ పెట్టిన ముఖ్య ఉద్దేశ్యమే, ఆ లేబర్‌కు రెగ్యులర్‌గా అపాయింట్‌మెంట్స్ రాకుండా చేయడం కోసం.

వారి సర్వీసులను రెగ్యులర్ చేయాలి. వారి పేరుతో మస్టర్ రోల్ కంపల్సరీ మెయిన్‌టెయిన్ చేయాలి. లేబర్ ఆఫీసర్ కనీస వేతనాన్ని సర్టిఫై చేస్తారు. కాని ఇవేవీ ఎక్కడా లేకుండా పోయాయి. మీ లేబర్ ఆఫీసర్ ద్వారా వీటన్నిటినీ గుర్తింపచేసి, వారి పేరుతో డ్రా అవుతున్న డబ్బును వారికి ఇప్పించే ఏర్పాటు చేస్తారా లేదా ? కార్మికులంతా చాలా ఆందోళనతో వున్నారు.

SRI G.VINOD: Mr. Speaker, Sir, it is a fact that the minimum wages in certain categories are not being thoroughly examined and we have been receiving the reports stating that the minimum wages are not being paid properly in certain industries for certain categories. We are approaching all the organisations where this minimum wages are not being implemented. Periodically, we are reviewing the situation and directing the authorities to initiate necessary action for implementing the minimum wages. సభ్యులు నోముల నర్సింహయ్య గారు, ఎ.పి.ఎస్.ఇ.బి., సింగరేణి కాలరీస్, మునిసిపల్ కార్పొరేషన్లు, ఎన్.టి.పి.సి. గురించి చెప్పారు. ఇవన్నీ పెద్ద ఆర్గనైజేషన్స్. నేను వీటిని ఎగ్జామిన్ చేయించి, మినిమమ్ వేజెస్‌ను కాంట్రాక్ట్ లేబర్‌కు సరిగ్గా ఇంప్లిమెంట్ చేస్తున్నారా లేదా, వారికి ఉపయోగపడుతున్నాయా లేదా అనేది, I will get the issue thoroughly examined because payment of minimum wage is compulsory because employment has become inevitable for the unemployed youth in the society. As I told you earlier, necessary economic package is very important for the contract labor. I will get it examined with the managements in the interest of the labor.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, మంత్రిగారికి ధన్యవాదాలు. కనీస వేతనాలను అడిగినందుకు అనంతపురంలో 150 మంది మునిసిపల్ కాంట్రాక్ట్ లేబర్‌ని అరెస్ట్ చేసి లోపల పెట్టారు. అక్కడ వారు డ్రా చేస్తున్న అమౌంట్ విషయంలో ముందర మీ ఆఫీసర్స్‌తో పూర్తి వివరాలను తీసుకురమ్మనండి. ఈ విషయంలో ప్రభుత్వానికి అదనపు ఆర్థిక భారం పడడం లేదు. వారి సర్వీసులను రెగ్యులర్ చేయడానికి మీరు ఎంత సమయం తీసుకుంటారు ? కనీస వేతనాలు కావాలని ఆందోళన చేసిన వారిని అరెస్ట్ చేసి కేసులు పెడుతున్నారు. వారిని రెగ్యులర్ చేయడానికి మీకు ఎంత సమయం పడుతుంది ?

SRI G.VINOD: Mr. Speaker, Sir, it is a very lengthy process to examine as to whether the funds are properly distributed among the work force, on what basis the revenue is being collected and the time frame required for it. Therefore, I am once again repeating that I will get the matter examined and come back in the next Session.

శ్రీ నోముల నరసింహయ్య : సర్, నేను మంత్రిగారికి కొంత యాడింగ్ ఇస్తున్నాను. దయచేసి మీకొక డిపార్ట్‌మెంట్ వుంది. వారి దగ్గర కాంట్రాక్ట్ ఎవరెవరు తీసుకుంటున్నారనే వివరాలు వున్నాయి. మీరు స్పెసిఫిక్ డైరక్షన్ ఇవ్వండి. లేనట్లయితే మీకు 5 సంవత్సరాల సమయం అయిపోతుంది.

SRI G.VINOD: Mr. Speaker, Sir, I will certainly direct the authorities concerned to get the matter examined in the quickest possible time. I will do my best in the matter.

ఉ.10.40

## మచిలీపట్నంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ప్రశ్న నెం. 216 (593)

శ్రీ పేర్ని వెంకట రామయ్య(బందరు) – గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ.) 60 వేల కంటే మించిన జనాభా ఉన్న కృష్ణా జిల్లా, మచిలీపట్నం మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేని విషయం వాస్తవమేనా?

ఆ.) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**ముఖ్యమంత్రి తరపున ఆర్థిక శాఖామంత్రి ( శ్రీ కె.రోశయ్య)**

అ,ఆ.) మచిలీపట్నం మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేనప్పటికీ, మచిలీపట్నంలో 350 పడకల ఆసుపత్రి ఉంది. అది మండల జనాభా అవసరాలను కూడా తీరుస్తున్నది.

శ్రీ పి. వెంకటరామయ్యః నా దురదృష్టం ఏమిటంటే, సీనియర్ మంత్రి అయిన రోషయ్యగారికి అధికారులు ఏ విధంగా తప్పుడు సమాచారం ఇస్తున్నారోనని బాధాకరంగా ఉంది. మచిలీపట్టణం మండలం నుండి చుట్టుప్రక్కల 25 కి.మీ. వైశాల్యం ఉంటుంది. మండలం మొత్తం తీరప్రాంతం విస్తరించి ఉంది. అధికారుల సమాచారాన్ని బట్టి ఎవరికి వ్యాధి వచ్చినా, సుస్తి చేసినా 25 కి.మీ.వచ్చి వైద్యం చేసుకోవాలనే సూచనలు ఇస్తున్నారు. అధికారులు మంత్రిగారికి తప్పుడు సమాచారం ఇచ్చారు. 1992లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మచిలీపట్నంలో బహుశా అప్పుడు రోషయ్యగారే ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నారని అనుకుంటున్నాను. అప్పుడే శాంక్షన్ చేశారు. అప్పుడు కూడా శాసనసభ్యుల కోటా క్రింద ఉన్న నిధుల నుండి ఒక లక్ష రూపాయలు కేటాయించడం జరిగింది. దానిని డియం అండ్ హెచ్ఓ., పేరున ఆ డబ్బును డిపాజిట్‌చేసి దాని నుండి వచ్చే వడ్డీని డ్రా చేస్తున్న విషయం వాస్తవం. 1998లో అప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా, జిల్లా పరిషత్ స్థలం లేక వారికి పని ఆగిపోయిందనే ఉద్దేశ్యంతో 1998లో జిల్లా పరిషత్తుకు సంబంధించిన భూమిని డియం అండ్ హెచ్ఓ., పిహెచ్‌సి నిర్మాణం కోసం అధికారికి బదలాయించారు. గత ప్రభుత్వంలో ఉన్న బాధ్యతగా ఉన్న మంత్రిగా ఉన్న బందరు శాసనసభ్యులు దానిని అధికారికంగా జీ.వో. క్రింద భావించాలని చెప్పారు. పెద్దలు కూడా చాలా మంది చెప్పారు. మచిలిపట్నానికి ఒక ప్రైమరి హెల్త్ సెంటర్ సరిపోదు. రెండు కావాలనీ, ఒక జీ.వో తయారు చేస్తున్నామని అప్పటి మంత్రిగారు చెప్పారు. బందరు ప్రభుత్వ ఆసుపత్రికి 25 కి.మీ. దూరం నుండి తీరప్రాంతాల నుండి రావలసి వస్తుంది. స్థలం అందుబాటులో ఉంది, రు.1.00 లక్ష వరకూ 1992 నుండి బ్యాంకులో ఉన్నాయి. మిగతా నిధులు కేటాయించి ప్రత్యేకంగా 60,000 జనాభాలోనూటికి 60 శాతం బలహీనవర్గాలు, దళితులు ఉన్నారు. కాబట్టి అధికారులు చేసిన సూచనలు కాకుండా మంత్రిగారు సరయిన సమాచారం సేకరించి అక్కడ తక్షణం ప్రైమరి హెల్త్ సెంటర్‌ని నిర్మాణం చేయడానికి చర్యలు చే పట్టవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్యః సహజంగా, అధికారులు ఇచ్చిన సమాచారాన్ని ఆధారం చేసుకొని మంత్రి సమాధానం చెబుతారు. వెంకటరామయ్యగారికి తమ ద్వారా మనవి చేసేదేమంటే, జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో 350 పడకల ఆసుపత్రి ఉంది. అది ఆ మండలంలో ఉన్న ప్రజలకు సర్వీసు చేస్తుంది. కానీ మండల జనాభా మచిలీపట్నం మినహాయిస్తే 71,096 మంది ఉన్నారు. వారు చెప్పిన మాట ప్రకారంగా, ఇంకా పి.హెచ్.సిల కోసం ధరఖాస్తులు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పరిశీలనలో ఉన్నాయి. వారు చెప్పిన మాటలు పరిశీలనలో ఉన్నాయి. రు.1.00 లక్ష డిపాజిట్ ఉందన్నారు. ఇక రెండవ విషయం, మచిలీపట్నంలో 350 పడకల ఆసుపత్రికి స్టాఫ్ ప్యాట్రన్‌కి సంబంధించి కూడా కొన్ని వేకెన్సీస్ ఉన్నాయి. అవి త్వరలో భర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

## నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురైన గ్రామాలు

L.A.Q.No. 217(652)

Sri R. Ravindra Kumar(Deverakonda), Sri G. Demudu (Chinthapalli) and Sri P. Venkateswarlu (Burgampahad) - Will the Minister for Revenue be pleased to state:

a) Whether it is a fact that the residents of some of the villages which have been submerged under Nagarjunasagar Project had been rehabilitated in Teldevarapalli village of Chandrampeta Mandal, Nalgonda District.
b) Whether it is also a fact that pattas for forest land have been issued to some of those persons; and
c) If so, the time by which others will be issued pattas?

**MINISTER FOR REVENUE ( SRI D.PRASADA RAO):**

a) Yes, Sir,
b) Yes, Sir,
c) Does not arise, since all the eligible persons have been provided pattas as per the norms.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్: 1962 సంవత్సరంలో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేసినప్పుడు అప్పుడు ముంపుకు గురయిన గ్రామాలు చాలా ఉన్నాయి. నా నియోజకవర్గం దేవరకొండలో 8 గ్రామాలు ఉన్నాయి. పెల్లేరుపల్లి, రెకులగడ్డ, పెద్దముల, చెకుట్ల మొదలైన గ్రామాలున్నాయి. వారి భూములన్నీ ముంపుకు గురైనాయి. ఇళ్ల విషయానికివస్తే, ఒక్కో ఇంటికి రు.100 చొప్పున, వ్యవసాయ భూములకు సంబంధించి రు.120 చొప్పున నష్టపరిహారం చెల్లించడం జరిగింది. కొంత మందిని పెల్లేరుపల్లి గ్రామానికి తరలించడం జరిగింది. అయితే దాదాపు అక్కడున్న రైతులందరూ 2 నుండి 3 ఎకరాల సన్నకారు రైతులు మాత్రమే అక్కడ ఉన్నారు. ఫారెస్ట్ ల్యాండ్‌ని డీఫార్టె ల్యాండ్‌గా మార్చి అక్కడ అర్హులైన కొంత మందికి పట్టా సర్టిఫికేట్లు కొంత మందికి ఇచ్చారు. అందులో దాదాపు 1,170 ఎకరాలయితే, 800 ఎకరాల వరకూ పట్టాలు ఇచ్చి 570 ఎకరాలు మిగులు భూముల్లో సేద్యం చేసుకొని ఉంటున్నారు. అలాంటి పేద రైతులకు సంబంధించి ఇప్పుడు వారి కొడుకులు పెళ్లిళ్లు కూడా అయి కుటుంబ సభ్యులు పెరిగారు. కానీ భూమి లేదు. ఉన్న 500 ఎకరాల భూమిని పేద రైతులకు పట్టాలు ఇప్పించి వారికి జీవనోపాధి కల్పించాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: 102 మంది ల్యాండ్‌లెస్ పూర్ 593 ఎకరాల భూమిని ఎన్‌క్రోచ్ చేయడం జరిగింది. వీరంతా పట్టా లు పొందడానికి అర్హులై ఉన్నారు. సమస్య ఏమిటంటే, అది ఫారెస్ట్‌ల్యాండ్, టైగర్ ప్రాజెక్ట్ క్రింద కేటాయించబడింది. వారు సేద్యం చేసుకుంటున్నవారు. గత 10 సంవత్సరాల నుండి ఉంటున్నారు. పట్టా ఇవ్వడానికి ఫారెస్ట్ ల్యాండ్ కాబట్టి రెవెన్యూ శాఖకి అవకాశం లేదు. కాబట్టి పట్టాలు ఇవ్వలేదు. ముంపుకు గురైన భూములన్నింటికి పాలసీ ఉంది. రీహ్యాబిలిటేషన్ పాలసీ ఉంది సబ్‌మెర్జెన్సీ , ఇతరత్రా భూములు కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవడం జరిగింది. ఏదయినా వారిపట్ల మాకు సానుభూతి ఉంది. ప్రభుత్వం ఈ విషయంలో భూమి కేటాయింపుకి సంబంధించి ఎక్కడయినా భూమి ఉంటే, వారికి ఇవ్వాలనే ఆలోచనతో ఉంది. అది ఫారెస్ట్‌ల్యాండ్ క్రింద డిక్లేర్ అయింది. పట్టాలు ఇవ్వడానికి అవకాశం లేదు. కాబట్టి వారికి పట్టాలిచ్చే సమస్య ఉత్పన్నం కాదు.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్: అక్కడ ముంపుకు గురైన వీరంతా అక్కడ భూములు తీసుకొని ఉన్నవారే. అది ఫారెస్ట్ ల్యాండ్ అయినా, 45 సంవత్సరాల నుండి వారంతా కాపులో ఉన్నారు. అక్కడ అడవి లేదు. వీరు వ్యవసాయం చేసుకుంటూ బ్రతుకుతున్నారు. వారి కబ్జాలో ఉన్నా, అక్కడ చేస్తున్నారు. 45 సంవత్సరాల నుండి ఉన్నారు. దయచేసి వారిపై సానుభూతితో

చేయాలి. వారంతా గిరిజనులు, చెన్నపేట మండలం అంటే అంతరికి తెలుసు. అక్కడ ఆడపిల్లలను అమ్ముకుని బ్రతికే ఈమండలంలో వ్యవసాయం చేసుకుంటూ ఉంటే, వారి పట్టాలు ఇవ్వకపోతే పరిస్థితి దారుణంగా ఉంటుంది. కాబట్టి పరిశీలించండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః కొంత కాలంగా అక్కడ సాగు చేస్తున్న మాట వాస్తవం. సానుభూతి వారిపై మాకు ఉంది. ల్యాండ్‌లెస్ పూర్. వారికి పట్టాలు ఇవ్వడానికి అవకాశం ఉంటే తప్పకుండా ఇద్దాము. ఇది ఫారెస్ట్ ల్యాండ్. ఫారెస్ట్‌ల్యాండ్ కాకపోతే సర్వే చేయిద్దాము. తెలుతుంది. అప్పడు పట్టాలు ఇచ్చే కార్యక్రమం చేద్దాము. ఫారెస్ట్ ల్యాండ్ అయితే పట్టాలు ఇవ్వడానికి అవకాశం లేదు. ఎందుకంటే, టైగర్ ప్రాజెక్ట్ స్కీమ్ కోసం కేటాయించారు సర్వే విషయం మరొక్కసారి అధికారులకు చెబుతాను. సర్వే చేయించమంటాను. రెవెన్యూ ల్యాండ్ అయితే తప్పకుండా పట్టాలు ఇచ్చే కార్యక్రమం చేద్దాము.
ఉ.10.50

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :– అధ్యక్షా, వివిధ రకాలైన అక్రమ పద్ధతుల్లో పది రకాల బ్యాన్డ్ డ్రగ్స్ చలామణిలో ఉన్నాయి. పశువులకు సంబంధించి ఎన్ని బ్యాన్డ్ డ్రగ్స్ వినియోగమౌతున్నాయో అర్థం కాని పరిస్థితి ఉంది. వీటి నివారణ నిమిత్తం డ్రగ్ ఇన్స్‌పెక్టర్స్ ఏమి చేస్తున్నారో అర్థం కావడం లేదు. పశువులకు సంబంధించి వచ్చే వ్యాధులకు వినియోగించే మందులు కొనుగోలు చేసే వార్కి, అక్షర జ్ఞానం లేకపోవడం వల్ల వారు మందుల షాపుకి వెళ్లి తన పశువులకు అజీర్ణం చేసిందనో, వేరేదో చేసిందనో చెప్పి మందులు తెచ్చుకొనే పరిస్థితులు ఉన్నాయి. ఇటువంటి సమయాల్లో బ్యాన్డ్ డ్రగ్స్ సప్లయి చేస్తున్నారు. మంత్రి గారు సమాధానం చెపుతూ, లేదని, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని అన్నారు. అసలు ఏమి జరుగుతోందన్న విషయం మీకుతెలుసు. గతంలో జరిగిన పొరపాట్లకు మీరు బాధ్యత వహించాల్సిందిగా చెప్పడం లేదు. గతంలో జరిగిన అక్రమాల గురించి తెలుసుకోవాలని మంత్రి గార్కి విజ్ఞప్తి చేస్తున్నాను. బ్యాన్ చేసిన డ్రగ్స్ విషయమై స్పెషల్ డ్రైవ్ చేపట్టే అవకాశం ఉందా, అని మంత్రిగార్ని అడుగుతున్నాను. బ్యాన్ చేసిన మందులను తయారు చేసే ఫ్యాక్టరీలపై ఎటువంటి చర్యలు కతీసుకొంటున్నారు. ముఖ్యంగా చదువుకొన్న డాక్టర్లే వీటిని వ్రాస్తున్నారు. నోరులేని పశువుల విషయంలో ఏమి చెప్పాలి. గత ప్రభుత్వంలో ఉన్న మాజీ మంత్రిగారైన నిమ్మల కిష్టప్ప గత అసెంబ్లీ సమావేశాల్లో చెప్పారు. నాలుగు కోట్ల రూపాయలను ఖర్చు చేసి దున్నపోతుల్ని ఆస్ట్రేలియా దేశం నుండి తెప్పిస్తున్నామని చెప్పారు. అవి ఎక్కడ ఉన్నాయి? అవి ఏమి చేస్తున్నాయి. మేము వాటిని ఒక పర్యాయం చూసి రావాలని అనుకొంటున్నాను. చూసి వస్తే, అవి ఎటువంటి దున్నలో చూడాలి. పడవల్లోనూ, విమానాల్లోనో తీసుకు వచ్చారు. దీనికి గాను నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఎరువులు కల్తీ చేసిన మాజీ మంత్రులను చూశము. విత్తనాలు కల్తీ చేసిన వారిని చూశాము. ఈ రోజు నోరులేని పశువుల మేతను కల్తీ చేసే పరిస్థితులు చూస్తున్నాం. ఈ నకిలీ మందులను బ్లాక్ లిస్ట్‌లో పెట్టే అవకాశం ఉందా? లేదా? మెలావెన్, మందులను బ్యాన్ చేశారు. అవి తయారు చేసే ఫ్యాక్టరీలు బాగానే ఉన్నాయి. వేరే పేర్లు పెట్టి తయారు చేస్తున్నారు. ఈ విషయం మీ దృష్టికి వచ్చిందా.

నెల్లూరు లోని ఒక హాస్పటల్ ఉంది. నెల్లూరు ఎక్స్‌టెన్షన్ ఏరియాలో గాంధీనగర్‌లో ఒక చిన్న హెల్త్ సెంటర్ పశువులకు సంబంధించింది ఉంది. దీన్ని మేజర్ హాస్పటల్‌గా మార్చే అవకశాం ఉందా. అలాగే దున్నల విషయం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జి. సూర్యారావు :– అధ్యక్షా, బ్యాన్ చేసిన మందులను ఎక్కడా కొనలేదని మనవి చేస్తున్నాను. బ్యాన్ చేసిన మందులు కొనడం, వాటికి ఆర్డర్స్ ఇవ్వడం మా డిపార్ట్‌మెంట్ గతంలో జరగలేదు, ఇప్పుడూ జరగడం లేదని తెలియజేస్తున్నాను. మొన్న డిపార్ట్‌మెంట్ సబ్జక్ట్స్ రెవ్యూ చేస్తున్నప్పుడు నాలుగున్నర కోట్ల రూపాయలు పెట్టి దున్నపోతులు కొన్న విషయం నా దృష్టికి వచ్చింది. వీలైతే, దానిపైన వివరాలు తెలుసుకొని సభ్యులకు తెలియజేస్తాను. అవి కోర్టు కస్టడీలో ఉన్నాయి. అవి మద్రాసులో ప్రత్యేకమైన నిఘా మధ్య ఉన్నాయి. సభ్యులకు ఆ విషయాలు తప్పకుండా తెలియజేస్తాను. మందులు సబ్ స్టాండర్డ్స్‌లో

ఉన్నాయని తెలిసి ఆరు కంపెనీలను చెల్లించాల్సిన అమౌంట్స్‌ని నిలిపివేశాము. నెల్లూరు సబ్ సెంటర్ ఆసుపత్రి గురించి చెప్పారు. ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేసేప్పుడు, వారి విన్నపాన్ని దృష్టిలో పెట్టుకొని చేస్తామని తెలియజేస్తున్నాను.

## పని హక్కు విధానం

Q.No.219( 458)

sri R.P.Banj Deo(Salur), Ch. Rajeswar Rao, K.Atchannaidu(Harichandrapuram), Yanamala Rama Krishnudu -Will the Minister for Labour and Employment be pleased to state:

a) Whether the Government is considering to adopt the policy of Right to work;
b) If so, the details thereof?

**MINISTER FOR LABOUR AND EMPLOYMENT (SRI G. VINOD):**

a) No Sir.
b) Does not arise.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా, పని హక్కు ఫండమెంటల్ రైట్ గా ఏర్పడితే తప్ప, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బాధ్యతలను నిర్వహించేటప్పుడు, నిరుద్యోగులకు పని కల్పించడానికి , ఉపాధి గ్యారెంటీ పథకాలు నిర్వహించడం సాధ్యపడదు. కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం పని హక్కు నిమిత్తం, అవసరమైతే రాజ్యాంగ సవరణ చేసే విధంగా తీర్మానం చేయడానికి , రిప్రజంట్ చేయడానికి గాను పనిచేస్తుందా?

ఉ.11.00

SRI G. VINOD: Speaker Sir, the right to work was introduced which implies that it is enforceable and employment/work will have to be provided to the citizens without fail. The Constitution of India does not contain the right to work as a Fundamental Right. The State shall within the limits of economic capacity and development make effective provision for securing the right to work, to education, to public assistance in cases of un-employment, old age sickness and dis-ablement. The State here includes Government and Parliament of India and the Government and the Legislature of each State and local and other Authorities within the territory or under the control of the Government of India.

However, it may be stated that in respect of these Directive Principles of State Policy, it is laid down and shall not be enforceable by any court, but the principles laid down are nevertheless fundamental in governance of the country. It shall be the duty of the State to apply these principles in making laws. The legislative power of the State is only guided by the Directive Principles of State Policy. The directions if dis-obeyed by the State cannot affect the legislative power of the State as they are only directory in scope and operation under Article 37. Through the Constitution Amendment 42nd of 1976, the Directive Principles of State Policy have been given precedence over Fundamental Rights wherever they come into conflict.

The right to work as a Fundamental Right can be introduced only by the Parlimament as per Article 368 of the Indian Constitution. Amendment of the Constitution can be initiated only by the introduction of the Bill for the purpose in either of the Houses of Parliament and when the Bill is passed in each House by majority, the total membership of that house and by a majority of not less than 2/3rds of that House present and it shall be presented to the President who shall give his consent to the Bill and thereupon the Constitution shall stand amended in accordance with the terms of the Bill.

Further, Sir, the State Government can introduce the right to work as an ordinary right for the welfare of the people by means of a State Act passed by the State Legislature. But if this right is

introduced, it becomes enforceable and the employed candidates can move the Court to provide job to them or un-employment allowance. In view of huge number of population of the State and also in view of the less developed economy of the State, it will not be possible to provide work to all the job-seekers. Hence, the Government is trying its level best to create as many wage paid employment and self-employment opportunities as possible. Even under Article 41 of the Conswtitution and under the Directive Principles of State Policy it islaid down that the State shall make effective provision for work to right than the limit of economic capacity to develop. The Government is conscious of the fact that un-employment in our State has assumed severe proportions because of the ban on recruitment on the one hand and stagnation and expansion activity and the new indstrial policy on the other. The Government is contemlplating not only to fill up vacancies by direct recruitment in a phased manner over the next three to four years but also trying to promote expansion in all spheres by setting up of new industries to generate employment opportunities.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు సుదీర్ఘమైన సమాధానం ఇచ్చారు. సంతోషం . ఈ బాధ్యతను నిర్వహించవలసిన పరిస్థితిలో ఉన్నాము. కొన్ని ఇబ్బందులు డైరెక్ట్ ప్రిన్సిపల్స్‌లో ఉన్నప్పటికీ రాజ్యాంగ బద్ధంగా లేకపోవడం వల్ల యువతీ, యువకులు తమ హక్కును సాధించుకునే అవకాశం లేదు. ఎకానమీ అండర్ డెవెలప్‌మెంట్‌లో ఆర్థిక భారం అంతగా భరించలేము. కాబట్టి అప్పుడే అంత తీవ్రమైన చర్యకు పూనుకోవడం కష్టం . కాబట్టి పార్లమెంట్ చేయవలసిన సవరణ గురించి వారు చెప్పారు. పార్లమెంట్ చేయాలని మనం కోర వచ్చు. మనం శాసన సభ ద్వారా తీర్మానం చేయవచ్చు. ప్రభుత్వం పూనుకోవచ్చు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిరుద్యోగాన్ని తగ్గించడానికి గ్రామీణ పట్టణాలను పెట్టాలి. అది మంచి ప్రయోగం . చైనా వారు 20 ఏళ్ల క్రితం నుంచే ఈ గ్రామ పట్టణాలను చేస్తున్నారు. ఈ ప్రయోగం పేరే ' గ్రామీణ పట్టణం '. గ్రామీణ పట్టణం ద్వారా, గ్రామాలలోని ఉత్పత్తుల ఆధారంగా ప్రతి 5, 10 గ్రామాలకు, ఒక ' గ్రామీణ పట్టణం ' గా మార్చి ప్రభుత్వం విరివిగా రుణాలు ఇచ్చి, అక్కడ ఉన్న నిరుద్యోగ యువతీ యువకులను అక్కడ ఉన్న పరిశ్రమలు నిర్వహించడానికి , ఉపాధి కల్పించడానికి చేసే సరికొత్త ప్రయోగం ఇది . ఆ విధమైన ఆలోచన చేస్తే తప్ప ట్రెడిషనల్ పద్ధతిలో వచ్చే అవకాశాలు చాలా తక్కువ కాబట్టి ప్రభుత్వం దీనిపైన దృష్టి కేంద్రీకరించేటటువంటి ఒక కొత్త ఆలోచన చేయాలి. ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఆ విధమైన ప్రయోగాత్మక ఆలోచన చేస్తారా? అలాకాకుండా త్వర త్వరగా అభివృద్ధి చేయాలని , రాజ్యాంగంలో పొందుపరిచినంత మాత్రాన కాదు . దీనిని గురించి ఆలోచన చేయాలి. కాబట్టి ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేయడానికి ఒక పెద్ద ప్రయత్నం చేస్తుందా?

SRI G. VINOD: It is a very rightful suggestion. I thank you very much. We certainly take up appropriate steps at the grass-root level. There is a very substantial study which is under progress. We have a practical Action Plan. I will supply a copy of the same for the benefit of the Hon'ble Members including Sri Rajeshwara Rao garu.

## మురికివాడల అభివృద్ధి

ప్రశ్న నెం .220(193)

శ్రీ తోట గోపాలకృష్ణ (పెద్దాపురం)– గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

ఎ) గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని మురికి వా డల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏమైనా నిధులు కేటాయించిందా?

బి) అయితే పెద్దాపురం, నియోజిక వర్గానికి ఎంత మొత్తం నిధులు కేటాయించారు? ఎంత మొత్తం నిధులను ఖర్చు చేశారు? చేపట్టిన పనుల వివరాలు ఏమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ కోనేరు రంగా రావు ) :**

ఎ) అవునండీ.

బి) 2003 మార్చి నెలలో ఎస్‌జెఎస్‌ఆర్‌డి, ఎన్‌ఎస్‌డిపి పథకం కింద పెద్దాపురం నియోజక వర్గంలోని పెద్దాపురం, సామర్ల కోట మునిసిపాలిటీలకు రూ. 86.49 లక్షల మొత్తాన్ని కేటాయించడమయింది. ఈ మొత్తాన్ని 2004, ఏప్రిల్, మే నెలల్లో సర్దుబాటు చేయడమయింది. విడుదల చేసిన మొత్తం నుండి రూ. 10.80 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది.

పెద్దాపురం నియోజక వర్గంలోని రెండు మునిసిపాలిటీలలో మొత్తం 55 రోడ్ల, డ్రెయిన్ల పనులను చేపట్టడం జరిగింది. ఎన్‌ఎస్‌డిపి పథకం కింద 50 శాతం సబ్సిడీ పథకం నుండి మురికి వాడల నివాసులకు 550 నీటి కనెక్షన్లను కూడా ఇవ్వడమయింది.

శ్రీ తోట గోపాలకృష్ణ: అధ్యక్షా, మొట్టమొదటగా మేము, మాకు ఈ ' స్కాం' ను బయటకు తెచ్చిన ఎక్స్ మునిసిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ మరియు కౌన్సిలర్స్‌కు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

గౌరవనీయ మంత్రి గారు ఒక విషయం తెలియజేశారు. వారు మొత్తం మేము ఇచ్చింది రూ. 86.49 లక్షలు అనీ, అందులో రూ. 10.80 ఖర్చు పెట్టామనీ అన్నారు. అది ఒక విధంగా చూస్తే తప్పుడు సమాచారమే అని తెలియజేస్తున్నా. కారణం ఏమిటంటే అక్కడ ఎ.ఇ. గారు మొత్తం డబ్బంతా తిన్నాడు. ఇప్పుడు పరారీలో ఉన్నాడు. బిల్ బుక్స్, లెక్కల బుక్స్ లేవు. మరి మంత్రి గారికి ఏ విధంగా ఇన్ఫర్మేషన్ వచ్చిందో మాకు తెలియడం లేదు. ఈ రోజు ఆ ఎ.ఇ పరారీలో ఉన్నాడు. కాబట్టి వారికి వచ్చింది రాంగ్ ఇన్ఫర్మేషన్ . వారు చెప్పిన విధంగా రూ. 10.80 లక్షలు ఖర్చు పెడితే, మిగతా డబ్బు అంటే , రూ. 70 లక్షలు ఏమి చేశారని మీ ద్వారా మంత్రి గారిని వినయపూర్వకంగా అడుగుతున్నాను.

మరొక విషయం, సి.డి.ఎఫ్.ల గురించి వేరేగా చెబుతున్నారు. వారి టైం అయిపోయిన తర్వాత కూడా ఇంకా అక్కడ వారు కంటిన్యూ అవుతున్నారు. వారు అక్కడ ఉన్న డబ్బును ఏం చేశారు? దానిని ఏవిధంగా ఖర్చు చేయడం జరిగిందో దానికి సమాధానం చెప్పాలి, అంటూ కమీషనర్ గారు రెండు నోటీసులను ఎ.ఇ. లకు ఇచ్చారు. ఆ రెండు నోటీసులకూ కూడా ఎ.ఇ.లు సమాధానం ఇవ్వలేదు. ఎ.ఇ. గారు పరారీలో ఉన్నారు. మరి ఆ ఏ.ఇ. మీద మీరు ఏమి యాక్షన్ తీసుకున్నారో, తీసుకోబోతున్నారో మాకు తెలియాలి. మొదటి సి.డి.సి గారి జీతం రూ. 800 మాత్రమే అయినప్పటికి అతను మూడంతస్తుల భవనం కట్టుకున్నాడు. రెండవ అతను మొత్తం భూమి కొనుక్కున్నారు. దానిలో ఇల్లు కట్టుకునేందుకు రెడీగా ఉన్నారు. మరి ఇలాంటి వారిని ఎందుకు సస్పెండ్ చేయలేదు. ఎందుకు జీ.ఓ. పాస్ చేసి వారిని కంటిన్యూ చేస్తున్నారు? మాకు అర్థం కావడం లేదు. జనరల్‌గా ఎన్.డి..ఎస్. ఫండ్‌ను తీయకూడదు. ఆ విధంగా తీయడం అన్నది ఆశ్చర్యం కరంగా ఉంది. ఆ విషయం పై తగు విధంగా యాక్షన్ తీసుకోవాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అలాగే అక్కడ జరిగిన మొత్తం అవకతవకలపై విజిలెన్స్ ఎంక్వైరీ పెట్టించవలసిందిగా కోరుతున్నాను.

ఈ విషయంపై , విశాలాంధ్రలో ఇలా ఉంది. మొత్తం అంతా సామర్ల కోట మునిసిపాలిటీలో రూ. 130 కోట్లు స్వాహా . అదెలా జరిగిందో మీరు అర్థం చేసుకొని మాకు చెప్పాలని కోరుతున్నాను. అక్కడ బిల్లులు లేవు, లెక్కల బుక్స్ లేవు.

కాబట్టి ఆ మునిసిపాలిటీపై ఎంక్వైరీ చేయించండి. విజిలెన్స్ ఎంక్వైరీ పెట్టించండి . లేని పక్షంలో పాత ప్రభుత్వం చేసినట్లు అక్కడ ఆ సి.డి. లనే కంటిన్యూ చేస్తారా? ఏమి చేస్తారో మీ ఇష్టం . అది ఆ మునిసిపాలిటీలలోని దుస్థితి.

పెద్దాపురం మునిసిపాలిటీలో ఏ.ఇ. గారు ఉన్నారు. ఆయనపై , జనవరి 27 వ తేదీన 20 మంది కౌన్సిలర్స్ వెళ్లి ఇన్ని లక్షల రూపాయల స్వాహా చేయడం జరిగిందని, దానిని ఎన్.ఎస్.డి.పి. చేశారని చెబుతూ, కలెక్టరు గారికి ఒక రిపోర్టు కూడా ఇచ్చారు. ఆ విషయంపై వివరణను గురించి కూడా వారు కలెక్టర్‌ను అడిగారు. దానికి కలెక్టరు గారు సమాధానం చెప్పలేదు. తర్వాత పెద్దాపురం ఎ.ఇ పై కూడా డబ్బు స్వాహా చేసినట్లుగా ఫిర్యాదు పెట్టారు. కానీ అక్కడ కమీషనర్, చెప్పిన వారిని భయపెట్ట సాగారు. ఒక పోలీసు కేసు పెట్టారు. ఇన్ని లక్షల రూపాయలు ఎ.ఇ గారు స్వాహా చేశారంటే ఆయనను ఏమీ చేయలేదు. ఇంకా ఆయనను డి.ఇ. గా ప్రమోట్ చేశారు. వెస్టు గోదావరిలోని నర్సాపురానికి ఆయనకు డి.ఇ. గా ప్రమోషన్ ఇచ్చారు. అదేమిటో మాకు అర్థం కావడం లేదు. ఇదెలా ఉందంటే తప్పుడు పని చేస్తే, అలాంటి వారికి పాత ప్రభుత్వంలో ప్రమోషన్స్ ఇచ్చారు. ఎప్పుడయితే మా కౌన్సిలర్స్ , మరియు వి.సి. వెళ్లి కంప్లెయింట్ రాసి ఇచ్చారో, అప్పుడు ఆ కాగితాలు తెచ్చిన వారిని చూస్తూ, సిడిఎస్ మీపై ఏదో ఒక విధంగా కేసు పెడతాం, కేసు పెడతాం అని జడిపించారు. ఈ రోజుకూ ఆ విధంగానే కేసు పెడతామంటూ జడిపిస్తున్నారు. అది ఆశ్చర్యకరమైన విషయమని మీ ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజే స్తున్నాను. నిందితులపై విజిలెన్స్ ఎంక్వైరీ పెట్టించాలని కోరుతున్నాను. అంతే కాదు ఈ రెండు మునిసిపాలిటీలలో జరిగిన అవకతవకలను పైకి తెచ్చి, పరారీలో ఉన్న ఎ.ఇ ని తీసుకు వచ్చి, అరెస్టు చేస్తారా? అతని నుండి డబ్బు వసూలు చేస్తారా? సి.డి.ఎస్.కు ఇస్తారా? ఎవరి చేత బిల్లులు కట్టిస్తారో, ఏమి చేస్తారో సరైన సమాధానం చెప్పవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగా రావు : అధ్యక్షా, మా వద్ద సమాచారం ఉంది. గౌరవ సభ్యులు చెప్పినటువంటి వివరాల ప్రకారం కరెక్టు కూడా కాకపోవచ్చు. ఏది ఏమైనా వారు చెప్పిన విషయాలన్నీ దృష్టిలో ఉంచుకుని ఈ విషయాలపై సమగ్రమైన విచారణ జరిపి, త్వరలోనే చర్య తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అయితే మా వద్ద ఉన్న సమాచారం పెద్దాపురం నియోజక వర్గ ఎన్.ఎస్.డి.పి. కింద చేపట్టి పూర్తి చేయబడిన పూర్తి పనుల వివరాల సమాచారం వారు మాకు ఇచ్చారు.
ఉ.11.10

దాని ప్రకారం సామర్లకోటలో 25 రోడ్లు పనులు, 4 డ్రైనేజి పనులు, 200 నీటి కుళాయిలు ఇవ్వడం జరిగింది.54 లక్షల 67 వేలు, 8 లక్షల 60 వేలు, 7 లక్షల 7 వేలు ఖర్చు చేయడం జరిగింది. పెద్దాపురం నియాజకవర్గంలో 16 రోడ్ల పనులు, 10 డ్రైన్సు పనులు, మొత్తం 26 పనులు తరువాత 350 నీటి కుళాయిలు మురికి వాడల్లో ఇవ్వడం జరిగింది. ఇవి అన్ని కూడా సమాచారం ప్రకారం గౌరవ సభ్యులు వాస్తవం కాదు ఏమి జరగలేదని చెబుతున్నారు. కనుక వెంటనే సమగ్రంగా విచారణ జరిపించి బాధ్యులైన వారి మీద చర్య తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ తోట గోపాలకృష్ణ:అధ్యక్షా, ఇవి అన్ని పాత పనులు,పాత పనులను కొత్త పనులు జరిగినట్లుగా నిరూపిస్తున్నారు. కాని కొత్త పనులు ఏమి చేయలేదు. ఇప్పటికే కమీషనర్ రెండు సార్లు ఎ.ఇ. గారికి నోటీసులు ఇచ్చారు. రెండు సార్లు నోటీసుకు సమాధానం ఎ.ఇ.గారు ఇవ్వలేదు. సిడిఎస్‌గారు కూడా సమాధానం ఇవ్వలేదు. ఈ రోజు ప్రభుత్వాన్ని కోరేది ఏమంటే ఎ.ఇ.గారు పరారిలో ఉన్నారు. పోలీసు రిపోర్టు ఇచ్చి ఎ.ఇ.ని అరెస్టు చేయించండి. సిడిఎస్‌గారు తిన్న డబ్బులు కూడా రాబట్టండి. విజిలెన్సు ఎంక్వైరి చేయించండి. గౌరవ ముఖ్యమంత్రిగారు నాకు ట్రాన్స్‌పరెంటు అడ్మినిస్ట్రేషన్ కావాలి, లంచగొండితనం ఉండకూడదు అంటున్నారు. లంచగొండి తనం ఉందని నేను నిరూపిస్తానని మీ ద్వారా తెలిచేస్తున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు కోరినట్లు వెంటనే ఎంక్వైరీ చేయించి సమగ్రంగా విచారణ జరిపించి కఠినమైన చర్యలు తీసుకుంటామని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## కర్నూలు జిల్లాలోని కుందూనదిపై చెక్ డ్యాములు లేదా మినీ రిజర్వాయర్ల నిర్మాణం

స్వల్పవ్యవధి ప్రశ్న నెం .220-ఎ(89-ఓ)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)– గౌరవనీయులైన చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

ఎ) కర్నూలు జిల్లాలోని కుందునది ప్రతి సంవత్సరం వేసవిలో ఎండిపోతూ, వర్షాకాలంలో పొంగి పొర్లుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?
బి) నదిని ఉపయోగించకోవడానికి మినీ రిజర్యాయర్లను, చెక్ డ్యామ్‌లను నిర్మించి, త్రాగునీటిని సాగు నీటిని సమకూర్చే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

**చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రి (డా.ఎ.చంద్రశేఖర్)ః**

ఎ) అవునండీ.
బి) సాగునీరు, త్రాగునీరు కోసం కుందు నదిపై మిని రిజర్వాయర్లను లేదా చెక్ డ్యాములను నిర్మించే ప్రతిపాదన లేవీ ఇప్పటివరకు లేవు.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, కర్నూలు జిల్లాలోని కుందునది ప్రతి సంవత్సరం వేసవిలో ఎండిపోయి వర్షాకాలంలో పొంగి పొర్లుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అవునండీ. సమాచారం ఇచ్చారు, థ్యాక్స్, కనీసం అక్కడ జరుగుతున్నటువంటి దానిని యదార్ధంగా ఆయన గ్రహించినందుకు నా ధన్యవాదాలు. రెండవ ప్రశ్నకు ప్రస్తుతానికి ప్రతిపాదనలు లేవు అన్నారు. ఈ నాటివరకు లేవు కాబట్టి క్వొశ్చన్ వేశాము. డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో మన ఆంధ్ర రాష్ట్రాన్ని రైతు రాజ్యంగా తీర్చిదిద్దాలని ఆంధ్రప్రదేశ్‌ను హరితాంధ్రప్రదేశ్‌గా చెప్పుకోవాలని అన్నారు. ఒక ప్రణాళిక రూపొందించి 46 వేల కోట్ల రూపాయలు వెచ్చించి 65 లక్షల ఎకరాలు అదనంగాసాగు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రణాళిక రూపొందిస్తే , ఇది అంతా కూడా ఆంధ్రరాష్ట్ర రైతాంగానికి ఇది రోజు చెప్పింది కాదు మనం ఎన్నికలకు పోయేముందే మనం వాగ్దానం చేశాము. అదే నమ్మకంతో మాకు రైతాంగం అధికారం కట్టబెట్టారు. కర్నూలు జిల్లాలో ప్రకృతిసిద్ధంగా ఏర్పడిన నది కుందు నది. ఈ నది కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు దగ్గర ప్రారంభమై కడప జిల్లాలో ఆదినిమ్మాయిపల్లి దగ్గర పెన్నాలో కలుస్తుంది. మొత్తం 176 కిలోమీటర్ల పరిధిలో ప్రవాహం 250 అడుగులు ఉంటుంది. ఉదృతంగా ప్రవాహం వచ్చినప్పుడు నాటి ప్రవాహం 20 అడుగుల లోతున ప్రవహిస్తుంది. ఈ కుందు నది నా నియోజకవర్గంలో 3 మండలాలలో 30 కిలోమీటర్లు పొడవున వ్యాపించి ఉన్నది. కుందునది ఉదృతంగా ప్రవహించినప్పుడు పరివాహకప్రాంతంలోని అంతా నీటి మునకలోపోయి రైతాంగానికి అపారమైన ఆర్ధిక నష్టం కల్గుచేయడమేకాకుండా నీరు ఆ ప్రాంతాలలో ఉన్న గ్రామాలలోకి ప్రవహించి ఆ నదియొక్క చుటుప్రక్క గ్రామాలన్ని కూడా నీటిలో మునిగి ఇళ్లు కూలిపోతున్నాయి. పశువులు చనిపోతున్నాయి. ఉదృతంగా ప్రవహించినది వేసవి కాలం వచ్చినప్పుడు పక్షులు త్రాగడానికి నీళ్లు ఉండవు. నేను హైస్కూల్లో చదువుకొనేటప్పుడు సోషల్ స్టడీస్ ఒక విషయాన్ని చదువుకున్నాను. బెంగాల్‌కు దుఃఖదాయకం దామోదర నది అని చెప్పారు. ఇది చాలా కాలం గడిచిపోయింది. ఇప్పుడు

దామోదరనది బెంగాల్‌కు దుఃఖదాయంగా ఉందో లేదో నాకు తెలియదు. కాని ప్రస్తుతం మాత్రం ఈయొక్క కుందు నది మాత్రం కోయలకుంట్ల నియోజకవర్గానికి దుఃఖదాయకంగానే వుంది. దయవుంచి దీనిని సమగ్రంగా సర్వే చేయించి అనువైన చోట్ల మాకు మిని రిజర్వాయర్సు కట్టించండి లేదా చెక్‌డ్యామ్‌లు కట్టించండి లాంగ్‌విడ్తు చెక్‌డ్యామ్ కట్టండి, దీని మూలంగా నా నియోజకవర్గంలో 30 గ్రామాలలో త్రాగే నీటి సమస్య తీరుతుంది. అదనంగా కొన్ని ఆయకట్టు భూములకు సాగు నీరు లభిస్తుంది. చుట్టుప్రక్కల ప్రాంతాలలో భూగర్భజల నీటిమట్టం కూడా పెరుగుతుంది. ఈ మిని రిజర్వాయర్ల కట్టడానికి నది పరివాహక ప్రాంతం ప్రక్కలో ఉన్న ఏరియా వున్నది. అది అంతా పోరంబాకు భూమి కాబట్టి without involving any land acquisition, we will take up the reservoir. ఈ మినీ రిజ్వాయర్‌కు ఒక్కొక దానికి 40,50 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని ఇంజనీర్లు చెప్పారు. 5,6 మిని రిజర్వాయర్లు కడితే 3కోట్ల రూపాయలు కంటే డబ్బు వృధా కాదు. కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి జలాశాయాలు నిర్మించుకుంటునప్పుడు మాకు సహజ వనరులు లభించేటప్పుడు 3 కోట్ల రూపాయలకు ఏ మాత్రం వెనకాడకుండా దయవుంచి 3,4 కోట్ల రూపాయలు ఖర్చు అయినప్పటికి 5,6, 10 మిని రిజర్వాయర్లు 4,5 కోట్ల రూపాయల కంటే ఎక్కువ ఖర్చు కాదు. ఇవి ఎప్పటి లోపల ప్రారంభిస్తారు? స్పెసిఫిక్ ఆన్సర్ మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.ఎ. చంద్రశేఖర్: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ కుందునదికి ఒక సమస్య వుంది. ఎండా కాలంలో పూర్తిగా ఎండిపోతుంది. వర్షా కాలంలో బాగా పొంగి పోతున్న పరిస్థితులు ఉన్నాయి. కాకపోతే సంవత్సరంలో 6 మాసలు నీరు వుంటుంది. వేసవి కాలం 4 మాసాలు మాత్రం ఒక్కచుక్క నీరు ఉండదు. వారు అన్నట్టు పక్షులకు కూడా నీరు రాని పరిస్థితి ఆ ప్రాంతంలో వుంది. దీంట్లో ఇన్‌వెస్టుగేషన్ చేయించవలసిన అవసరం వుంది. గతంలో ఎప్పుడు కూడా ఈ ప్రతిపాదన రాలేదు. రామకృష్ణారెడ్డిగారు చెప్పినట్లు ఇన్‌వెస్టుగేషన్ తన నియోజకవర్గంలో స్టార్ట్ చేస్తాము. అది వారి స్వార్ధం కూడా నేను చెప్పినట్లు కాపాడుతూ వారికి హామీ ఇస్తున్నాను. డిఫనెట్టుగా ఆయన ప్రాంతం నుంచే ఇన్‌వెస్టుగేషన్ స్టార్ట్ చేసి ఎక్కడెక్కడ అవసరం అవుతుందో అక్కడ ఒకవేళ ఫీజుబుల్టీ ఉంటే డిఫనెట్టుగా తీసుకుంటాము. అయితే దీంట్లో ఒకటి వుంది. దిగువున ఉన్న కడప జిల్లాలోని ఆయకట్టుదారుల నీటి హక్కులను పరిగణలోకి తీసుకొనే అవసరం వుంది. కాబట్టి అది దృష్టిలో పెట్టుకొని ఇన్‌వెస్టుగేషన్ చేయించి దానిని కూడా అవకాశం వుంటే వాటి అన్నిటిని కూడా టేకప్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

ఉ.11.20

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, నా ప్రశ్నలోనే ఒక మాట చెప్పారు. మా నియోజకవర్గం ఒక్కదాన్నే కాపాడండని నేను చెప్పలేదు. కడప మా ప్రక్క జిల్లా. సమగ్రంగా సర్వే జరిపించండి. ఆంధ్రరాష్ట్రంలో ఉన్నవి కడప, కర్నూలు రాష్ట్రాలు మాత్రమే కావు. ఆంధ్రరాష్ట్రంలోని ఏ ఒక్క రైతుకు కూడా హాని జరగకుండా చేయమని కోరుతున్నాను. కుందు నది 170 కిలోమీటర్ల పొడవు ఉంటే అందులో నా నియోజకవర్గంలోనే సుమారు 30 కిలోమీటర్లు ఉంది. వర్షాలు వచ్చినప్పుడు హౌసెస్ డ్యామేజ్ అవుతున్నాయి, పశువులు చనిపోతున్నాయి, పొలాలు కూడా మునకకు గురై కొన్ని కోట్ల రూపాయలు నష్టపోవటం జరుగుతోంది. ప్రక్క జిల్లా సాకు చూపించి ఊరుకోకుండా సమగ్ర సర్వే చేయించండి. ఎప్పుడు సర్వే చేయిస్తారు? ఎప్పుడు టేకప్ చేస్తారు?

శ్రీ ఎ. చంద్రశేఖర్: ఇమ్మీడియెట్‌గా ఇన్‌వెస్టిగేషన్‌కు ఆదేశాలు ఇచ్చి చేయిస్తాను. ఇది ఎస్.ఎన్.క్యు. అయినా సరే నేను యానిమల్స్ డేటా కూడా తెప్పించుకున్నాను. అక్కడ సర్‌ప్లస్ వాటర్ లేదు, డెఫిసిట్ వాటర్ ఉన్నది. అయినప్పటికీ ఆ నదిపైన ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ సర్వే చేయించి తీసుకోవటానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాను.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, మినిస్టర్‌గారు డెఫిసిట్ వాటర్ ఉందన్నారు. అంటే లో వాటర్ ఉందని చెప్పారు. కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి జలాశయాలు కట్టమని అడగటంలేదు. పెద్దపెద్ద జలాశయాలైన నాగార్జునసాగర్, శ్రీశైలం,

కె.సి. కెనాల్‌వంటి వాటి క్రిందే పంటలు పండించుకోలేకపోతున్నారు. ఫ్లడ్స్ వచ్చినప్పుడు ఆ కుందు నది ఉధృతంగా ప్రవహిస్తుంది. అక్కడ మిని రిజర్వాయర్స్ కట్టండి. ఉధృతంగా ప్రవహించే నీటిని రిజర్వాయర్స్‌లో నింపండి. అప్పుడు ఎండాకాలంలో త్రాగటానికి నీరు వస్తుంది. మిని రిజర్వాయర్స్ కట్టి ఉధృతంగా నీటి ప్రవాహం వచ్చినప్పుడు ఆ రిజర్వాయర్‌లను నింపమని అడిగాము. డెఫిసిట్ వాటర్ అంటే లో వాటర్ అనే అర్థం.

శ్రీ ఎ. చంద్రశేఖర్: డెఫిసిట్ వాటర్ అంటే లో వాటర్ కాదు. సంవత్సరంలో ఎంత వాటర్ వస్తుందనే దానికోసం గత 5 సంవత్సరాల డేటా తెప్పించాను. అక్కడ సర్‌ప్లస్ వాటర్ లేదు. అయినప్పటికీ టేకప్ చేస్తాము. అంతేకాకుండా వారి ప్రశ్నలోనే చాలా స్పష్టంగా చెప్పారు. వేరే రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా చేయాల్సిన అవసరం ఉంది. ప్రక్క జిల్లాలు, ఇంకా క్రింద ఉన్న రైతుల ప్రయోజనాలను కాపాడుతూ దీనిని టేకప్ చేయాల్సిన అవసరం ఉన్నది.

## దేవరకొండ నుండి హైదరాబాదు వెళ్లే రోడ్డుపై వంతెన నిర్మాణం

ప్రశ్న సంఖ్య.220-బి (85-క్యు)

సర్వశ్రీ ఆర్. రవీంద్రకుమార్, జి. దేముడు, పి. వెంకటరెడ్డి (మునుగోడు) - గౌరవనీయులైన పంచాయితీరాజ్ శాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) శేరిపల్లిద్వారా దేవరకొండ-హైదరాబాదు పి.డబ్ల్యు.డి. రోడ్డుపై వంతెన నిర్మాణాన్ని 6వ విడత జన్మభూమి కార్యక్రమంలో చేపట్టిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చినదా?
ఆ) అయితే, సదరు వంతెన నిర్మాణం పూర్తికాని విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, ఎప్పటిలోగా సదరు వంతెన నిర్మాణాన్ని పూర్తిచేస్తారు?

**పంచాయితీరాజ్‌శాఖామంత్రి (శ్రీ జె.సి. దివాకరరెడ్డి):**

అ) అవునండీ.
ఆ) అవునండీ.
ఇ) అవసరమైన మొత్తాన్ని కేటాయించిన తర్వాత ఆ విషయాన్ని నిర్ణయించడమవుతుంది.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్: అధ్యక్షా, ఇది మా సొంత ఊరికి సంబంధించిన సమస్య. 1998వ సంవత్సరం అక్టోబర్ 1వ తేదీన 6వ విడత జన్మభూమి కార్యక్రమం చేపట్టినప్పుడు అప్పటి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు దేవరకొండకు విచ్చేసిన సందర్భంగా శేరిపల్లి బ్రిడ్జికి శంఖుస్థాపన చేశారు. ఆ బ్రిడ్జికి రూ.35 లక్షలు కేటాయించటం జరిగింది. బ్రిడ్జి నిర్మాణపు పనులు ప్రారంభమయ్యాయి. ఆ తరువాత నిధులు లేవనే కారణంతో పిల్లర్స్ కంప్లీట్ అయి శ్లాబ్ లెవల్‌కి వచ్చిన ఆ బ్రిడ్జి నిర్మాణపు పనులను ఆపేశారు. 1998 నుండి ఇప్పటివరకు ఎన్నోసార్లు అక్కడి కలెక్టర్‌గారికి, ఎమ్.పి. గారికి, జిల్లాకు సంబంధించిన మంత్రివర్యులకు రిప్రజెంట్ చేసినా లాభం లేకుండాపోయింది. అప్పటినుండి ఇప్పటివరకు అది అంతే ఉన్నది. దేవరకొండ నుండి హైదరాబాదుకు వచ్చే లింకు రోడ్డు ఇది. ఆ మార్గమధ్యంలో 20, 30 గిరిజన తండాలు, 45 గ్రామ

పంచాయితీలు ఉన్నాయి. ఎస్టిమేట్ కాస్ట్ వేయించి ఇప్పటి ముఖ్యమంత్రిగారికి కూడా రిప్రజెంట్ చేశాము. ఫోటోలతో సహా ముఖ్యమంత్రిగారికి చూపించాము. రూ.20 లక్షలతో బ్రిడ్జి పూర్తవుతుంది. 1995లో నేను మొదటిసారిగా సర్పంచ్ అయ్యాను. రెండవసారి కూడా సర్పంచ్ అయి ఈనాడు ఎమ్.ఎల్.ఎ.గా ఈ సభకు వచ్చాను. అప్పట్లో ప్రారంభం అయిన ఈ బ్రిడ్జ్ ఈనాటి కూడా పూర్తికాలేదంటే ఒక్కసారి ఏమి జరుగుతుందో ఆలోచన చేయాలి. మా సొంత గ్రామం ఇదే. దేవరకొండనుండి మా ఊరికి వెళ్లాలంటే 8 కిలోమీటర్లు నడిచివెళ్లాలి. బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేస్తే ఇక్కడినుండి హైదరాబాద్‌కు రావటానికి 20 కిలోమీటర్లు తగ్గుతుంది. తద్వారా అక్కడ ఉన్న గ్రామాలకు, తండాలకు ఈ బ్రిడ్జిద్వారా రవాణా మార్గం కల్పించటానికి వీలవుతుంది. గత సంవత్సరంలో వాగు దాటుతు ఆ వాగులో పడి కొట్టుకుపోయి ఒక మహిళ చనిపోయింది. గౌరవ మంత్రిగారు తన సమాధానంలో ''అవసరమైన మొత్తాన్ని కేటాయించిన తర్వాత ఆ విషయాన్ని నిర్ణయించడమవుతుంది'' అని చెప్పారు. అది కాదు. ఈ బ్రిడ్జికి కావలసిన నిధులు ఎప్పుడు కేటాయిస్తారు, ఎప్పుడు పూర్తి చేస్తారు అనే విషయాలు సభాముఖంగా చెప్పాలి. రూ.20 లక్షలు ఇస్తే ఈ బ్రిడ్జికి స్లాబ్ పడుతుంది. ఆ రూ.20 లక్షలు ఎప్పుడు కేటాయిస్తారు, ఈ బ్రిడ్జిని ఎప్పుడు పూర్తిచేస్తారని అడుగుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, గత ప్రభుత్వ అనాలోచిత చర్యలకు ఈ బ్రిడ్జి ఒక తార్కాణం. డబ్బు ఉందా, లేదా; పనిచేయగలమా, లేదా అనేవి ఆలోచించకుండా జన్మభూమిలో ప్రతి గ్రామంనుండి అప్లికేషన్స్, విజ్ఞాపనపత్రాలు తీసుకుని డబ్బు శాంక్షన్ చేయకుండానే పునాదిరాళ్లు వేయటం, అవి సమాధిరాళ్లుగా మారటం మీకు తెలియనిది కాదు. 1998లో ఒక పునాదిరాయి, ఒక సమాధిరాయి వేశారనే మాట ఈ సందర్భంగా సభ్యులకు తెలియచేస్తున్నాను. ఆనాడు రూ.35 లక్షలతో అయిపోతుందని అనుకున్నారు. ప్రజలనుండి కంట్రిబ్యూషన్స్ కూడా తీసుకున్నారు. అయినప్పటికీ పూర్తి చేయలేకపోయారు. ఇది పూర్తి చేయవలసిన బాధ్యత అప్పటి ప్రభుత్వంపైన ఉన్నది. అది పూర్తిచేయనందున ఆ బాధ్యత మాపైన పడింది. గౌరవసభ్యులు కోరినట్లుగా రూ.20 లక్షలు అతి త్వరలోనే ఇచ్చి రాబోయే 6 నెలల్లో ఇది కంప్లీట్ చేస్తామని సభాముఖంగా తెలియచేస్తున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్: అధ్యక్షా, ఆరు మాసాలలో పూర్తిచేస్తామని ప్రకటించినందుకు గౌరవ మంత్రివర్యులకు ధన్యవాదాలు. ఎటువంటి పరిస్థితుల్లో దీనిని మరచిపోకుండా పూర్తిచేయాలని కోరుతున్నాను. అంతేకాకుండా పూర్తిచేసిన ఈ బ్రిడ్జిని తమరి చేతుల మీదుగానే ప్రారంభించాలని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

## సభా సమక్షములో ఉంచిన పత్రము

MR.SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

"A copy of each of the Annual Reports of Central Power Distribution Company of Andhra Pradesh Limited for the years 2001-2002 and 2002-2003, in compliance with Sections 617,. 619-B of the Companies Act, 1956"

## 2004-2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . **XL** (40) – ప్రభుత్వరంగ సంస్థలు
అభ్యర్థన నెం . **XXXIX** (39) – ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్స్
అభ్యర్థన నెం . **XXXVII** (37) – పర్యాటన, కళలు, సంస్కృతి
అభ్యర్థన నెం . **XXXVI** (36) – పరిశ్రమల, వాణిజ్యం
అభ్యర్థన నెం . **XXVI** (26) – మత సంబంధ ధర్మాదాయాల నిర్వహణ

అభ్యర్థన నెం . **XXIX** (29) - అడవులు, శాస్త్ర, సాంకేతి పర్యావరణం
అభ్యర్థన నెం . **XX** (20) - కార్మిక, ఉపాధి కల్పన

(ప్రతిపాదించబడినవి)

SRI B.SATYANARAYANA: Mr. Speaker, Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 30,64,64,000/- under Demand No. XL (40) - Public Enterprises"

"That the Government be granted a sum not exceeding Rs. 82,50,40,000/- under Demand No. XXXIX (39) - Information Technology and Communications"

SRI KANNA LAXMINARAYANA: Mr. Speaker, Sir, on behalf of the Minister for Tourism, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 84,64,14,000/- under Demand No. XXXVII (37) - tourism, Art and Culture"

SRI B. SATYANARAYANA: Mr. Speaker, Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 253,85,60,000/- under Demand No. XXXVI (36) - Industries and Commerce"

SRI M.SATYANARAYANA: Mr. Speaker, Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 18,74,70,000/- under Demand No.XXVI (26) - Administration of Religious Endowments".

SRI S. VIJAYARAMA RAJU: Mr. Speaker, Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 429,73,99,000/- under Demand No. XXIX (29) - Forests, Science, Technology and Environment"

SRI G. VINOD: Mr. Speaker, Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 129,98,76,000/- under Demand No. XX (20) - Labour and Employment"

MR.SPEAKER: The Demands are moved.

ఉ.11.30

MR.SPEAKER: Cut Motion Nos.335 to 414 are deemed to have been moved.
Now, tea break for ten minutes.

(Then the House adjourned at 11.32 a.m. for a tea break.)

**(సభ తిరిగి మధ్యాహ్నం 12.15 గంటలకు సమావేశమైనది)**
**(అధ్యక్ష స్థానంలో శ్రీ సి. నర్సిరెడ్డి ఉన్నారు.)**

***********

ఛైర్మన్ ః ఇపుడు 304 తీసుకుందాం .

శ్రీ పాటూరి రామయ్య ః అధ్యక్షా, ఇప్పుడు నాన్ అఫీషియల్ బిజినెస్ వుంది. మేము ఆల్‌రెడీ ఇనీషియేట్ చేశాం, ఎవరైనా మాట్లాడే వాళ్లుంటే మాట్లాడతారు, లేదంటే గవర్నమెంటు ఆన్సర్ చేస్తే మాకు అభ్యంతరం లేదు. మా టైము మాకు ఇవ్వండి, 304 తీసుకుంటే అది జరగని పని .

ఛైర్మన్ ః మీకు సమాధానం చెప్పడానికి మంత్రులు లేరు. అంతవరకు 304 తీసుకుందాం .

శ్రీ పాటూరి రామయ్య ః మేము వద్దనలేదు. ముందు మా బిజినెస్ కానీయండి, మా టైము కూడా ఎక్స్‌ప్లాయిట్ చేస్తే ఎలా?

ఛైర్మన్ ః ఏదో ఒక బిజినెస్ నడవాలి కదా హౌస్‌లో . మంత్రులు వచ్చిన తర్వాత మీ బిజినెస్ టేకప్ చేద్దాం . అంత వ రకు 304 నడిపిద్దాం .

శ్రీ పాటూరి రామయ్య ః అధ్యక్షా, ఈ వారం పోతే ఇక ఈ సెషన్‌లో నాన్ అఫీషియల్ బిజినెస్ లేదు. ఈ టైము పోతే ఇక మాకు అవకాశం రాదు. నాన్ అఫీషియల్ బిజినెస్‌కు మీరు ప్రాముఖ్యత ఇస్తున్నారు, ఇచ్చారు కూడా . మీరు మా రెస్క్యూకు రావాలి. ప్రజల మనోభావాలను బట్టి, ప్రజల కోర్కెలను బట్టి కొన్ని విషయాలను తీర్మానాల రూపంలో ప్రభుత్వం ముందుకు తీసు కొస్తున్నాం, అందుకు తమరి సహాయం అవసరం .

ఛైర్మన్ ః ఇప్పుడు 304 నడిపిద్దాం, మీ బిజినెస్ నడవాలంటే మంత్రులుండాలి. వాళ్లు వచ్చి రిప్లై ఇవ్వాలి కదా.

శ్రీ పాటూరి రామయ్య ః మేము ఉపన్యాసాలు చేస్తామని చెప్పడం లేదు. మేము చెప్పేది చెబుతాం . దాని మీద గవ ర్నమెంటు స్పందించి చెప్పమనండి, స్పందించకపోతే ఆ మాట చెప్పమనండి.

ఛైర్మన్ ః 304 తర్వాత మీ బిజినెస్ టేకప్ చేద్దాం .

శ్రీ పాటూరి రామయ్య ః అధ్యక్షా, నిజానికి 11 గంటలకు నాన్ అఫీషియల్ బిజినెస్ స్టార్ట్ చేయాలి. ఒక గంట సమయం ఇవ్వాలి. కాని పోయిన సారి గంట ఇవ్వలేదు, కేవలం 20 నిముషాలు మాత్రమే ఇచ్చారు. పద్ధతి ప్రకారం నడవాలి కదా . మనం రూల్స్ వ్రాసుకున్నాం, ఆ రూల్స్‌లో కూడా వుంది.

ఛైర్మన్ ః స్పీకర్‌గారు వచ్చిన తర్వాత మాట్లాడుదాం, ముంధు 304 టేకప్ చేద్దాం .

శ్రీ పాటూరి రామయ్య ః అధ్యక్షా, 304 టేకప్ చేసిన తర్వాత నాన్ అఫీషియ్ బిజినెస్‌కు సమాధానం చెప్పడానికి టైము ఉంటుందా? అది గంటన్నర పడుతుంది, మంత్రిగారు ఇక ఎప్పుడు సమాధానం చెబుతారు? మేము ఎప్పుడు క్లారిఫికేషన్స్ అడుగుతాం? రెండు కోట్ల జనాభాకు సంబంధించిన భూసమస్య సార్ ఇది. విస్తృతమైన సమస్య, ముఖ్యమైన సమస్య . ఈ బేసిక్ ఇష్యూను ప్రభుత్వం ముందుకు తీసుకరావడానికి సమయం లేదంటే ఎలా?

ఛైర్మన్ ః మీరు అడుగుతున్నది న్యాయంగా వుంది. మీ తీర్మానాన్ని పరిశీలించి తప్పకుండా సమాధానం చెప్పాలి, ముందు ఒక 304 టేకప్ చేద్దాం, తర్వాత మీ తీర్మానం కన్సిడర్ చేయడం జరుగుతుంది.

శ్రీ వై. రామకృష్ణుడు ః అధ్యక్షా, నేను సొల్యూషన్ చెబుతున్నాను . ఇంతకు ముందు గౌరవ సభ్యులు మాట్లాడారు, ఇంకా ఎవరైతే మాట్లాడలేదో వాళ్లంతా మాట్లాడుతారు. తర్వాత మంత్రిగారు తన సమాధానంలో యస్ ఆర్ నో చెబితే చాలు, ఆ తర్వాత 304 తీసుకోండి.

ఛైర్మన్ ః వారు మాట్లాడినపుడు నేనున్నాను . మినిష్టర్‌గారు సమాధానం చెప్పాలని, కాదనడం లేదు.

శ్రీ పాటూరి రామయ్య ః అధ్యక్షా, నేను చర్చను ప్రారంభించాను, ఇంకా మాట్లాడవలసిన వాళ్లు చాలా మంది వున్నారు. అధ్యక్షా, మాకు మైకు ఇవ్వండి . తమకు విన్నవించడానికి కూడా మాకు మైకు ఇవ్వరా? పోయిన సారి తమరు సమయం ఇస్తే నేను చర్చను ప్రారంభించాను. దీనిపై ఇంకా చాలా మంది ఉత్సాహంతో మాట్లాడవలసిన వారున్నారు. సమస్యపై స్పందించి ఈ శాసనసభలో దాన్ని చర్చించవలసిన అవసరం వుంది. కాబట్టి మాట్లాడే వాళ్లకు అవకాశం ఇవ్వండి. తర్వాత మంత్రిగారు సమాధానం చెబుతారు, ఇది సాంప్రదాయం, జరగవలసిన పని కూడా అదే . అలా కాకుండా 304 టేకప్ చేస్తామంటే ఎలా? ప్రైవేటు మెంబర్స్ బిజినెస్‌కు అవకాశం ఇవ్వకపోతే ఎలా?

ఛైర్మన్ ః మీకు న్యాయం చేయకూడదనే కోరిక నాకు లేదు.

ఉ.12.20

శ్రీ పాటూరి రామయ్య ః తమరికి లేదు. కాని మనకున్నటువంటి పరిస్థితి అది. ప్రభుత్వ స్పందన ఏమిటో కనీసం మంత్రిగారి చేత ఆన్సర్ చేయించండి. మేమింకా ఏమి మాట్లాడం .

ఛైర్మన్ ః నా పరిధిలో ఉన్నంతవరకు మాట్లాడగలను, అంతకు మించి ఏమీ చేయలేను. సరే, రామయ్యగారూ గవ ర్నమెంటు సిద్ధంగా వుంది మీకు రిప్లై ఇవ్వడానికి .

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు రామయ్యగారు నాన్ అఫీషియల్ రెజల్యూషన్ మీద మాట్లాడిన విష యాలన్నింటినీ కూడా అసాంతం నేను విన్నాను. వారు చాలా అనుభవం గల శాసనసభ్యులు . పేద ప్రజల సమస్యల పట్ల అవ గాహన కలిగి, జాప్యం జరుగుతున్న సమస్యలను మరింత తొందరగా పరిష్కరించమని, అమలు చేస్తున్నటువంటి కార్యక్ర మాలు చిత్తశుద్ధితో అమలు జరగడం లేదనే ఆవేదన వారు వ్యక్తం చేశారు. నేను వారి అభిప్రాయంతో కొంత వరకు ఏకీభవిస్తూనే వారు చెప్పినటువంటి మాటల్లో , వాటి చేసిన సూచనలలో చాలా వరకు క్రింది స్థాయిలో వుండే అధికారుల నిర్లక్ష్యం వల్ల గాని, బాధ్యతారహితంగా వుండే కొంతమంది వ్యక్తుల వల్ల గాని ఇబ్బందులు ఎదురవుతున్న మాట నేను అంగీకరిస్తున్నాను.

అధ్యక్షా, వారు కొన్ని విషయాల గురించి స్పెసిఫిక్‌గా ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రంలో చాలా ప్రాంతాలలో పట్టాలు ఇచ్చారు గాని ఫిజికల్‌గా భూమి ఇవ్వలేదు అనే మాట చెప్పారు. నిజమే, నేను దీన్ని అంగీకరిస్తున్నాను. కాని భారీ ఎత్తున ఇలాంటివి ఉన్నాయంటే నేను అంగీకరించను . కొన్ని ప్రాంతాలలో క్రింది స్థాయిలో వుండే అధికారులు ఈవిధంగా నిర్లక్ష్యం చేస్తున్న విషయం మా దృష్టికి వచ్చింది. మేము కూడా దీని మీద సంబంధిత జిల్లా అధికారులందరికీ ఆదేశాలు ఇవ్వాలనే ఆలోచన చేస్తున్నాం . కొన్ని ప్రాంతాలలో భూమి అప్పజెప్పడంలో కొన్ని న్యాయపరమైన ఇబ్బందులున్నాయి. రెండు పార్టీల మధ్య వున్న యాజమాన్య హక్కు వివాదం లేదా ఇతరత్రా డిస్ప్యూట్స్ ఉన్న సందర్భాలలో అప్పజెప్పనటువంటి సంఖ్య భారీగా వుందని మాదృ ష్టికి వచ్చింది. ఈ వివాదాలను వెంటనే పరిష్కారం చేసి సభ్యులు సూచించిన physical possession ఇవ్వాలనే వారి ఆవేదనకు అనుగుణంగా సంబంధిత అధికారులందరినీ ఆదేశించడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రికార్డులలో నమోదు చేయడం లేదనే మాటను చెప్పారు. మిగులు భూములు, బంజరు భూములు ఇలాంటివి నమోదు చేయాలన్నపుడు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది . దీనికి సంబంధించి క్రింది స్థాయిలో ఉండే అధికార యంత్రాంగం కొంత డిస్టర్బ్ అయి క్రింది స్థాయిలో, గ్రాస్ రూట్ లెవెల్‌లో రెవెన్యూ అధికారి ఎవరు ఈ బాధ్యతలు చూస్తారో ఆ అధికారికి సరైన అవగాహన లేనటువంటి పరిస్థితి ఇక్కడ నెలకొని వుంది. ఈ రికార్డులు మెయిన్‌టెయిన్ చేయడంలో కొంత ఇబ్బంది పడు తున్న మాట వాస్తవం . ఎక్కడికక్కడ గ్రామాలలో జరుగుతున్న ఈ ట్రాన్‌జాక్షన్స్, భూములకు సంబంధించి వున్న రకర కాల వివరాలు నమోదు చేసే ప్రక్రియ అంతా సవ్యంగా, సత్వరంగా జరగడం లేదనే విషయాన్ని నేను అంగీకరిస్తున్నాను. దాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది, దీని మీద ప్రభుత్వం సమగ్రమైన నిర్ణయం తీసుకుంటుంది. గ్రామీణ ప్రాంతాలలో, క్రింది స్థాయి అధికారులు పని చేసే వ్యవస్థ గురించి రకరకాల సూచనలు వివిధ వర్గాల నుంచి, అధికారుల నుంచి కూడా వస్తున్నాయి. వీట న్నింటినీ పరిశీలించి సరైన నిర్ణయాలు తీసుకుని దాన్ని సరిదిద్దే కార్యక్రమాలు జరుగుతాయి. టైటిల్ డీడ్, పాసుపుస్తకాలు ఇవ్వ నందున కొంత మంది రైతాంగానికి అప్పు పుట్టే పరిస్థితి లేదు, ఇబ్బందులు పడుతున్నారనే మాట చెప్పారు. టైటిల్ డీడ్స్, పాసు పుస్తకాలు చాలా వరకు ఇవ్వడం జరిగింది. అక్కడక్కడ ఇవ్వని పరిస్థితి ఉన్నా మొన్న పరిశీలించినపుడు ఆ సంఖ్య చాలా పరిమి తంగా కనిపిస్తోంది . టైటిల్ డీడ్ ఇచ్చి, తగు శ్రద్ధ తీసుకుని వివాదాలను పరిష్కారం చేయడానికి కలెక్టర్లందరికీ తగు సూచ నలు ఇవ్వడం జరుగుతుంది.

అదే విధంగా చాలా ముఖ్యమైన 1/70 గిరిజన యాక్టు క్రింద వున్న గిరిజన భూములు అన్యాక్రాంతం అయిపోతున్నా యనే మాట వారు చెప్పారు. ఈ వివాదాలు రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలో వున్నాయి. ఇది చాలా పవర్‌ఫుల్ యాక్ట్, యాక్ట్‌లో ఎక్కడా కూడా లోపం లేదు. కొంతమంది ధనవంతులు, అర్హత లేని వారు కొన్ని చోట్ల స్వాధీనం చేసుకుని సాగు చేస్తున్నారు. కేసులు కూడా కనిపిస్తున్నాయి, దీనికి సంబంధించి పకడ్బందీగా ఎక్సర్‌సైజ్ చేయవలసిన అవసరం వుంది. ప్రభుత్వం దగ్గర వున్న సమాచారం ప్రకారం ఇప్పటివరకు కనుగొన్న మొత్తం కేసుల సంఖ్య 71196 . ఇలాంటి కేసుల కింద భూమి విస్తీర్ణం తీసుకుంటే 2,71,794 ఎకరాలు కనిపిస్తోంది. ఇప్పటి వరకు 165 కేసులను పరిష్కరించడం జరిగింది. పరిష్కరించినటువంటి కేసుల వల్ల విడుదల అయిన భూమి సుమారు,2,59,021 ఎకరాలుంది. అలాగే 27421 కేసుల్లో గిరిజనుల భూమిని అప్పజెప్పడం జరిగింది, ఆ భూమి విస్తీర్ణం 1,08,173 ఎకరాలుంది. ఇంకా పరిష్కారం కాని కేసులు చాలా వున్నాయి. ఈ యాక్ట్ క్రింద సరైన ఎక్సర్‌సైజ్ జరిగే ప్రక్రియ త్వరితగతిన చేయడానికి ఆదేశించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

దేవాలయ భూముల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వాలనే సూచన గౌరవ సభ్యులు చేశారు . ఈ సూచన సరైనటువంటిదే. అయితే వివిధ సామాజిక వర్గాలకు, పేద లకు సంబంధించి దేవాలయ భూములను చాలా వరకు తీసుకుంటున్నాం . టెంపుల్ యాజమా న్యంతో, అధికారులతో నెగోషియేషన్స్ జరుపుతున్నాం . దీనికి ప్రాధాన్యత ఇచ్చి ఈ భూములు తీసుకుని పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. ఏ ఏ ప్రాంతాలలో ఇలాంటి దేవాలయ భూమి అందుబాటులో వుందో అదంతా తీసు కోమని ఆదేశించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

ఉ.12.30

పేదలకు పట్టాలిచ్చే కార్యక్రమంలో ఈ ప్రభుత్వం ముందు వుంటుంది. ఇళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తూ వుంటుంది. చాలావరకు ఆ లక్ష్యాలు నెరవేర్చుకోడానికి ఇట్లాంటి భూములకు డబ్బులు చెల్లించవలసి వుంది. అవసరమయితే ప్రభుత్వ భూమిని ఆ దేవాలయాలకు జమ చేసి భూములను తీసుకోవడం జరుగుతుంది. వీలైనంత త్వరలో ఈ ప్రక్రియకు ప్రభుత్వం పూనుకుంటుందని మనవి చేస్తున్నాను. దేవాలయాల భూములను లీజుకు ఇమ్మని చెప్పేదానికి అవి ధనికుల దగ్గర వున్నవనే మాట చెప్పారు. ఇది చాలా కాలంగా కొనసాగుతుంది. దీనికి సంబంధించి కొంత సమాచారం తీసుకుంటాము. అనర్హులైన వారు, చట్టాలకు వ్యతిరేకంగా వున్న వారి దగ్గర భూమి వుంటే, అటువంటి భూములను వాపసు తీసుకొమ్మని ఆదేశించడానికి అవకాశం వుంటుంది. నిబంధనలకు అనుగుణంగా వున్న వాటిని తీసుకునే అవకాశం లేదు. ఇటువంటి సందర్భాలలో నిర్ణయాన్ని శాసనసభ ద్వారా చట్ట రూపంలో తీసుకొనిరావాలి తప్ప నేరుగా తీసుకొనేటటువంటి అవకాశం వుండదు. దీనికి కొన్ని పద్ధతులు వున్నాయి. ఎండోమెంట్స్ డిపార్టుమెంట్ దీనికి కొన్ని పద్ధతులను అనుసరిస్తుంది. లీజు కలెక్ట్ చేయడంలో, వారికి అప్పజెప్పడంలో నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా వుంటే వాటిని తీసుకొని ఇచ్చేటప్పుడు బీదలకు ఇచ్చే ప్రక్రియలో ప్రభుత్వం ప్రాధాన్యత చూపుతుంది.

భారత రాజ్యాంగములోని 323–బి అధికరణం ప్రకారం భూ తగాదాలను పరిష్కరించడానికి ట్రిబ్యునల్ ఏర్పాటు చేసుకున్నట్లయితే త్వరగా పరిష్కరించడానికి అవకాశం వుంటుంది. సీలింగ్ భూములలో ఈ వివాదాలు ఎప్పటి నుండో వున్నాయి. ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసినట్లయితే ఇట్లాంటివన్నీ వేగంగా పరిష్కారమవుతాయని చెబుతున్నారు. పరిష్కారం చేసుకోవడంలో ఇలాంటి ప్రొవిజన్ వుంది. 323–బి అధికరణం ప్రకారం శాసనసభకు ఇటువంటి అధికారం వుంది. నేను దీనిని కాదనలేదు. చాలా వరకు ఈ ప్రక్రియ పూర్తయినది. మిగులు భూముల వివరాలు కొంతమేరకు నా దగ్గర వున్నాయి. వున్నటువంటి భూమిని చూస్తే ఇట్లాంటి నిర్ణయం అవసరమా? మరొక ట్రిబ్యునల్ పెట్టి ఇదంతా చేయడం అవసరమా? ఈ నిర్ణయం అవసరమా? హైకోర్టులోనే దీనిని ప్రత్యేకంగా పరిష్కరించే ప్రక్రియ ప్రారంభించారని అన్నారు. ఇదంతా పరిశీలన చేస్తామని, దీనికి వేరే ట్రిబ్యునల్ అవసరమని భావించినట్లయితే మరొకసారి పరిశీలన చేస్తాము. సభ్యులు సూచించినట్లుగా దానిని పరిశీలించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. వెంటనే ఏర్పాటు చేస్తామని నేను చెప్పలేను గాని ఇటువంటి కేసులను

హైకోర్టులో ప్రత్యేకంగా తీసుకొని త్వరితగతిన పరిష్కరించే ప్రక్రియ మొదలైనదని నాకు సమాచారం వుంది. దీనిని గూర్చి తెలుసుకుంటాను. త్వరితగతిన పరిష్కారం కాని పరిస్థితి వుంటే మనకున్న ప్రొవిజన్ ప్రకారం ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

భూసంబంధ లబ్దిదారులకు ఫలవంతమైన రక్షణ కల్పించాలంటే అక్కడ శాంతిభద్రతలు అవసరమవుతాయనే మాట చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో మనం తీసుకువచ్చిన A.P. Assigned Lands Prohibition of transfer Act చాలా పకడ్బందీగా వున్న యాక్ట్. దీని వలననే మన రాష్ట్రంలో ఎన్నో దశాబ్దాలుగా మనం ఇచ్చినటువంటి భూమి రక్షించబడింది. బీదల దగ్గర భూమి వుందంటే కేవలం ఈ యాక్ట్ తీసుకురావడం వలననే ఆ విధంగా జరిగిందని సభ్యులకు మనవి చేస్తున్నాను. జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో వున్న అధికారులు నిర్లక్ష్యం వహించినప్పుడు, ఈ యాక్ట్ పరిధిలో దీనిని అతిక్రమించినటువంటి ట్రాన్సాక్షన్స్ కొన్నిచోట్ల జరుగుతున్నాయి. జరిగినప్పటికీ కూడా ఈ సభలో వున్న సభ్యులు స్పెసిఫిక్ ఉదాహరణలు తీసుకొని వచ్చినప్పుడు సంబంధిత అధికారులను ఆదేశించడం జరుగుతుంది. ఆ భూములను మనం వాపసు తీసుకొని, ఆ విధంగా తీసుకున్నవారిని, తీసుకోవడంలో అడ్డగించిన వారిని సరైన శిక్ష విధించడానికి కూడా దీనిలో ప్రొవిజన్ వుంది. ఇటువంటి ట్రాన్సాక్షన్స్ చేసిన వారికి రెండు వేలు పెనాల్టీ వేయడం లేక ఇట్లాంటి ట్రాన్సాక్షన్స్‌ను అడ్డుకున్నవారికి ఐదు వేల జరిమానా, ఆరు మాసాల జైలు శిక్ష వేసే ప్రొవిజన్ దీనిలో వుంది. నిజానికి ఈ చట్టం ఆంధ్రప్రదేశ్‌లో వున్న బీదలకు, బడుగు వర్గాలకు చాలా ఉపయోగపడిందని మనవి చేస్తున్నాను. ఆ రోజున రామయ్య గారు చెప్పిన మాట నేను స్పెసిఫిక్‌గా విన్నాను. ఈ రాష్ట్రంలోను, దేశంలోను తీసుకువచ్చినటువంటి చట్టాలు బీదలకు అవసరమైనటువంటివి తీసుకువచ్చారు. కాని ఆ చట్టాల వలన వారికి ఏమీ ప్రయోజనం లేదని చెప్పారు. దాని వలన మనం అనుకున్న లక్ష్యాలకు చేరుకోలేదని చెప్పారు. దానితో నేను అంగీకరించడం లేదని మనవి చేస్తున్నాను.

ఈ చట్టాలను తీసుకువచ్చి అమలుచేసినటువంటి వ్యక్తులకు చిత్తశుద్ధి లేనప్పుడు కొన్ని ప్రాంతాలలో ఇబ్బందులు జరిగితే జరిగి వుండవచ్చు కాని ఎక్కడా ఈ చట్టాల వలన ప్రయోజనం లేదు అనే మాటతో నేను అంగీకరించడం లేదు. చాలా కుటుంబాలు దీని వలన ప్రయోజనం పొందాయి. చాలా కుటుంబాల వారు వారి ఆర్థిక శక్తిని పెంచుకోవడం జరిగింది. సమాజంలో అభివృద్ధి చెందిన ఇతర వర్గాల పక్కన నిలబడడానికి అవకాశం దొరికింది. వారితో గౌరవంగా అన్ని సదుపాయాలు పొందడానికి అవకాశముంది. ఇవన్నీ కేవలం మన చట్ట సభలలో తీసుకువచ్చిన చట్టాల ద్వారానే సాధ్యమవుతుందని గౌరవసభ్యులకు నేను చెప్పనక్కర లేదు. అయినప్పటికీ ఆ అభిప్రాయంతో నేను అంగీకరించడం లేదు. ఈ చట్టాలు అమలు చేసేటప్పుడు చిత్తశుద్ధి కొరవడిన కొంతమంది అధికారుల పొరపాట్ల వలన ఈ చట్టాల వలన, నిబంధనల వలన చేకూరవలసిన ప్రయోజనం చేకూరలేదు అనే దానితో నేను అంగీకరించగలను, కాని పూర్తిగా ప్రయోజనం లేదు, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుందనే మాటతో నేను ఏ మాత్రం అంగీకరించడం లేదని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను.

A.P. Assigned Lands Prohibition of Transfer Actను పకడ్బందీగా ఈసారి అమలుచేయడం జరుగుతుంది. గత తొమ్మిది మాసాలుగా నేను అబ్జర్వ్ చేసినప్పుడు ఒకటి, రెండు జిల్లాలలో వుండే రెవిన్యూ యాక్టివిటీస్‌ను రివ్యూ చేసినప్పుడు నేను గమనించాను. ల్యాండ్ సీలింగ్ కింద ఎక్సెస్ ఉన్న భూమిని పంపిణీ చేసే కార్యక్రమానికి గత తొమ్మిది మాసాల నుండి శ్రీకారం చుట్టలేదు. ప్రయారిటీ లేని యాక్టివిటీ క్రింద గతంలో వారు విడిచిపెట్టారు. నేను అది చూశాను. అది ఈసారి సంబంధిత కలెక్టర్లకు చెప్పడం జరిగింది. ఎక్కడెక్కడ మిగులు భూములు సరెండర్ చేశారో, సరెండర్ చేసిన భూమిని భూస్వామి నుండి వాపసు తీసుకొని పంపిణీ చేయడానికి, తీసుకున్న వెంటనే ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను అనుసరించి పంపిణీ చెయ్యాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ ప్రక్రియలో ఈ ఐదు సంవత్సరాలలో మిగులు భూమి అయ్యి, వివాదాలలో లేక అందుబాటులో వుండే భూమిని పంపిణీ చేయించే కార్యక్రమం త్వరితగతిన చేస్తామని వారికి నేను మనవిచేస్తున్నాను.

అలాగే సీలింగ్ యాక్ట్  లూప్ హోల్స్ వలన రావలసినంత భూమి మనకు రాలేదనే మాట చెప్పారు.  ఇది చాలా కాలంగా వున్న సమస్య.  పేదలకు పంపిణీ చెయ్యడానికి మనం ఎక్స్‌పెక్ట్ చేసినంత భూమి రాలేదనే ఆవేదన , ఆనాటినుండి ఆ చట్టం ద్వారా ప్రయోజనం పొందుదామని చూసిన వారిలో కొంత నిరుత్సాహం కలిగింది. కాబట్టి దీనికి సవరణ తీసుకొనిరమ్మన్నారు. ఇది పరిశీలించవలసి వుంది.  దీనిమీద  సుప్రీం కోర్టులో ఒక సివిల్ అప్పీలు  వేశారు.  దాని మీద  1346/76 తో 1982లో ఒక ఉత్తర్వు ఇచ్చారు. ల్యాండ్ సీలింగ్ చట్టములోని లూప్ హోల్స్‌ను సరిచేయడానికి ఇది అవసరమవుతుందని చెప్పారు. దీనిని డీటైల్డ్‌గా స్టడీ చేయడం జరుగుతుంది. ఏ మేరకు అది సాధ్యమవుతుందో అనే దాని గురించి ఆలోచన చేసిన తరువాత ప్రభుత్వం దాని పట్ల సరిగా స్పందిస్తుందని నేను మనవి చేస్తున్నాను. సీలింగ్‌ను రీక్లాసిఫై చేయవలసిన అవసరముంది. కొన్ని ప్రాంతాలలో మెట్ట భూమి మాగాణి క్రింద మారింది. దీనిని తప్పనిసరిగా చేస్తాము. సంబంధిత అధికారులను  ఆదేశించడం జరుగుతుంది. ఇటువంటి ప్రాంతాలలో ఎక్కడైతే మెట్ట భూమి సాగులోకి రావడం వలన మాగాణిగా మారిందో దానిని రీక్లాసిఫై చేసే కార్యక్రమం కూడా త్వరితగతిన చేస్తామని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. హైకోర్టులోను, సుప్రీం కోర్టులోను చాలా సంవత్సరాల నుండి కేసులు  వున్నాయని అన్నారు. హైకోర్టులోను, సుప్రీం కోర్టులోను వున్న కేసులను తీసుకుంటే సుమారు 1163 కేసులు హైకోర్టులో దీనికి సంబంధించి పెండింగ్‌లో వున్నాయి. దాని క్రింద వున్న భూమి తీసుకుంటే 43,629 ఎకరాలు మాత్రమే వుంది. సుప్రీం కోర్టులో 389 కేసులు పెండింగ్‌లో వున్నాయి. అక్కడ 14,113 ఎకరాల 50 సెంట్ల భూమి వివాదం పెండింగ్‌లో వుంది. అందుకోసం  దీనిమీద సరైన చర్యలు తీసుకునే ఆలోచన చేస్తామని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గురించి సభ్యులకు తెలియపరచేదేమిటంటే ఇది బీదలు, బడుగువర్గాల కోసం పనిచేసే ప్రభుత్వం. ఈ దేశంలో ఇప్పటివరకు వున్న చట్టాలు ఏమైనా వున్నాయంటే అవి కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన చట్టాలే. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన చట్టాల వలననే అనేకమైన సామాజిక వర్గాలు గౌరవంగా ఈ దేశంలోను, రాష్ట్రంలోను బ్రతకగలుగుతున్నాయనే విషయాన్ని మీకు చెప్పనక్కరలేదనే మాటతో నేను అంగీకరిస్తాను. తీసుకువచ్చిన చట్టాలు అమలుచేసేటప్పుడు ప్రభుత్వంలోని అధికారులు కొన్ని చోట్ల కొరవడ్డారనే మాట అంగీకరించగలను. అది సరిదిద్దడానికి ఇప్పుడు, ఈనాడు ప్రభుత్వం సరిగా స్పందించే ప్రయత్నం చేస్తుందని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. త్వరలో అన్నిటినీ పూర్తి చేయడానికి ప్రభుత్వం పనిచేస్తుందని మనవిచేస్తూ, వారి సూచనలను, ఆలోచనలను కొన్నిటిని ఉపసంహరించుకోమని కోరుకుంటూ తదుపరి బిజినెస్‌కి వెళ్లడానికి అవకాశం ఇవ్వాలని మనవిచేస్తూ, తీర్మానం విత్‌డ్రా చేసుకొమ్మని కోరుతున్నాను.

శ్రీ పాటూరి రామయ్య :  గౌరవ రెవిన్యూ మంత్రిగారు బాగానే స్పందించి అన్ని విషయాల గురించి చెప్పారు. చాలా సంతోషం. కాని చట్టాల వలన ప్రయోజనం లేదని నేను అన్నట్లు వారు అభిప్రాయపడినట్లు వున్నారు. చట్టాల వలన ప్రయోజనం లేదని నేను అనలేదు.  ఈ చట్టాలన్నీ ఎవరో దయతల్చి అంతకు ముందు ప్రభుత్వాలు ఇచ్చినవి కాదు.  దానికి ఒక ప్రజాతంత్ర ఉద్యమ చరిత్ర వుంది. లాఠీ ఛార్జ్ చేశారు, జైలులో పెట్టారు, పోలీసులు కాల్పులు జరిపారు.  చాలా మంది నేలకొరిగిపొయ్యారు. వీటన్నిటి ఫలితంగానే ఆ రోజులలో తప్పనిసరై  ఆనాటి ప్రభుత్వాలు కొన్ని చట్టాలు తెచ్చాయి.

మ.12.40

వీటి ఫలితంగా ఆ రోజులలో తపపనిసరై  ఆనాటి ప్రభుత్వాలు కొన్ని చట్టాలు తెచ్చాయి. దానిని గమనించాలని  మంత్రి గారికి చెబుతున్నాను.  చట్టాలు వస్తే తీసుకుంటాము, అవి అమలుజరిపితే ప్రయోజనం ఉంటుంది. కాని అమలుజరపడం లేదు అందువల్ల ప్రయోజనం జరగడం లేదనేది మంత్రి గారి దృష్టికి తెచ్చాను.  మంత్రి గారు దీనిని అవగాహన చేసుకోవాలి.  రెండవది, పోయిన సారి నేను రెండు సూచనలు చేసాను. ఇది చాలా పెద్ద సమస్య,  విస్తారమైన సమస్య,  మౌలికమైన సమస్య. ఇప్పటికే

ప్రభుత్వం చాలా చేసామని చెబుతుంది. ప్రయోజనం జరగడం లేదని మేము చెబుతున్నాము. వీటిని గమనించాలంటే, ప్రభుత్వం పరిశోధన చెయ్యాలంటే ఇంతకు ముందు నేను ఒక కమీషన్ వెయ్యమని చెప్పాను. ఆ కమీషన్ జోలికి కూడా ఇప్పుడు నేను వెళ్లడం లేదు. మీ అధికారులనే, క్రింది స్థాయిలో ఉన్నటువంటి అధికారులనే ఇంకా కమిట్‌మెంట్ ఉంటే రిటైర్డ్ అయిన ఐ.ఎ.ఎస్ అధికారులను ఎవరినైనా వెయ్యండి. ఎన్నో లక్షల మందికి భూములను ఇచ్చామని అంటున్నారు. అధికారులని నియమిస్తే, భూముల సంగతి ఏమిటి, ఇంక ఎంత భూమి పంచడానికి ఉందనే విషయాలను వారు విచారిస్తారు. దాని ప్రకారంగా మీరు యాక్ట్ చెయ్యవచ్చు. నిజంగా, ఈ భూమిని పేదలకు పంచాలనే కమిట్‌మెంట్ ఉన్నట్లయితే ఆ వివరాలను సేకరించాలి, అవి సేకరించాలంటే మీరు క్రింది స్థాయి అధికారులతో ఒక కమిటీని వెయ్యండి. ఆ విధంగా చేస్తే, మాకు అభ్యంతరం ఉండదు. ఆ ప్రతిపాదనకు మంత్రి గారు ఏమంటారో చెప్పవలసిన అవసరం ఉంది. ఈ భూమి సమస్య వ్యవహారాన్ని చూడడానికి ఒక ప్రత్యేకమైన భూ సంభంధాల మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేయవలసిన అవసరం ఉంది. ఆ డిపార్ట్‌మెంట్, ఈ డిపార్ట్‌మెంట్, ఆర్.డి.ఒలు అంటే జరిగే పని కాదు. అందువల్లే ఈ పరిస్థితి వస్తుంది. కేవలం రెవెన్యూ మంత్రి గారితో సాధ్యం అయ్యేది కాదు. అందు వల్ల ఈ శాఖను ఏర్పాటు చెయ్యవలసిన అవసరం ఉంది. అంతేకాకుండా, ఉన్నతాధికారులతో ఒక కమిటీని వెయ్యమనండి. ఆ విధంగా పూర్తిగా సమాచారం వారికి వస్తుంది. తదనుగుణంగా మీరు యాక్ట్ చెయ్యవచ్చు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేయమని సూచించారు. మంత్రిత్వశాఖలు సంఖ్య ఎక్కువగా ఉన్నాయి వాటిని నిరోధించాలని ఇప్పటికే కేంద్రప్రభుత్వం ఒక చట్టం తీసుకొచ్చింది. ఇది సాధ్యం కాదు. కాని, తప్పకుండా, వారు చెప్పిన అంశాలను త్వరితగతిన పరిష్కరించడానికి ఈ ప్రభుత్వం ఫర్‌గా ఉందని, ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. సీనియర్ అధికారులతో ఈ విషయాలను పరిష్కరించి ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి ఆలోచిస్తారా, లేదా అనే మాట అన్నారు, నేను ఇప్పుడే వారికి మాట ఇవ్వను కాని దీని మీద తీవ్రంగా ప్రభుత్వం స్పందిస్తుందని సంబంధిత అధికారులతో డీటెయిల్డ్‌గా డిస్కస్ చేసిన తరువాత సరైన నిర్ణయం తీసుకుంటామని మనవి చేస్తున్నాను. ఇందులో భయపడవలసిన పని లేదు. ప్రస్తుతానికి ఈ ఆలోచనను విరమించుకుని ఈ రిసొల్యూషన్‌ని ఉపసంహరించుకోవాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పాటూరు రామయ్య: అధ్యక్షా, 92 శాససనసభ్యులతో వారి సంతకాలతో కూడిన ఒక మెమోరాండంని ముఖ్యమంత్రి గారికి చెబుతూ భూసమస్యలను వెంటనే పరిష్కరించాలని చెప్పాము. మంత్రి గారు వారితో కూడా సంప్రదించి ముఖ్యమంత్రి గారు, రెవెన్యూ మంత్రి గారు, ఆలోచన చేసి వెంటనే ఆ కమిటీని వేయాలని మేము అభిప్రాయపడుతున్నాం. దానికి సంబంధించిన వాళ్లందరితో చర్చలు పెడితే బాగుంటుంది. ఆ అభిప్రాయానికి సానుకూలంగా వ్యవహరిస్తే బాగుంటుంది. చాలా విషయాలు ఈ సభలో చర్చించాలంటే సాధ్యం కాదు. కనుక తెలిసిన పార్టీలతో కాని ఈ విషయంలో ఇంట్రస్ట్ ఉన్న వాళ్లతో చర్చించి భూమి పంపిణీని సత్వరమే చేయవలసిన అవసరం ఉంది. దీనికి చాలావరకు మంత్రి గారు స్పందించారు. నేను వారి దృష్టికి తెచ్చేదేమిటంటే, శాసనసభలో మీరు స్పందించవచ్చు, మేము చెప్పవచ్చు కాని అధికారులు స్పందించాలి కదా! కలెక్టర్స్ మొదలుకొని క్రింది స్థాయి వాళ్లు స్పందించాలి కదా! కొన్ని సంధర్భాలలో పేదలలో పేదలకే తగాదాలు తెచ్చి సమస్యను ఉధృతం చేయడానికి కొంతమంది అధికారులు ప్రయత్నిస్తున్నారు. అటువంటి వారిపై చర్యలు ఎట్లా తీసుకుంటారు, ఏ విధంగా తీసుకుంటారు? ఇవన్నీ గమనించి వాళ్లకు తీవ్రమైన హెచ్చరికలు చేసి ఈ భూసమస్యని ప్రయారిటీ సమస్యగా చూడలేకపోయినట్లయితే చాలా చిక్కులు వస్తాయి. పేద ప్రజలు భూమి దాహతంతో ఉన్నారు. వాళ్ల సమస్యను పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. సమస్యల మీద స్పందిస్తారనే నమ్మకంతో దీనిని విస్మరించుకుంటున్నాము.

**అనధికార తీర్మానము తిరస్కరిచబడినది**

Sir, I beg to move:

"That leave be granted to withdraw the following non-official resolution:

This House recommends to the Government to distribute banjar lands, unused tank bed lands, inam lands, endowment lands, canal porambokes, village common lands, podu lands, degraded forest lands, ceiling lands etc., to the landless poor instead of allotting them to contract and corporate farming companies to provide livelihood security. This House further recommends to the Government to form committees at village level with officials and non-officials to identify and distribute land to the eligible beneficiaries through gramsabhas within 6 months. This House also recommends to the Government to constitute Special Courts for speedy disposal of the pending land ceiling cases in a time bound manner."

CHAIRMAN: Motion moved. The question is:

"That leave be granted to withdraw the following non-official resolution:

This House recommends to the Government to distribute banjar lands, unused tank bed lands, inam lands, endowment lands, canal porambokes, village common lands, podu lands, degraded forest lands, ceiling lands etc., to the landless poor instead of allotting them to contract and corporate farming companies to provide livelihood security. This House further recommends to the Government to form committees at village level with officials and non-officials to identify and distribute land to the eligible beneficiaries through gramsabhas within 6 months. This House also recommends to the Government to constitute Special Courts for speedy disposal of the pending land ceiling cases in a time bound manner."

(Pause)

The motion was adopted and the resolution was withdrawn.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## ప్రభుత్వ సర్వీసులో పనిచేయుచున్న తాత్కాలిక మరియు కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరణ చేయుట గురించి

శ్రీ ఎం.ఎ.గఫూర్: అధ్యక్షా, నేను మాట్లాడబోయే విషయం చాలా ముఖ్యమైన విషయం అయినందున ఈ విషయాన్ని 304 ద్వారా మాట్లాడాలని చాలా కాలంగా ఎదురుచూస్తున్నాం. గవర్నమెంట్ ఎంతో క్యాజువల్‌గా ఉంది. మేము ఎంతో ఆందోళనతో ఈ ప్రశ్న వేస్తే, ఎంత ఉదాసీనంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందనేది ఈ ఆన్సర్‌ని బట్టి చూస్తే అర్థం అవుతుంది. ఈ ఆన్సర్‌లో ప్రభుత్వానికుండే హక్కుల గురించి చెప్పుకున్నారు. గవర్నమెంట్‌కి హక్కు ఉందా, లేదా అని మేము అనడం లేదు. మాకు ఆ విషయం పై ఏ అభిప్రాయం లేదు. కాంట్రాక్ట్ బేసిస్ మీద ఎంప్లాయిమెంట్ ఇచ్చే హక్కు మాకు ఉందని అంటున్నారు. ఎంప్లాయ్‌మెంట్ ఎంత మందికిచ్చారంటే 21 వేల 7 వందల 80 మందిని మాత్రమే కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పెట్టుకున్నారు. ఇందులో 30.9.2004 కల్లా 7876 మంది మల్టీ పర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌కి కాంట్రాక్ట్ పీరియడ్ అయిపోతుంది కాబట్టి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌ని 1394కి కుదించడం జరుగుతుందని ఈ సమాధానంలో ఉంది. ఒక సీరియస్ అంశం ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వం దానిని మానవత్వంతో, కరుణతో స్పందిస్తుందనుకుంటే ఆ విధంగా లేదు. దీనికి మంచి ఆన్సర్ వస్తుందనుకుంటే, కొండ నాలుకకి మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లుగా ఎం.పి.డి.ఒలని తొలగిస్తుందని ఆన్సర్ ఇస్తే, ప్రభుత్వానికి

ఏ విధంగా గౌరవం ఉంటుందని అడుగుతున్నాను. అదే విధంగా 21 వేల 780 అనే నెంబర్ ఏదైతే ఉందో, ఆ నెంబర్ అవాస్తవమని చెబుతున్నాను. అది సత్యదూరమైనది. ప్రభుత్వానికి ఆన్సర్ ఇచ్చినటువంటి మినిస్టర్ ఏ డిపార్ట్‌మెంట్ గురించి పరిశీలించి ఇచ్చారో తెలియదు. ముఖ్యమంత్రి గారిని మేము అడిగాము, ముఖ్యమంత్రి గారి క్రిందే అన్ని డిపార్ట్‌మెంట్స్ ఉంటాయి కాబట్టి అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో కన్సాలిడేటెడ్ ఫిగర్స్ ఇవ్వలేదు. ఏదో ఒక డిపార్ట్‌మెంట్‌లో ఉన్న ఉద్యోగుల సంఖ్యను పట్టుకొచ్చి చూపిస్తున్నారు. గవర్నమెంట్‌కి తెలియకపోతే తెలుసుకోవాలనే ఆలోచన ఉండాలి. నా దగ్గర నెంబర్ కరెక్ట్‌గా ఉంది, లక్షల సంఖ్యలో వారు ఉన్నారు. 21,780 కాదు, లక్షల సంఖ్యలో ఉన్నారు. ప్రైమరీ, సెకండరీ ఎడ్యుకేషన్‌లో 65 వేల మంది దాకా ఈ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసే ఉద్యోగులున్నారు. దీంట్లో విద్యా వాలంటీర్లు, స్పెషల్ విద్యా వాలంటీర్లు, అనియత విద్యా బోధకులు, నిరంతర విద్యా ప్రచారకులు ఉన్నారు. ఒకేషనల్ టీచర్లు 20 సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ బేసిస్‌లో పనిచేస్తున్నారు. వాళ్లు రాబట్టి 20 సంవత్సరాలు అయ్యింది. ఈ సంవత్సరం కూడా రెస్టోర్ చెయ్యలేదు. స్కూళ్లలోని పిల్లలకు ఒకేషనల్ ట్రెయినింగ్ ఇచ్చే టీచర్లు లేరు. వీళ్లందరినీ కంటిన్యూ చేస్తారో, లేదో తేల్చలేని పరిస్థితి ఉంది. ప్రైమరీ అండ్ సెకండరీ ఎడ్యుకేషన్‌లో 65 వేల మంది ఉన్నారు. హయ్యర్ ఎడ్యుకేషన్‌లో కాంట్రాక్ట్ లెక్చరర్స్, ఒకేషనల్ లెక్చరర్స్ ఉన్నారు. ఒక హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో 12,500 మంది ఉన్నారు. వాళ్లకు మంచిరోజులొస్తాయని ఏదో ఒక రోజున వాళ్ల ఉద్యోగాలు రెగ్యులరైజ్ అవుతాయని జీతాలు ఇవ్వకపోయినా ఎంతో ఆశతో బ్రతుకుతున్నారు. చాలా మంది ఒకేషనల్ లెక్చరర్స్‌కి 36 నెలల నుండి జీతాలు లేవు.

**మ. 12.50**

ప్రభుత్వం స్పందించాలి. 36 నెలలుగా వొకేషనల్ లెక్చరర్స్‌కి జీతాలు లేవు. అధ్యక్షా, నేను అడిగే వాటికి ఎవరు ఆన్సర్ చెబుతారు?రోశయ్య గారు, విద్యాశాఖ మంత్రిగారు స్పందిస్తే మంచిది.

36 నెలలుగా జీతాలు లేవంటే, మనిషి ఎట్లా బ్రతుకుతాడు? ఆలోచన ఉందా, లేదా? వారి భార్యాపిల్లలను ఎట్లా పోషించుకుంటారు? ఎందుకు పని చేస్తున్నారని అంటారు. గత్యంతరం లేదు. నిరుద్యోగం బాగా తీవ్రతగా ఉంది. నిరుద్యోగులుగా లేకుండా ఉండడానికి, ఏదో ఒకటి, ఏదో ఒక రోజు వస్తుందనే భావనతో చేస్తున్నారు. మానవత్వంతో ప్రభుత్వం వారికి న్యాయం చెయ్యాలి. ఏదో ఒకటి, రెండు నెలలు అటూ, ఇటూ అంటే సరిపోతుంది కానీ 36 నెలలుగా వొకేషనల్ లెక్చరర్స్‌కు జీతాలు లేవు. సెంట్రల్ గవర్నమెంట్ నుంచి వచ్చే గ్రాంటు గవర్నమెంట్ కలుపుకుంటోంది. రు. 53 కోట్లు వస్తే, వారికి అయ్యేది రు. 9 కోట్లు. అయినా ఇవ్వరు. మీరంటే మీరని కాదు గవర్నమెంట్ గురించి చెబుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చి రెండు నెలలే అయి ఉండవచ్చును. 36 నెలలుగా కాంట్రాక్ట్ ఎంప్లాయిమెంట్ సిస్టమ్ ప్రపంచ బ్యాంకు ముద్దు బిడ్డలాగా ఉంది. ప్రపంచ బ్యాంకు గోరు ముద్దలు తినిపిస్తే తిని బ్రతుకుతూ, వారందరికీ ఆ పద్ధతిలో కాంట్రాక్ట్ ఎంప్లాయిమెంట్‌ను పెంచి పోషించి, వారి రక్తం పీల్చి పిప్పి చేశారు. వెట్టి చాకిరీ చేయించారు. ఈ రోజు అవతలకి నెట్టారు. నేను ప్రభుత్వాన్ని కోరేది, వారు చేసిన తప్పులు, ఈ ప్రభుత్వం చెయ్యకూడదని. వారు తప్పులు చేశారు. వారికి పనిష్మెంట్ వచ్చింది. అటువంటి తప్పులు చెయ్యకూడదంటే, కాంట్రాక్ట్ ఎంప్లాయిమెంట్ విషయం గురించి సీరియెస్‌గా పట్టించుకోవాలి. ఏ డిపార్ట్‌మెంట్‌లో ఎంత మంది ఉన్నారు? ఒక్క టెక్నికల్ ఎడ్యుకేషన్‌లోనే 2,500 మంది ఉన్నారు. సెకెండరీ అండ్ ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో 65 వేల మంది, హయ్యర్ ఎడ్యుకషన్‌లో 12,000 మంది, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో 10 వేల మంది ఉన్నారు. ఎం.పి.ఇ.వొలు సుమారుగా 8 వేల మంది ఉన్నారు. సెప్టెంబరుతో వారికి కాంట్రాక్ట్ పీరియడ్ ముగుస్తుందని అంటున్నారు. ప్రభుత్వం 2 1వేల మంది మాత్రమే ఉన్నారని చెబుతోంది. చాలా మంది వీరిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి, డిస్ట్రిక్ట్ లెవెల్‌లో సెలెక్షన్ కమిటీలో హాజరయి, మెరిట్ స్టూడెంట్స్‌గా పాస్ అయిన వారిని ఎం.పి.ఇ.వొలుగా అప్పాయింట్ చేశారు. వారి భవిష్యత్తు గాలిలో ఉంది. అగమ్య గోచరంగా ఉంది. ఏం జరుగుతుందో అనే భయాందోళనలతో ఉన్నారు. మెడికల్ అండ్ హెల్త్ శాఖలో 20 వేల మంది, పేరా మెడికల్ సిబ్బంది 10 వేల మందికి పైగా కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ఉన్నారు. వారికి నాలుగయిదు నెలలుగా జీతాలు లేవు. చాలా హాస్పటల్స్‌లోవారి పని తీసుకోకపోతే నడవదు. ప్రపంచ బ్యాంకు ఇచ్చిన డబ్బుతో మంచి బిల్డింగ్స్ కట్టారు. కానీ పని చేసే మనుషులే లేరు. కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌ను పెట్టారు. వారికి జీతాలు

ఇవ్వరు. చాలా చోట్ల అయిదారు సంవత్సరాల నుంచీ జీతాలు లేవు. టి.ఎ లు లేవు. అయినా పని చేస్తూనే ఉన్నారు. గత్యంతరం లేక చేస్తున్నారు. నిరుద్యోగ సమస్య అంతగా ఉంది కనుక చేస్తున్నారు. పేరా మెడికల్‌లో 10 వేల మంది ఉన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్స్ ఉన్నారు. హాస్పటల్ డెవలప్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేస్తే, దాదాపు 5 వేల మందిని అప్పాయింట్ చేశారు. ఈ యూజర్ ఛార్జెస్ తీసేసిన తరువాత ఈ ఉద్యోగులు గందరగోళంలో ఉన్నారు. హాస్పటల్ డెవలప్‌మెంట్ కమిటీకి బాధ్యత లేదు. అక్కడ గల సూపరింటెండెంట్ వచ్చే డబ్బు వస్తే, ఇచ్చేవారము రాలేదు కనుక తొలగిస్తున్నాము అని అంటారు. ఆ రకంగా చేస్తే ఎక్యూట్ మెడికల్ కేర్ మూత పడుతుంది. చాలా చోట్ల సి.టి స్కాన్‌లు పెట్టారు. అవి మూత పడతాయి. మెడికల్ అండ్ హెల్త్‌లో 20 వేల మంది ఉన్నారు. ''వెలుగు'' క్రింద 25 వేల మంది కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ పని చేస్తున్నారు. మిగతా వారికి వెలుగేమో కానీ వీరి జీవితాలు చీకటిమయంగా ఉన్నాయి. వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్‌లో కాంట్రాక్ట్ విధానంలో సి.పి.వొలు, ఎ.సి.పి.వొలు, సూపర్‌వైజర్స్ ఉన్నారు. 3 వేల మంది వరకూ ఉన్నారు. పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో పంచాయతీ సెక్రెటరీస్ ఉన్నారు. పంచాయత్ సెక్రెటరీస్‌కు మెడికల్ ఇన్‌వేలిడేషన్ మీద రిటైర్ అయితే, వారి పిల్లలకు కాంట్రాక్ట్ బేసిస్‌లో ఉద్యోగాలు ఇచ్చారు. వారిదొక కేటగిరీ ఉంది. నామినేటెడ్ పంచాయతీ సెక్రెటరీస్‌ది మరొక కేటగిరీ. జిల్లాలో విలేజ్‌కి ఒక పంచాయతీ సెక్రెటరీ కావాలని కాంట్రాక్ట్ బేసిస్‌లో పి.జి చేసిన వారిని తీసుకున్నారు. రు. 2 వేలు ఇస్తే పని చేస్తున్నారు. రేపు ఫ్యూచర్ ఉంటుందనే ఉద్దేశంతో పి. జి చేసిన వారు రు. 2 వేలకు పని చేస్తున్నారు. వారి పని గందరగోళంగా ఉంది. విశాఖపట్నంలో ఉమాదేవి అనే పంచాయతీ సెక్రెటరీని తొలగిస్తే, '' నా కుటుంబాన్ని ఎట్లా పోషించుకోవాలి'' అని విషం త్రాగి చనిపోయింది. రైతుల ఆత్మహత్యల గురించి మనం మాట్లాడుకుంటున్నాము. కానీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌ను నిర్లక్ష్యం చేస్తే,సామూహిక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుంది. దయచేసి గమనించండి. ఈ సీరియెస్ సిట్యుయేషన్ గమనించండి.

(బెల్)

చైర్మన్ః గం. 1.30 కు సభ ముగుస్తుంది. ఒక్కరే మాట్లాడతారా?

శ్రీ ఎం.ఎ. గఫూర్ః 1.30 కి క్లోజ్ చేస్తారా? ఎప్పుడు క్లోజ్ చేస్తారు అని కాదు. నేను చెప్పేది లక్షలాది మంది మనోవేదన.

ఛైర్మన్ః మీరు మాట్లాడితే నాకు అభ్యంతరం లేదు. టైం కూడా దృష్టిలో పెట్టుకుని చెబుతున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్ః డిపార్ట్‌మెంట్స్‌వి చూడాలా, వద్దా? కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ 21 వేలన్నారు.

ఛైర్మన్ః తప్పకుండా చెప్పండి. సమయంలో పూర్తి చెయ్యండి అని నా రిక్వెస్ట్.

శ్రీ ఎం.ఎ. గఫూర్ః ప్రయత్నిస్తాను. మునిసిపల్, పంచాయతీరాజ్ ఉద్యోగాలలో 35 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులున్నారు. వారికి మినిమం వేజెస్ కూడా ఇవ్వడం లేదు. టెండర్స్ పిలుస్తున్నారు. ఇప్పుడు మునిసిపల్ మంత్రిగారు లేరు. ఆయన అంటారు, ప్రైవేటు వ్యక్తులతో చేయిస్తే తక్కువ ఖర్చవుతుందంటారు. అంటే వారి ఉద్దేశం కనీస వేతనాలు కూడా ఇవ్వరా? లేబర్ డిపార్ట్‌మెంట్ ఉంది. మంత్రిగారు ప్రస్తుతం లేరు. లేబర్ డిపార్ట్‌మెంట్‌లో మినిమం వేజెస్ ఇంప్లిమెంట్ చెయ్యాలి. ఎవరి వద్ద? గవర్నమెంట్ వద్ద? గవర్నమెంట్ ఏం చేస్తోంది? తక్కువ రేటు కోట్ చేసిన వారు టెండర్ వేస్తే వారికి ఇస్తారు? తక్కువ వేసిన వారు మినిమం వేజెస్ ఇవ్వరు. అడిగితే పని ఉండదు. కాంట్రాక్ట్ ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుకుంటున్నారు. ఆ విధంగా మునిసిపల్, పంచాయతీరాజ్‌లలో అన్యాయం జరుగుతోంది. అదే విధంగా సోషల్ వెల్ఫేర్‌లో ప్రిన్సిపాల్స్ ఉన్నారు. 64 మంది ప్రిన్సిపాల్స్ ఉన్నారు. వీరు కూడా కాంట్రాక్ట్ బేసిస్‌లో తీసుకోవడం అంటే ఏం స్టాండర్డ్ ఉంటుంది? పత్రికలలో వచ్చింది. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో 30 వేల మంది కాంట్రాక్ట్ బేసిస్‌లో ఉన్నారు. లైన్‌మెన్‌లు, సబ్‌స్టేషన్ ఆపరేటర్స్ మొదలైన వారంతా కాంట్రాక్ట్

ఉద్యోగులే. ట్రైబల్ వెల్ఫేర్‌లో 2 వేల మంది ఉన్నారు. దినసరి వేతనం మీద మరొక 60 వేల మంది ఉన్నారు. లక్షలాది మంది వివిధ శాఖలలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా ఉంటున్నప్పుడు, గవర్నమెంట్ సీరియస్‌గా లేదు. గవర్నమెంట్ ఈ కాంట్రాక్ట్ ఉద్యోగాల మీద ఆలోచించడం లేదు. కాబట్టే ఈ ఆన్సర్ ఇట్లా వస్తోంది. ఆలోచించండి. ఏ ఏ డిపార్ట్‌మెంట్స్‌లో కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ఎంత మంది ఉన్నారనే రెవ్యూ చెయ్యాల్సిన అవసరం ఉంది. వీరంతా క్రొత్తగా వచ్చిన వారు కాదు. చాలా సంవత్సరాల నుంచీ పని చేస్తున్నారు. ఆశ పడి చేస్తున్నారు. వారికి మినిమం వేజెస్ లేవు. అయినా పని చేస్తున్నారు. రెగ్యులర్ ఖాళీలు ఉన్నాయి. ఎన్నికలకు ముందు పత్రికలలో ప్రముఖంగా వచ్చింది. ఏ ఏ డిపార్ట్‌మెంట్స్‌లో ఎన్ని ఖాళీలు వచ్చాయనేది వచ్చింది. తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉండగా వారు ఖాళీలు లేవుంటే, జి.వొ 94 జారీ చేస్తే, దానికి వ్యతిరేకంగా పెద్దయెత్తున ఆందోళన జరిగిన సందర్భంగా పత్రికలలో వ్రాశారు. 1 లక్ష 54 వేల 282 ఖాళీలు ఆ నాటికి ఉన్నాయి. అంటే ప్రభుత్వోద్యోగాలలో రెండు లక్షల మంది వరకూ అబ్‌జార్బ్ అయ్యే అవకాశముంది. పైగా మళ్లీ వచ్చాయని వచ్చింది. అంత పెద్ద సంఖ్యలో కాంట్రాక్ట్ ఉద్యోగాలలో పని చేస్తున్నారు. దానిపై ప్రభుత్వ వైఖరి ఏమిటి? ఈ ఉద్యోగస్థులను ఆ ఖాళీలలో భర్తీ చెయ్యడానికి ప్రభుత్వం ఏం ఆలోచిస్తోంది? వారితో మనకు అవసరం ఉంది. ప్రభుత్వం కూడా చాలా స్పష్టంగా చెప్పింది. గవర్నమెంట్‌కు చెబుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ నాడు ప్రతిపక్ష నాయకులుగా ఉన్నారు. ఎంప్లాయిస్ మీద అనేక లెటర్స్ వ్రాశారు. ఆ కాపీస్ నా వద్దకు వచ్చాయి. ప్రతిపక్ష నాయకులుగా ఉండి, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ బాధలు పరిష్కారం చేసే అవసరాన్ని గురించి ఆ రోజున వ్రాసిన ఉత్తరాలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టోలో మొత్తం ఉద్యోగస్థుల సమస్యలు పరిష్కారం చేస్తామని చాలా స్పష్టంగా చెప్పింది. ఇది వారి యొక్క ఎలక్షన్ మేనిఫెస్టో. ( ఎలక్షన్ మేనిఫెస్టో పత్రాన్ని సభలో ప్రదర్శించారు.) చాలా స్పష్టంగా చెప్పారు. టైం లేదని అంటున్నారు కనుక వివరాలకు పోను. ఈ విధంగా అనేక సమస్యల మీద ఎలక్షన్ మేనిఫెస్టోలో వ్రాశారు. రాజశేఖర రెడ్డిగారి లెటర్స్ చాలా ఉన్నాయి. ఈ రోజు గల పరిస్థితులలో కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగిస్తే, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పంచాయతీరాజ్ మంత్రిగారు స్వయంగా స్పందించారు.

మ 1.00

ఈ కుటుంబంలో వారికి ఉద్యోగం ఇస్తామని చెప్పారు. ఈ రకమైన పరిస్థితుల్లో నేను మనవి చేసేది వీరందరూ కూడా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారే. వీరికి వేరే ఉపాధి అవకాశాలు లేవు. మీ దగ్గర పని చేస్తున్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ వస్తే రెగ్యులరైజ్ అవుతాము అన్న ఆశతో వోట్లు వేశారు. తెలుగు దేశం పార్టీ వారు బాధ పడవచ్చు కాని టిడిపి కూలిపోవాలని లక్షలాది మంది కార్యకర్తలుగా పని చేశారు. టిడిపి ఉంటే మాకు భవిష్యత్తు లేదు, ప్రపంచ బ్యాంకు ఏది చెబితే అది చేస్తారు, కంట్రాక్టు ఎంప్లాయిస్ జీవితాలు నాశనం చేస్తారు అని 3 లక్షల మంది కార్యకర్తలుగా పని చేశారు. అందుకే మీరు అధికారంలోకి వచ్చారు. వారిని కాపాడడానికి ఒక నిర్ణయం తీసుకోండి. థరోగా ఎక్జామిన్ చేయండి. ఎన్ని ఖాళీలు ఉన్నాయో లిస్ట్ తయారు చేయండి. ఒక పొరపాటు దృక్పథం ఉంది. ఎంప్లాయిస్‌ను పెంచుకుంటూ పోతే రెవిన్యూ ఎక్స్‌పెండిచర్ పెరుగుతుంది అనో లేదా నాన్ ప్రొడక్ట్ ఎక్స్‌పెండిచర్ అవుతుందనో అంటున్నారు. మానవ సంపద అధికంగా ఉండే మన రాష్ట్రంలో, మన దేశంలో మనుషులకు సంబంధించిన సంక్షేమం గురించి ఆలోచించకపోతే ఎట్లా సంక్షేమ రాజ్యం వస్తుంది? కాబట్టి ఖాళీలు ఉన్న ఉద్యోగాలను ముందు భర్తీ చేయండి. ఇంకా రెగ్యులర్ ఖాళీలు ఉంటే వాటినీ భర్తీ చేయండి. ఎక్సెస్ ఉంటే రెగ్యులర్ ఎంప్లాయ్‌మెంట్ కాకపోతే వారికి అందరికీ జీతాలు పెంచండి. ఈ రోజు ఉన్న ధరలకు అనుగుణంగా వారికి బ్రతకడానికి అవసరమైన పద్ధతిలో చేయండి. రెగ్యులర్ పేమెంట్ వచ్చే పద్ధతి చేయండి. వొకేషనల్ లెక్చరర్స్‌కు, టీచర్లకు జీతాలు ఇవ్వడం లేదు. బకాయి ఉంది. రెగ్యులరైజ్ చేయకపోయినా వారికి రెగ్యులర్‌గా జీతాలు ఇవ్వండి.

(బెల్)

కన్‌క్లూడ్ చేస్తున్నాను. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయండి. ఖాళీలు ఎన్ని ఉన్నాయో నోటిఫై చేయండి. ఆన్సర్‌లో చాలా అన్యాయమైన పద్ధతి ఉంది. ఈ ఆన్సర్‌లో వారు చెబుతున్న దానిని బట్టి వారిని డిస్‌కంటిన్యూ చేసే ప్రమాదం కనపడుతున్నది. వీరికి ప్రిఫరెన్షియల్ రైట్ లేదు అంటున్నారు. అంటే మీకు అటువంటి ఆలోచనలు ఉన్నాయా? వీరిని అందరినీ రిట్రెంచ్ చేసి రిక్రూట్‌మెంట్‌కు పోతారా? మంత్రులు వినడం లేదు అరణ్య రోదనే అని పక్క నుంచి కిషన్‌రెడ్డి గారు అంటున్నారు. వారు వినకపోయినా మనకు చెప్పవలసిన బాధ్యత ఉంది కాబట్టి చెబుతున్నాము. ఒక పాలసీ మ్యాటర్ తీసుకోండి. ఫైనల్ అయ్యేంతవరకు ఇప్పుడున్న వారిని తొలగించకుండా ముందు కంటిన్యూ చేయండి. తరువాత ఇంకా ఖాళీలు ఉంటే ముందు నోటిఫై చేయండి. ఈ ఉండే ఉద్యోగులకు ప్రిఫరెన్సు ఇచ్చి రెగ్యులరైజ్ చేయండి. కంట్రాక్ట్ వర్కర్స్‌కు వేతనం పెంచండి. ఒక మంచి ప్రభుత్వం వచ్చిందీ అన్న ఆత్మవిశ్వాసం కలిగించండి. మెరుగైన సేవలు చేయించుకోండి. అట్లా కాకుండా ఉద్యోగులతో తగాదా పెట్టుకోవడానికి కాదు అధికారంలోకి వచ్చింది. మేము ఉద్యోగాలనుంచి తొలగించము అన్న సందేశం పోకపోతే మాత్రం చాలా అన్యాయం జరుగుతుంది. ఇప్పటికే అలాంటి ప్రమాదం వస్తున్నది. సూపర్‌వైజర్స్‌ను తీసి వేశారు. వారందరూ బయట తిరుగుతున్నారు. వి.ఎ.ఓలను, పంచాయతీరాజ్ సెక్రటరీస్‌ను కొంతమందిని తీసి వేశారు. మళ్లీ కంటిన్యూ చేస్తాము అంటున్నారు. కృష్ణా జిల్లాలో మెడికల్ ఎంప్లాయీస్‌ను తీసి వేశారు. వొకేషనల్ టీచర్స్‌ను కంటిన్యూ చేయడానికి ఫర్దర్‌గా ఆర్డర్స్ ఇవ్వలేదు. ప్రభుత్వానికి ఉండే ప్రయారిటీస్ ఉన్నాయి. కానీ 3 లక్షల మందికి సంబంధించిన సమస్య మీద ప్రయారిటీ ఇవ్వకపోతే రాబోయే కాలం పూలపాన్పులాగా ఉండదు.

శ్రీ కె. అచ్చన్నాయుడు:- అధ్యక్షా, మేము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు సేవలు అందించడం కోసం సంక్షేమ కార్యక్రమాల అమలు, వివిధ రంగాల విభాగాలలో ఖాళీగా ఉన్నటువంటి పరిస్థితులలో కంట్రాక్టు ఉద్యోగులను నియమించడం జరిగింది. ముఖ్యంగా విద్య, వైద్యము, వ్యవసాయ రంగాలలో ఈ విధమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎక్కువగా చేయడం జరిగింది. ఉదాహరణకు –పాఠశాలల యొక్క పరిస్థితి రాష్ట్రంలో చాలా అగమ్యగోచరంగా ఉన్న సమయంలో ఎందుకంటే 1989 నుంచి 94 వరకు 5 సంవత్సరాలు ఈ రాష్ట్రంలో ముగ్గురు ముఖ్యమంత్రులు పరిపాలించినప్పటికీ కూడా కాంగ్రెస్ పార్టీ హయాములో ఒక్క టీచర్ పోస్టు కూడా నింపే పరిస్థితి లేదు. వెంటనే 1994 లో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత 1.50 లక్షల టీచర్ ఉద్యోగులను నియమించడం జరిగింది. ఇంకా కూడా చాలా ఖాళీలు ఉన్నాయి. అయితే ప్రభుత్వం విద్యను ఇంకా ఎక్కువగా ముందు తీసుకు వెళ్లాలని 2005 సంవత్సరానికి ఈ రాష్ట్రం శత శాతం అక్షరాస్యత సాధించాలనే ఉద్దేశ్యంతో 40 మంది విద్యార్థులుంటే ఒక ఉపాధ్యాయుడు ఉండాలనే ఉద్దేశ్యంతో ఇంకా చాలా పోస్టులు అవసరం ఉందని చెప్పి ప్రాథమిక విద్యా వాలంటీర్ పోస్టులకు ఆ రోజు మేము అధికారంలో ఉన్నప్పుడు నియమించడం జరిగింది. విద్యతోబాటు ప్రభుత్వ కళాశాలల్లో కూడా లెక్చరర్స్ లేక, సబ్జెక్టు టీచర్లు లేక ఉత్తీర్ణతా శాతం తక్కువగా ఉందని ఉద్యోగాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశాము. వైద్య రంగంలో ఈ మధ్యనే మీరు హాస్పిటల్‌లో ఉన్నటువంటి యూజర్ ఛార్జెస్ తీసి వేశారు. యూజర్ ఛార్జెస్ తీసివేయడం వల్ల హాస్పిటల్‌లో పని చేస్తున్నటువంటి సిబ్బందిని తొలగించడం జరిగింది. మీరు అధికారంలో ఉన్నారు. మీ ఇష్టానుసారం చేసే అధికారం ఉంది. ఇవన్ని మీరు నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

ఈ రోజు వ్యవసాయం ఉంది. పెద్దలు రోశయ్య గారు ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ వ్యవసాయం రంగంలో మీరు నియమించిన ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌ను ఎట్టి పరిస్థితులలో మేము తొలగించే ప్రశక్తి లేదు అన్నారు. ఈ రోజు మంత్రి గారి సమాధానంలో వచ్చే నెలలో వారి సమయం అయిపోతుంది తొలగిస్తాము అంటున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి. ఈ రాష్ట్రంలో చాలామంది చదువుకున్నటువంటి యువకులు ఉన్నారు. వారికి బ్రతకడానికి ఇబ్బంది ఉంది. రెండు రకాలుగా ఉపయోగపడాలని నిరుద్యోగులకు కొంతమందికి భృతి కల్పించడంతోబాటు ఈ సమాజంలో, మన రాష్ట్రంలో ఉన్న కొని వర్గాలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ విధానాన్ని మేము ప్రవేశపెట్టాము. మీరు ప్రత్యామ్నాయం చూపించకుండా కార్యక్రమాలు చేయకుండా ఉన్నపళంగా తీసి వేయడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోజు వ్యవసాయానికి పెద్ద పీట వేస్తున్నారు.

రైతే మంచి రాజు అంటున్నారు. రైతు ప్రభుత్వం అంటున్నారు. మీరు ఎంతమంది ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌ను తీసి వేస్తున్నారో, ప్రత్యామ్నాయంగా ఏమి కార్యక్రమం చేస్తున్నారో, ఎన్ని రెగ్యులర్ ఉద్యోగాలు ఇస్తున్నారో చెప్పాలి. ఇన్ని రెగ్యులర్ ఉద్యోగాలు ఇస్తున్నాము అని చెప్పి ఈ రోజు కంట్రాక్ట్ లెక్చరర్స్‌ను, ఉపాధ్యాయులను కాని, వ్యవసాయ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌ను కాని విద్యారంగంలో కాని వారికి కావలసిన సదుపాయాలు చేయండి. మీరు దానిని గురించి ఆలోచన చేయడం లేదు. ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మీ పాలసీ ఏమిటి? మీరు మీ ఎలక్షన్ మ్యానిఫెస్టోలో మేము అధికారంలోకి వచ్చిన తరువాత 25 లక్షల ఉద్యోగాలు మొదటి సంవత్సరంలోనే కల్పిస్తామని అన్నారు. 2 1/2 నెలలు అయింది. మేము మీ జోలికి రావడం లేదు. మీ విధానం చెప్పండి. ఈ సంవత్సరానికి ఇన్ని ఉద్యోగాలు ఇస్తాము, వచ్చే సంవత్సరం ఇన్ని ఉద్యోగాలు ఇస్తాము అని చెప్పడం లేదు. ఉన్న ఉద్యోగులను తీసి వేస్తున్నారు. పరిస్థితి అస్తవ్యస్థంగా తయారవుతున్నది. విద్య, వైద్యం ఈ రాష్ట్రానికి ప్రధానమైనవి. వైద్య రంగంలో యూజర్ ఛార్జెస్ తీసి వేశారు. మంచి కార్యక్రమం, పేదవాడికి న్యాయం చేస్తాము అన్నారు. ఆల్టర్నేటివ్‌గా ఏ హాస్పిటల్‌లోనైనా పైసా ఇచ్చారా? X-Ray Plants పని చేస్తున్నాయా? అక్కడున్న పరిస్థితి ఏమిటి? ఏ హాస్పిటల్‌లో చూసినా ఈ రోజు వైద్య సేవలు అందని పరిస్థితి ఉంది.

మ.1.00

ఆ శాఖకు మంత్రి లేరు, ఎవరూ రివ్యూ చేయడం లేదు. ఇటువంటి పరిస్థితిలో రాష్ట్రం వున్నప్పుడు మీరు ఏదో ఆలోచనతో ' మాకు అధికారం వచ్చింది. మా యిష్టానుసారం చేస్తాము. రాజ్యం మాది' అనే పద్ధతిలో యిష్టానుసారం వ్యవహరిస్తున్నారు. ప్రజలు చాలా యిబ్బందులుపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలనుండి చాలామంది శాసనసభ్యులు వచ్చారు. మనకు వాస్తవాలు తెలుస్తాయి. అక్కడి హాస్పిటల్స్ ఎలా పని చేస్తున్నాయి? హాస్పిటల్స్‌లో మందులు లేక, కాంట్రాక్ట్ ఎంప్లాయీస్‌ను తీసివేయడం వల్ల , హాస్పిటల్స్ సక్రమంగా పనిచేయనందున ఆవిషయం గురించి ఆలోచించవలసిందిగా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈరోజు చాలా ఉద్యోగాలు ఖాళీగా వున్నాయి. ప్రతి డిపార్ట్‌మెంట్‌లోను ఖాళీలు వున్నాయి. వచ్చే నెలలో వ్యవసాయ శాఖ లోని కాంట్రాక్ట్ ఎంప్లాయీస్‌ను తీసివేస్తామని అంటున్నారు. మీ ఆల్టర్‌నేటివ్ ఆలోచన ఏమిటి? హాస్పిటల్స్ మూతపడుతున్నాయి. ఆ విషయంలో ఏమి చేస్తున్నారు? గతంలో రాష్ట్రంలో అంగన్‌వాడీ సెంటర్స్ కొన్ని బ్లాక్స్‌లోనే వుండేవి. మా ప్రభుత్వంలో వరల్డ్ బ్యాంక్‌తో మాట్లాడి రాష్ట్రంలోని అన్ని మండలాలలో అంగన్‌వాడీలు వచ్చేవిధంగా, అన్ని గ్రామాలలో వచ్చేవిధంగా ఏర్పాటు చేసి, ఆ ప్రాజెక్ట్ పూర్తయ్యేవరకు కాంట్రాక్ట్ బేసిస్‌లో సిడిపిఓస్‌ను తీసుకున్నాము. మీరు వారిని తొలగించారు. వారంతా రోడ్ల మీద పడ్డారు. ఎన్నో యిబ్బందులుపడుతున్నారు. వారి బాధ అగమ్యగోచరంగా వుంది. దీనికి సరియగు సమాధానం యివ్వవలసిన అవసరం వుంది.

ఛైర్మన్: చాలామంది మాట్లాడవలసిన వారున్నారు. ఇతరులకు కూడా అవకాశం కల్పించండి. త్వరగా ముగించండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు: నేను ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నాను. కాంట్రాక్ట్ ఉద్యోగుల కొనసాగింపుపై ప్రభుత్వ విధానం ఏమిటో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ఎవరినైతే మీరు తీసివేస్తున్నారో ఆయొక్క నిరుద్యోగ యువతీయువకులకు భృతిని కల్పించాలి. మీరు భృతిని కల్పించకపోగా వున్న భృతిని తీసివేస్తున్నారు. మీరు తీసుకున్న నిర్ణయాలవల్ల రాష్ట్రంలోని అన్ని రంగాలు విద్య, వైద్యం, వ్యవసాయం, అన్ని రంగాల్లో యిబ్బందికరమైన పరిస్థితులు వున్నాయి. మొన్న రోశయ్యగారు మాట్లాడుతూ వ్యవసాయరంగంలో మీరు వేసిన ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను మేము తీసివేయడం లేదు అని చెప్పారు. వచ్చే నెల వారి పీరియడ్ అయిపోతుంది. వారిని తొలగిస్తామని చె బుతున్నారు. వీటన్నింటికి క్లారిటీగల సమాధానాలు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. వేదవ్యాస్(మల్లేశ్వరం): అధ్యక్షా, ఈయొక్క కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ విషయంలో గత ప్రభుత్వం తమ యిష్టానుసారంగా ఉద్యోగులను భర్తీ చేసుకుంటూ, తమ క్యాడర్‌ను సర్వీసెస్‌లో నియమించుకోవడం కోసం నియమనిబంధనలను తుంగలో తొక్కి తగిన క్వాలిఫికేషన్స్ లేకుండానే అనేక డిపార్ట్‌మెంట్స్‌లో కాంట్రాక్ట్ బేసిస్‌పై ఎంప్లాయీస్‌ను నియమించడం జరిగింది. ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ , హెల్త్ డిపార్ట్‌మెంట్ , ఈ రకంగా అనేక డిపార్ట్‌మెంట్స్‌లో వీరిని నియమించారు. ' వెలుగు ' పథకానికి సంబంధించి సరేసరి కాంట్రాక్ట్ వర్కర్స్‌ను ఎక్కువ సంఖ్యలో నియమించారు. ఎగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో ఎజి బియస్సి, ఎజి యంయస్సి చదివిన వారిని, పదవ తరగతి చదివిన వారిని కూడా కాంట్రాక్ట్ ఎంప్లాయీస్‌గా నియమించారు. ఈనియామకాలకు ఒక పద్ధతి లేదు. వారికి క్వాలిఫికేషన్స్ లేవు. క్వాలిఫికేషన్స్ లేని వారిని

ఏ బేసిస్‌పై నియమించారు? రేపు పొద్దున వీరి సర్వీసెస్ పరిస్థితి ఏమిటి అనే ఆలోచన కూడా లేకుండా ఈ నియామకాలు జరిగాయి. ఈనాడు వారు చేసిన పాపాలన్నీ మేము భరించాలనే పద్ధతిలో ' మేము మా యిష్టానుసారం నియామకాలు చేశాము. వారిని రెగ్యులరైజ్ చేయండి' అనే పద్ధతిలో చెబుతున్నారు. చాలామంది తమకు వచ్చిన ఉద్యోగాలు పర్మనెంట్ అవుతాయనే భావనలో వున్నారు. కొంతమంది క్వాలిఫికేషన్స్ వున్నవారు, కొంతమంది క్వాలిఫికేషన్స్ లేనివారు కూడా ఉద్యోగాలు చేస్తున్నారు. గత ప్రభుత్వం ఒక్క ' వెలుగు' కార్యక్రమం క్రిందనే 25 వేలమందిని తమ యిష్టానుసారం కాంట్రాక్ట్ సర్వీసెస్ పేరుతో నియమించడం అనేది చాలా దురదృష్టకరం . వీటన్నింటిని ఈ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలంటే తలకు మించిన భారం అవుతుంది. కానీ క్వాలిఫికేషన్స్ వున్న వారిని కొందరిని అయినా రెగ్యులరైజ్ చేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన వుంది. ఒక్క ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లోనే దగ్గర దగ్గర 65 వేల మందిని , తమ పార్టీకి చెందిన వారిని గత ప్రభుత్వం కాంట్రాక్ట్ బేసిస్‌పైన నియమించడం జరిగింది. కొంతమంది క్వాలిఫికేషన్స్ వున్నవారు కూడా సర్వీసెస్‌లో వున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని వేసి ఎవరికి ఖచ్చితంగా క్వాలిఫికేషన్స్ వున్నాయనేది, ఎవరెవరి సర్వీసెస్ ఖచ్చితంగా యుటిలైజ్ అవుతున్నాయనేది, ఎవరి సర్వీసెస్ ఎంతవరకు అవసరమనేది ఆలోచించి ఆయా డిపార్ట్‌మెంట్స్‌లో వున్న వారిలో కొందరినైనా రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం వుంది. వారు చేసిన పాపాలను మనం కూడా కొంత భరించవలసిన అవసరం వుంది.

(బెల్)

గత ప్రభుత్వంలో ఎంత దారుణమైన పరిస్థితులంటే 10వ తరగతి చదివిన వారిని కృష్ణా జిల్లాలో ఎగ్రికల్చరల్ ఆఫీసర్స్‌గా నియమించడం జరిగింది. ఇటువంటి లిస్ట్ చాలావుంది. ఉద్యోగంలో వున్న వారిని తీసివేస్తామంటే ఎవరికైనా బాధగా వుంటుంది. అందరినీ ఆబ్జార్బ్ చేయలేకపోయినా తగిన క్వాలిఫికేషన్స్ వున్న వారిలో కొందరి సర్వీసెస్ అయినా రెగ్యులరైజ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి: అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం యివ్వండి.

ఛైర్మన్: రూల్స్‌ను డీవియేట్ చేయకూడదు. మీరు లేబర్‌కు దగ్గరనే విషయం నాకు తెలుసు. మీకు చివరిలో అవకాశం యిస్తాను. శశిధర్ రెడ్డిగారూ, మాట్లాడండి.

శ్రీ పి. శశిధర్ రెడ్డి: అధ్యక్షా, కాంట్రాక్ట్ లేబర్‌కు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో కొన్నివేలమంది వున్నారు. వారు తక్కువ జీతంతో ఎక్కువ పని చేస్తున్నారు. ప్రధానంగా జూనియర్ కాలేజెస్‌లో జూనియర్ లెక్చరర్స్ , ఆర్‌టిసిలో క్యాజువల్ లేబరర్స్ కాంట్రాక్ట్ బేసిస్‌పై పనిచేస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో మరియు వెలుగు ప్రోగ్రామ్‌కు సంబంధించి డిపియం, ఎపియం, సూపర్‌వైజర్స్, మండల్ కోఆర్డినేటర్స్‌గా , అదేవిధంగా అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో మండల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌గా అనేకమంది నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి లభించేవిధంగా అప్పటి ప్రభుత్వం నియామకాలు

జరిపింది. ఇప్పటి ప్రభుత్వం వారందరినీ పర్మనెంట్ చేసి వారితో పనిచేయించుకునే అవకాశం కలిగే విధంగా కాంట్రాక్ట్ ఎంప్లాయీస్‌ను పర్మనెంట్ చేయవలసిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఉస్మానియా యూనివర్సిటీలో అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ బేసిస్‌పై పని చేస్తున్న చాలామంది నాలుగవ తరగతి ఉద్యోగులు వున్నారు. వారందరినీ పర్మనెంట్ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మనకు గాలి, నీరుతోబాటు కరెంట్ కూడా చాలా ప్రధానమైనది. రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో కాంట్రాక్ట్ బేసిస్ పైన చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్నారు. సబ్ స్టేషన్స్ మెయిన్‌టెనెన్స్‌లో చాలామంది కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ వున్నారు. వారందరినీ తక్షణమే పర్మనెంట్ చేయవలసిందిగా కోరుతున్నాను. వారి జీవితాల్లో వెలుగు నింపవలసిందిగా ఈ సంక్షేమ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం అంటే కేవలం బిజినెస్ కాదు. ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని చూడాలి. ఎంప్లాయీస్ కూడా ప్రజల్లో భాగమే. కేజువల్ లేబర్ అందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మనెంట్ చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

**మ.1.20**

ఛైర్మన్ : మీ అందరి అనుమతితో జనార్దనరెడ్డిగారికి రెండు నిమిషాల టైమ్ ఇస్తున్నాను.

శ్రీ పి. జనార్దన రెడ్డి : మీరు నాకు సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు. కంట్రాక్టు సిస్టమ్ గురించి ఒకసారి బాగా ఆలోచించాలి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ప్రధాన మంత్రి అయ్యాక పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్‌ల్లో కాని, గవర్నమెంట్ ఆఫీసుల్లో కాని ముఖ్యంగా బిహెచ్ఇఎల్, హెచ్ఏఎల్, హెచ్ఎంటి వంటి పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్‌ల్లో రిక్రూట్‌మెంట్ చేసుకునేటప్పుడు బాగా దూరదృష్టితో ఆలోచించి ఎవరయితే కొత్తగా జాయిన్ అవుతారో అటువంటి కార్మికులు జాయిన్ అయ్యాక వారి భవిష్యత్ గురించి ఆలోచించి కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. పెళ్లి కాకుండా జాయిన్ అయితే, అటువంటి వారికి పెళ్లి అయిన తరువాత వారు ఉండటానికి క్వార్టర్లు కాని, పిల్లలు పుడితే, వారికి విద్య అందించేందుకు స్కూల్స్, కాలేజీలు వంటివి ఏర్పాటు చేయడం, కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు హాస్పిటల్స్ కట్టించడం జరిగింది. ఒకవేళ టెంపరరీగా అపాయింట్ అయితే, తరువాత అట్టి కార్మికులను పర్మినెంట్ చేసేవారు. ఇదే పద్ధతి గవర్నమెంట్ ఆఫీసుల్లో కూడా అమలు జరుగుతుండేది. ఈ పద్ధతి బ్రిటీష్ హయాం నుండి, పండిట్ నెహ్రూ హయాం నుండి, ఇందిరా గాంధీ హయాం నుండి కంటిన్యూ చేస్తూ వచ్చారు. నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, ఇప్పుడు కంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయడానికి బ్యాన్ విధించారు. పనిచేసే మనుష్యుల్లో ఎంత వ్యత్యాసం కనిపిస్తున్నదో మనం బాగా గమనించాలి. పర్మినెంట్ వర్కర్స్ ఏ పని అయితే చేస్తున్నారో, అదే పనిని ఈనాడు కంట్రాక్టు వర్కర్స్, క్యాజువల్ వర్కర్స్ చేస్తున్నారు. పర్మినెంట్ వర్కర్‌కు వచ్చి 10 వేల రూ.ల జీతం, అదే విధంగా ఆఫీసుల్లో పనిచేసే ఎల్‌డిసి, యుడిసి లకు కూడా పది వేల రూ.ల చొప్పున జీతాలు చెల్లిస్తూ, వీరికి మాత్రం 1000 రూ.లు ఇస్తున్నారు. వీరి విషయంలో కనీసం మినిమమ్ వేజెస్ కూడా చెల్లించడం లేదు. ప్రభుత్వం అనేది అందరినీ సరిసమానంగా చూడాలి. గవర్నమెంట్ ఎంప్లాయిస్ కాని, కంట్రాక్టు లేబర్ కాని, పర్మినెంట్ ఎంప్లాయిస్ కాని వీరందరూ గవర్నమెంట్‌కు మెషీన్‌లాంటి వాళ్లు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు వీరి ద్వారానే అమలవుతాయి. చనిపోయిన ఉద్యోగస్తుల పిల్లలకు పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వవలసి ఉన్నప్పటికీ, వారి విషయంలో కూడా పర్మినెంట్‌గా రిక్రూట్ చేయడం లేదు. కంట్రాక్టు లేబర్‌లో స్కిల్డ్ వర్క్ చేసే వారు కూడా ఉన్నారు. వారంతా ఐటిఐ, ఇంజనీరింగ్ పాస్ అయిన వారు, గ్రాడ్యుయేషన్ చేసిన వారు, ఇంటర్మీడియేట్ పాసైన వారు కూడా ఉన్నారు. అటువంటి వారికి కూడా ఇటువంటి ఉద్యోగాలు ఇవ్వకుండా, వారిని పర్మినెంట్ చేయకుండా బ్యాన్ విధించడం మంచి పద్ధతి కాదు. కాబట్టి నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, బ్యాన్ తీసేసి, కంట్రాక్టు లేబర్ ఎవరయితే ఉన్నారో వారు 20,25,30 ఏళ్లు సర్వీసు చేసినా కూడా వారిని కంట్రాక్టు లేబర్‌గానే చూడటం చాలా దారుణం . కంట్రాక్టు సిస్టమ్‌ను అబాలిష్ చేయాలి. దానికి ఒక చట్టం ఉంది. కాని దానిని మనం అమలు చేయడం లేదు. మనం తయారుచేసిన చట్టాలను మనమే అమలు చేయకపోతే ఎట్లా ఉంటుందో బాగా ఆలోచించాలి. అధికారులు దానిని అమలుచేయలేదంటే, ప్రభుత్వాలే ఇందులో నిర్ణయం తీసుకోవాలి. కావున ఈ విషయంలో మీరు క్యాబినెట్ నిర్ణయం

తీసుకోవాలి. ఈనాడు కంట్రాక్టు లేబర్‌కు, క్యాజువల్ లేబర్‌కు ఇ.ఎస్.ఐ., పి.ఎఫ్ వంటి సదుపాయాలు కూడా లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. చాలా కష్టంగా ఉంది. పశువుల కన్నా హీనంగా వారి బ్రతుకు ఉంది. కావున వెంటనే కంట్రాక్టు సిస్టమ్ అబాలిష్ చేసి, బ్యాన్ తీసేసి, వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని, స్కేల్స్ ఇవ్వాలని మీ ద్వారా కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మరోసారి ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియచేసేదేమిటంటే అనేక డిపార్టుమెంట్‌ల్లో పనిచేస్తున్న కంట్రాక్టు, డేయిలీ వేజెస్ ఉద్యోగస్తులకు సంబంధించిన విషయము. ఇది ఒక్క డిపార్టుమెంట్‌లో ఉన్న సమస్య కాదు, అన్ని డిపార్టుమెంటుల్లో కూడా వీరు ఉన్నారు. ఇక్కడ సెషన్ జరుగుతుంటే చాలా మంది డిపార్టుమెంట్ల వారీగా అనేక మంది కంట్రాక్టు ఎంప్లాయిస్, వర్కర్స్ ఇందిరా పార్క్ దగ్గర ధర్నాలు చేస్తున్నారు. ఒక పర్మినెంట్ ఉద్యోగికి ఒక నెల జీతం రాకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో ఉద్యోగం చేసే వారికి బాగా తెలుసు. ఇప్పుడు ఈ కంట్రాక్టు ఉద్యోగస్తులు పరిస్థితి ఎలా ఉందంటే, ఉద్యోగ భద్రత లేదు. అయిదారు నెలల నుండి జీతాలు లేవు. దాని వల్ల దుకాణాల్లో వీరికి అప్పులు ఇవ్వడం లేదు. ఎవరి దగ్గరైనా అప్పు తీసుకుందామంటే, వీళ్లకు ఉద్యోగ గ్యారంటీ లేదు, కాబట్టి ఎప్పుడు అప్పు తీరుస్తారో ఏమో అని భయపడి అప్పులు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. బ్యాంకులు అయినా ఇవ్వాలంటే వీరికి పే స్లిప్స్ ఉండవు కాబట్టి, బ్యాంకర్స్ కూడా లోన్స్ ఇవ్వడం లేదు. అంతేకాకుండా జీతాలు లేకపోవడంతో విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ పిల్లలకు చదువులు చెప్పించుకోలేక నానా కష్టాలు పడుతున్నారు. ఏదైనా కష్టం వచ్చి హాస్పిటల్‌కు వెళ్లినా డబ్బులు లేక సరైన వైద్యం పొందలేకపోతున్నారు. ఐటిడిఎ, ఆశ్రమ పాఠశాలల్లో ఇటువంటి ఉద్యోగస్తులు గత 20, 25 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. పార్వతీపురం, ఐటిడిఏ లో పనిచేస్తున్న ఇటువంటి వారిని పర్మినెంట్ చేయమని కోర్టు డైరక్షన్ ఉన్నప్పటికీ వారిని ఇంతవరకు పర్మినెంట్ చేయలేదు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ వీరికి హామి ఇచ్చింది. ఇప్పుడు వారు పాపం చేశారా, వీరు పాపం చేశారా అన్నది సమస్య కాదు. గత ఎన్నికల్లో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు హామి ఇచ్చారు అందరికీ న్యాయ చేస్తామని చెప్పారు. కర్షకులకు చెప్పినట్లుగానే ఈ కంట్రాక్టు లేబర్, క్యాజువల్ లేబర్‌కు కూడా చెప్పారు. వారిలో ఒక ఆశ, నమ్మకం ఏర్పడ్డాయి. కొత్త ప్రభుత్వం వచ్చింది కాబట్టి మా కష్టాలు తీరుతాయి, మమ్మల్ని అందరినీ రెగ్యులరైజ్ చేస్తారు, మా ఉద్యోగాలకు భద్రత కల్పిస్తారు, మేము హాయిగా బ్రతుకుతాము అనే నమ్మకం అందరిలో వచ్చింది. కాబట్టి ఇప్పుడైనా సరే ఈ ప్రభుత్వం , గత ప్రభుత్వం చేసిన తప్పు చేయకుండా, కంట్రాక్టు ఉద్యోగస్తుల సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని, వారిని ఆదుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

## ప్రకటన

## రైల్వే వినియోగదారుల సంఘాల మెంబర్ల నియామకం గురించి

CHAIRMAN: I am to announce to the House that the following Members are duly elected to serve on the various railway users consultative committees.

1. Sri Bajireddy Govardhan -- ZRUCC, Secunderabad
2. Sri T. Gurumurthy Reddy -- ZRUCC, Waltair
3. Sri K. Narayana Swamy -- ZRUCC, Chennai
4. Sri B. Narayana Reddy -- ZRUCC, Hubli
5. Sri K. Nagesh -- DRUCC, Secunderabad
6. Sri Perni Venkata Ramaiah -- DRUCC, Vijayawada
7. Kum. N. Neelavathi -- DRUCC, Guntakal

8. Sri Nadendla Manohar -- DRUCC, Guntur
9. Sri Karri Sita Ramu -- DRUCC, Waltair
10. Smt. B. Satyavathi -- DRUCC, Khurda
11. Sri P. Srinivasulu Reddy -- DRUCC, Chennai
12. Sri Y. Saiprasad Reddy -- DRUCC, Hubli

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లోనూ, కార్పోరేషన్‌ల్లోనూ కొంత మందిని కంట్రాక్టు ప్రాతిపదిక మీద తీసుకున్నారు................
మ. 1.30

వారిని రెగ్యులరైజ్ చేస్తారా? ఇలా అనేకమైన విషయాలు సభ్యులు అడిగేరు. అడిగిన సభ్యులు సర్వశ్రీ గఫూర్, పి.జనార్ధనరెడ్డి, అచ్చంనాయుడు, వేదవ్యాస్, శశిధర రెడ్డి, రాజారావు గార్లు. గౌరవ సభ్యులు వారి వారి సందేహాలు ప్రభుత్వం ముందు పెట్టారు.

ప్రభుత్వం ఇచ్చిన దానిలో కొద్ది సంఖ్య మాత్రమే చూపించారనీ, భారీ ఎత్తున కాంట్రాక్టు ఉద్యోగులు ఉన్నారన్న విషయాన్ని గౌరవ సభ్యులు గఫూర్ గారన్నారు. నాకున్న సమాచారం ప్రకారం, అగ్రికల్చర్ ఆఫీసర్సు 179, హార్టీ కల్చర్ కన్సెల్టెంట్స్ 63, మిడ్‌వైవ్స్ (ఎఎన్‌ఎంలు) 1954, సివిల్ అసిస్టెంట్ సర్జెన్సు 773, ల్యాబ్ టెక్నీషియన్సు (గ్రేడ్ 2) 815, మెడికల్ ఆఫీసర్సు 231, మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ 1297, ఫార్మసిస్ట్స్ 667, స్టాఫ్ నర్సెస్ 829, డ్రైవర్ ఆపరేటర్ (ఫైర్ సర్వీసెస్) 238, ఫైర్‌మెన్ 970, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్సు 132, ల్యాబ్ అసిస్టెంట్స్ (బిఆర్ డిపార్ట్‌మెంట్) 74, మైక్రో బయాలిజిస్టులు 371, సిపిడిఓలు 245, హోం డిపార్టుమెంట్‌లో పిఆర్‌ఓలు 25, కంప్యూటర్ ప్రొఫెషనల్స్ 18, ఆప్తాల్మిస్ట్ అసిస్టెంట్స్ 38, జూనియర్ లెక్చరర్సు 3,360 మంది, ఇతర లెక్చరర్సు 1368, ఇతర చిన్నచిన్న కేటగిరీ మరొక 586 మందిని కొన్ని డిపార్టుమెంట్సులో కాంట్రాక్టు ప్రాతిపదికన తీసుకున్నారు. ఇది కాకుండా వివిధ ప్రభుత్వ శాఖలకు ఈ కాంట్రాక్టు ప్రాతిపదికన కొన్ని ఇతర సంస్థలు సేవలను అందిస్తున్నాయి. వారి వద్ద పని చేసే వారి సంఖ్య ప్రభుత్వం వద్ద ఉండదు. ఆసుపత్రులలో కొంతమంది కాంట్రాక్టు ఎంప్లాయీస్, కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు అక్కడ పని చేస్తున్నారు. ప్రతి నెల ఈ కాంట్రాక్టు వారికి ప్రభుత్వం డబ్బు చెల్లిస్తోంది. వారి వివరాలు ప్రభుత్వం వద్ద ఉండవు. వివిధ డిపార్ట్‌మెంట్స్‌లో ఈ నియామకాలు చేసినప్పుడు సమాచారం కొంత ప్రభుత్వం వద్ద ఉంది. కొంత మంది ఔట్ సోర్సింగ్ ద్వారా చేస్తున్నప్పటి వివరాలు మన వద్ద లేవు.

అచ్చంనాయుడు గారు ఒక విషయం అడిగేరు. మీకు విధానం లేదు, మీ విధానం ఏమిటని. వారు కూడా రెగ్యులర్ చేయమని స్పష్టంగా డిమాండు చేసినట్టు అనిపించలేదు. ప్రభుత్వంలో వివిధ శాఖలలో సేవలు అందించడంలో ఉద్యోగులు లేరని, ఇబ్బందులు ఉన్నాయని అన్నారే తప్ప వారిని రెగ్యులర్ చేయమని అడగలేదు. గత ప్రభుత్వం ఆ పని చేయలేకపోయింది కాబట్టి, వారికి ఆ విధంగా అడిగే హక్కు ఉండదు. అది ధర్మమే. మేము ఆనాడే మా ప్రభుత్వ పోలసీగా చెప్పామన్నారు.

రెగ్యులర్ ఎంప్లాయిమెంట్ ఉన్న వేకెన్సీస్ నింపమని మేము అపోజిషన్‌లో ఉన్నప్పుడూ డిమాండు చేశాము, ఇప్పుడు కూడా దానికి కట్టుబడి ఉన్నాము. రెగ్యులర్ ఎంప్లాయిమెంట్ నింపేక ఆర్థిక పరిస్థితులు సహకరించకపోతే ఇంకా సేవలు అందించడానికి ప్రభుత్వం ఇతరత్రా ఆలోచన చేస్తే అది వేరే విషయం. వేలాది, లక్షలాది నియామకాలు గతంలో శాంక్షన్ ఇచ్చి,

వాటిని నింపకుండా ఉంటే అది మంచిది కాదని కాంగ్రెసు పార్టీ కూడా చెప్పింది. ఈ నాడు కూడా దానికి కట్టుబడి ఉన్నాము. మేము అధికారంలోకి వచ్చి రెండు నెలలయ్యింది. దీనిలో విశ్లేషణ, పరిశీలన జరుగుతోంది. దీనికి సంబంధించి, అది తీసుకున్నప్పటికే చాలా అక్రమాలు చాలా చోటు చేసుకున్నాయి. అగ్రికల్చర్ ఆఫీసర్సు, అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సు వేసినచోట్ల అన్యాయంగా క్వాలిఫికేషన్ లేని, సబ్జెక్టు మీద అవగాహన లేని వారిని నింపేరు. ఆతృతగా ఎన్నికలముందు, ఎన్నికల ప్రయోజనాల కోసం, వ్యక్తుల ప్రయోజనాల కోసం చేసిన కాంట్రాక్టు నియామకాలు చాలా మా దృష్టికి వచ్చాయి. ప్రభుత్వం మొన్న కూడా మేము సమాధానంలో చెప్పాము.

ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని కార్పొరేషన్సు, ప్రభుత్వ శాఖల అవుట్ సోర్సింగ్ వివరాలన్నీ ఈ రాష్ట్రంలో ఉన్న సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సంస్థకు చెందిన ముగ్గురు ఐ.ఎ.ఎస్. ఆఫీసర్సుకు అప్పగించడం జరిగింది. కాంట్రాక్టు ప్రాతిపదికన ఎంతమందిని తీసుకున్నారో, ఏ మేరకు ప్రభుత్వానికి అవసరం ఉందో, ఏ శాఖలలో ఎంతమందిని ఇంకా రిక్రూట్ చేయాలో, ఈ రిక్రూట్‌మెంట్ ఏ విధంగా ఉండాలో సమగ్రంగా ఒక నివేదికను ఇవ్వమని ప్రభుత్వం ఇప్పటికే కోరింది.

మీరు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చారని, నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారన్న దానిని మేము అంగీకరించడం లేదు. అందుకే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. ఈ నివేదిక వచ్చేక ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుంది . అందుకోసం ఎక్కువ విషయాలు ఇప్పుడు చెప్పడానికి వీలు పడదు. ఆల్‌రెడీ ఈ విషయాన్ని ఒక సంస్థకు అప్పగించాము. అక్కడ అధ్యయనం జరుగుతోంది. నివేదిక ఇవ్వమని అడిగేము. ముఖ్యమంత్రి గారు శాసనసభ వెలుపల కూడా చెప్పారు – రెగ్యులర్ ఎంప్లాయిమెంట్ కూడా పూర్తి చేస్తామని. నివేదిక వచ్చేక దానిని పరిశీలించి ఈ రాష్ట్రంలో అన్ని శాఖలకు అవసరమైన ఉద్యోగులను నింపడం, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం అనేది దాని మీద ఆధారపడి ఉంది.

మనకు తెలుసు, ఉద్యోగాలు అవసరం. నిరుద్యోగుల సంఖ్య పెరిగింది. చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఈ ప్రభుత్వానికి వారందరికీ ఉద్యోగాలు కల్పించాలని, ఒక ఆతృత, కమిట్‌మెంటు ఉన్నప్పటికీ కూడా పద్ధతి ప్రకారం ప్రభుత్వ పరంగా ఖాళీగా ఉన్నవి నింపుతూ, ప్రైవేటు ఉద్యోగాలకు అవకాశం కల్పించడం, ఆ విధంగా ప్రయత్నం చేయడానికి ప్రభుత్వం ముమ్మరంగా చూస్తోంది. ఇన్‌వెస్టుమెంటు తెచ్చి, సరైన దిశలో పెట్టుబడి పెడుతున్నాము. దాని మూలంగా పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయన్న నమ్మకం ఉంది. గతంలో ఇది జరగలేదు. వ్యవసాయ ప్రాధాన్యత, వ్యవసాయ ఆధారిత రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్‌లో కేవలం ప్రభుత్వ ఉద్యోగాలు అందరకూ ఇవ్వలేమని అందరకూ తెలుసు. గతంలో ఉన్న ప్రభుత్వానికీ తెలుసు. బయట, చదువుకున్న యువకులకు కూడా తెలుసు. ప్రభుత్వం అందరికీ ఎంప్లాయ్‌మెంట్ ఇచ్చెయ్యదు. కొన్ని అవసరమైన ఉద్యోగాలను, శశిధరరెడ్డి గారు చెప్పినట్లు, కేవలం వారి బలహీనతలను అడ్డం పెట్టుకుని, దోపిడీ చేయడం ప్రభుత్వం పని కాదు. ఆనాడు కూడా చెప్పాము. వారికి గుర్తు లేదు. కాబట్టి, అతి తక్కువ జీతానికి, అతి తక్కువ కాంట్రాక్టుకి ఇచ్చి, వారిని పీల్చి పిప్పి చేయడం ప్రభుత్వానికి తగదు. ఇండివిడ్యువల్‌గా చేస్తే అది వేరే విషయం. ప్రభుత్వం ఆ విధంగా చేయకూడాదని అంగీకరిస్తున్నాను.

రెగ్యులర్ ఎంప్లాయిమెంటు పూర్తి చేయాలని, తర్వాత ప్రభుత్వ వనరులు సహకరించకపోతే ఏ ప్రాతిపదికన చేయాలన్నది మీ అందరితో చర్చించి, మీ అందరి ఆమోదంతో చేస్తాము. ఏ ఏ శాఖలలో, ఏ ఏ సంస్థలలో అయితే ఈనాడు సేవలు అందడం లేదని భావిస్తున్నారో వాటన్నిటికీ సేవలు అందించడానికి సరైన దిశలో ప్రభుత్వం పని చేస్తుంది. అనుమానం అవసరం లేదు. సరైన దిశలో చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ విషయం ఈవేళ చర్చించినది, రేపు ప్రభుత్వానికి అందే నివేదిక మీద ఆధారపడి ఉంటుంది. నివేదికలో వచ్చిన విషయాలు సభకు చెప్పి, ప్రభుత్వం ఆచరించేందుకు వీలుగా ఉంటే, అన్ని విషయాలకు శ్రీకారం చుడతామని మనవి చేస్తూ, ఇంతటితో ఈ విషయాన్ని విడిచిపెట్టాలని, నివేదిక వచ్చాక చర్చిద్దామని, తర్వాత ప్రభుత్వ ఆలోచనలను తమకు తెలియజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఎ. గఫూర్ : అధ్యక్షా, గవర్నమెంటుకి ఏదో రెండు నెలల లోపు అన్నీ తెలిసి ఉంటాయని, సమగ్రమైన రిపోర్టు వచ్చిందని మేము అనుకోవడం లేదు. అయితే ఏ యంత్రాంగం దీనిపై స్వారి చేస్తున్నదో , వారు గత 9 సంవత్సరాల నుంచి వారి మైండ్ సెట్ మర్రి చెన్నారెడ్డి ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో ట్రెయినింగ్ అయి వుంది. ఆ మైండ్ సెట్‌కి అలవాటు పడి ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను రెగ్యులర్‌గా నియమించకూడదని, వాళ్లకు అభద్రత ఉంటేనే పని చేస్తారని, కాంట్రాక్టు సర్వీసులైతేనే పని చేస్తారని, రెగ్యులర్‌గా ఎవరినీ తీసుకోకూడదని, వరల్డు బ్యాంకు మైండ్ సెట్. పోయిన ప్రభుత్వం మైండ్ సెట్.
మ 1 . 40

ఇప్పుడు ఈ మైండ్‌సెట్‌తో అధికారులలో మార్పు తీసుకుని రాకుండా మీకు రియల్ ఇన్ఫర్మేషన్ వస్తుంది అని చెప్పలేము . ఇంత సీరియస్ అంశం హౌస్ ముందుకు వస్తున్నా ఇతరత్రా డిపార్ట్‌మెంట్స్‌తో కనుక్కుందామనే ఆలోచన ఐఏఎస్ ఆఫీసర్స్ చేయలేదు . ఎవరయితే మినిస్టరుకు బ్రీఫ్ చేస్తారో అన్ని డిపార్ట్‌మెంట్స్‌నుండి సమగ్రమైన విషయం సేకరించి వుండాలి . ఎంప్లాయీకి సంబంధించిన మ్యాటర్ అంటే ఏదో క్యాజువల్‌గా ట్రీట్ చేస్తున్నారు . మీకు ఎట్లాగూ సరైన ఇన్ఫర్మేషన్ లేదు . వాళ్లకు కూడా లేకపోతే ఏమి పరిష్కారం చేస్తారు ? ముందు సమగ్రమైన విషయం సేకరణ జరిగితే దానిపై ఏదన్నా నిర్ణయం తీసుకుంటారు . మంత్రిగారు ఇప్పుడే అంగీకరించారు, పాత అభిప్రాయానికే కట్టుబడి ఉన్నామని . చాలా సంతోషం . నా దగ్గర కొన్ని పేపర్ కటింగ్స్ ఉన్నాయి . అందులో గౌరవ మంత్రివర్యులు రోశయ్యగార్లు అప్పుడు కాంగ్రెస్‌పార్టీ నాయకులుగా ఆయన చెప్పిన విషయాలు కూడా ఉన్నాయి . జీవో లేకున్నా కంట్రాక్టు పద్ధతి ఆగదు . ఉద్యమం ఆపవద్దని విద్యార్థిసంఘాలకు రోశయ్య విజ్ఞప్తి . తడబడి తప్పులు చేస్తుంది , ప్రభుత్వం పై రోశయ్యగారి విమర్శ . మీరు చెప్పిన దానిని రిఫర్ చేస్తున్నాను అంటే మీరు చెప్పిన అంశాలు రికార్డయి ఉన్నాయి . ఇలాంటి తప్పులు మీరు చేయరని వారు ఎదురుచూస్తున్నారు .

ఛైర్మన్ : మళ్లీ ఉపన్యాసం చెబుతున్నారు .

శ్రీ ఎం ఏ గఫూర్ : ఇ గవర్నెన్స్‌కు అప్పగించామని చెప్పారు . ఈ ముగ్గురు ఆఫీసర్స్ నివేదిక ఎప్పటిలోగా వస్తుంది మాకు తెలియదు . ఎప్పటివరకు టైం ఫిక్స్ చేశారో గవర్నమెంట్‌కు తెలియాలి . ఎప్పటిలోగా తెప్పిస్తారు . ఈ లోగా యధాతధ పరిస్థితి, ఏ డిపార్ట్‌మెంట్‌లో ఎవరైతే ఉన్నారో ఎంతమందిని పెట్టుకుంటారో తొలగిస్తారో మీరు చెప్పడంలేదు . మేము ఆరోపణ చేయడంలేదు . పాలసీ డెసిషన్ తీసుకున్నపుడు ఏ డిపార్ట్‌మెంట్స్‌కు ఎంత తీసుకోవాలో చూద్దాము . మాటిమాటికి అంటున్నారు . అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో టెన్త్ క్లాస్ పాసైన వారిని తీసుకున్నాము అగ్రికల్చర్ మినిస్టరుగారు అన్నారు ., ఎవరిని తీసుకున్నారు అని అడగము . ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు వారి రిజర్వేషన్ ప్రకారం ఇవ్వాలి . దీనిపై పాలసీ డెసిషన్ తీసుకోండి మాకు అభ్యంతరం లేదు . వారు ఎజిబిఎస్‌సి పాస్ కాకపోతే ఇవ్వవచ్చు . రాతపూర్వకమైన పరీక్ష జరిగింది . హయ్యెస్ట్ మార్కులు డిస్ట్రిక్ట్ లెవెల్ సెలక్షన్ కమిటీలో పాసయిన వారికి దయచేసి ప్రయారిటీ ఇవ్వండి . వారికి ఎక్స్‌పీరియన్స్ ఉంది, పనిచేస్తున్నారు . ప్రయారిటీ ఇచ్చి వేకెన్సీలు భర్తీ చేయండి . వొకేషనల్ లెక్చరర్లకు 36 నెలల నుండి జీతాలు లేవు ఇస్తారా లేదా ? . వొకేషనల్ టీచర్లను కంటిన్యూ చేస్తారా లేదా ? కంట్రాక్టు ఎంప్లాయీస్‌కు 6 మాసాల నుండి జీతాలు లేవు . ఈ బ్యాక్‌లాగ్ భర్తీచేసే విధంగా ఆదేశాలు ఎప్పుడు ఇస్తారు ? టెండర్లు కాల్‌ఫర్ చేస్తారా ? గవర్నమెంట్ మనం మేజర్ ఎంప్లాయర్‌గా ఉంటాము . మనకు సామాజిక బాధ్యత ఉంది . మినిమం వేజెస్ ఇంప్లిమెంట్ చేయాలి . లీస్ట్ టెండర్ ఉంటే మినిమం వేజెస్ కాకుండా తక్కువ తీసుకుంటే రు 10, 15 లకే పనిచేస్తావా లేదా అనే పద్ధతి న్యాయం కాదు . మినిమం వేజెస్ కంటే తక్కువ ఉన్న టెండర్స్ యాక్సెప్ట్ చేయము అని అన్ని డిపార్ట్‌మెంట్స్‌కు ఇనస్ట్రక్షన్స్ ఇవ్వండి .

ఛైర్మన్ : క్లారిఫికేషన్ మాత్రమే, దయచేసి ఉపన్యాసం వద్దు .

శ్రీ కె అచ్చన్నాయుడు ః అధ్యక్షా, రెండు నియుషాలు, మంచి క్లారిఫికేషన్లు పాయింట్లు అడుగుతాను . మంత్రిగారు అన్నారు . అచ్చనాయుడుగారు మాట్లాడుతూ, రెగ్యులర్ చేయమని చెప్పలేదు, గత ప్రభుత్వంలో వాళ్లే వేశారు అన్నారు . మా స్టాండ్ ఒకేలాగా ఉంటుంది మేము ఎప్పుడూ రాజకీయం మాట్లాడము . మంత్రిగారు మొదట ఏ ఏ శాఖలలో ఖాళీలు ఉన్నాయో వాటిని నింపాక కంట్రాక్టు బేసిస్ మీద టేకప్ చేస్తే బాగుంటుంది అన్నారు . వారు రిపోర్టులు రావాలని అన్నారు . ఎంతవరకు రెగ్యులర్ ఉద్యోగాలు ఇస్తారో చూద్దాము . మీరు ఈ రిపోర్టులు అన్నీ తెప్పించుకుని రెగ్యులర్ ఉద్యోగాలు ఇచ్చేంతవరకు హాస్పిటల్స్ అన్నీ మూసివేస్తారా ? వ్యవసాయ విధానం క్లోజ్ చేస్తారా ? హాస్పిటల్స్ అన్నీ ప్రస్తుతం కంట్రాక్టు విధానం పై ఆధారపడి నడుస్తున్నాయి . మీకు తెలుసు అందరికీ తెలుసు . యూజర్ చార్జీలు తీసివేయడం వలన కంటాక్టు ఉద్యోగులను హాస్పిటల్స్‌లో పూర్తిగా తీసివేశారు . హాస్పిటల్స్ మూతపడి పేదలు ఇబ్బందిపడుతున్నారు . దీనిపై క్లారిటీ ఇవ్వాలి .

వ్యవసాయ సీజన్ వచ్చింది . ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌ను వచ్చే నెల నుండి తీసివేస్తామని అన్నారు . రెగ్యులర్ ఉద్యోగులు వచ్చేవరకు పూర్తిగా తీసివేస్తే వ్యవసాయ విధానం ఏమవుతుంది ? రోశయ్యగారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం విజన్ 2020 పెట్టింది . మధ్యలో మారిపోయి విజన్ అమలుచేయలేక పోయారు మాది 5 సంవత్సరాల ప్రణాళిక, ఈ 5 సంవత్సరాలలో అన్నీ చేస్తామని అన్నారు . మీరు అధికారంలోకి రాకముందు ప్రతిక్కరు 25 లక్షల మందికి రెగ్యులర్ ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు . సంవత్సరానికి 5 లక్షలు, ఈ సంవత్సరం ప్రతి ఒక్కరం అడగలేకపోతున్నాము . రెండున్నర మాసాలు అయింది అని ప్రతి ఒక్కరూ మాట్లాడుతున్నారు . మీ ప్రణాళిక 5 సంవత్సరాలలో 25 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పినపుడు మొదటి సంవత్సరం 5 లక్షలు ఇవ్వాలి, ఎక్కడా దాని గురించి మాట్లాడడం లేదు, బడ్జెట్‌లో చెప్పలేదు, గవర్నరు ప్రసంగంలో చెప్పలేదు, ఇప్పుడు కూడా చెప్పడంలేదు . మీ విధానం ఏమిటి, రిపోర్టులు తెప్పించుకుని ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చేవరకు పరిస్థితి ఏమిటి ? రెండవది మీరు నిర్ణయాలు మాత్రం తీసుకుంటున్నారు, అమలు కావాలనే ఉద్దేశ్యం లేదు . మైనారిటీలకు 5 శాతం రిజర్వేషన్ ఇచ్చారు . వారికి ఉద్యోగాలు ఇవ్వాలని తీసుకోలేదు, మనసులో ఇది వారికి జరగకూడదు అని తీసుకున్నారు . మైనారిటీ రిజర్వేషన్ 5 శాతం ఇస్తే ఎవరో ఒకరు కోర్టుకు పోతారనే ఉద్దేశ్యంతో ఇచ్చారు .

ఛైర్మన్ ః మీరు క్లారిఫికేషన్ అడగండి .

శ్రీ కె అచ్చన్నాయుడు ః గ్రూప్ వన్ ఉద్యోగాలపై మొన్న ముఖ్యమంత్రిగారు వయో పరిమితి సడలించుతూ ఒక నిర్ణయం తీసుకున్నారు . మేము గత సంవత్సరం గ్రూప్ వన్‌కు నోటిఫికేషన్ ఇస్తూ, ఒక పరీక్ష కండక్ట్ చేశాము . మీరు మళ్లీ నోటిఫికేషన్ ఇస్తూ, 200 పోస్టులు ఎక్కువచేశామనీ, ఇంకొక నోటిఫికేషన్ ఇస్తామని అన్నారు . ఒక పరీక్షకు రెండు ఎగ్జామ్స్ ఎక్కడయినా ఉందా ? ఒకే పోటీ పరీక్షకు రెండు పరీక్షలు ఉండద్దని సుప్రీంకోర్టు డైరెక్షన్ ఇచ్చింది . కోర్టుకు వెళితే ఆగిపోతుంది . ఏదో పెట్టామని చెప్పడానికి తప్ప జరగాలని ఉద్దేశ్యం లేదు . గవర్నమెంట్ ఉద్యోగాలు ఇవ్వండి సంతోషిస్తాము .

ఛైర్మన్ ః సంబంధం లేనివి చెబితే ఎట్లా ? అయామ్ సారీ ... ఇక్కడ ఉన్న విషయం టెంపరరీ, కంట్రాక్టు ఎంప్లాయిస్ గురించి ఉంది . మీరు మాట్లాడేది దానికి సంబంధించింది కాదు . మీరు సంబంధిత విషయం మాట్లాడితే నాకు అభ్యంతరం లేదు కానీ క్లారిఫికేషన్ అడుగుతానని మళ్లీ ఉపన్యాసం మొదలుపెడితే ఎట్లా ? దయచేసి ఒక నిముషంలో పూర్తి చేయండి .

శ్రీ కె అచ్చనాయుడు ః ప్రభుత్వాన్ని అడుగుతున్నాను, రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఉద్యోగం ఇస్తామని ప్రతిక్కరూ చెప్పారు . ఇస్తే సంతోషిస్తాము . రెగ్యులర్ ఉద్యోగాలు ఇస్తామని అంటున్నారు, అంతవరకు హాస్పిటల్స్, వ్యవసాయ విధానం, విద్యావిధానం ఎక్కడిక్కడ నిలిచిపోయే పరిస్థితి మీ నిర్ణయంలో ఉంది కనుక, అంతవరకు ఇప్పుడు ఉన్న కంట్రాక్టు లెక్చరర్లను, అంగన్‌వాడి

వర్కర్లను, సిడిపిఓలను, విద్యావాలంటీర్లను, కంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులర్‌గా ఉద్యోగాలు ఇచ్చేవరకు కొనసాగిస్తారా లేదా అనేది స్పష్టంగా సమాధానం రాలేదు .
మ.1.50/బిపిఆర్/బివిఆర్

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, గవర్నమెంట్ స్టాండ్ గురించి చాలా క్లియర్‌గా చెప్పాను. రాష్ట్రంలో ఎంత మేరకు అవసరం వుందో, అవకాశం వుందో, ఆ మేరకూ చేయాలని ఒక పాలసీ డెసిషన్ తీసుకోవడం జరిగింది. దానిని అధ్యయనం చేయడానికి సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వారికి ఇవ్వడం జరిగింది. నివేదిక అందగానే చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఇక రెండోది, చిన్న చిన్న సర్వీసెస్ అన్నీ నిలిపివేస్తే, అన్ని శాఖలలో పనులు ఆగిపోతాయని అంటున్నారు. ఎందుకు ఆగిపోతాయి ? కాంట్రాక్ట్ కాల పరిమితిని పెంచి రెన్యువల్ చేయకపోతే వ్యవసాయ విస్తరణాధికారులు లేక పనులు దెబ్బ తింటాయని అంటున్నారు. అసలు రెగ్యులర్ ఎంప్లాయ్‌మెంట్ చేస్తామని అంటున్నాము కదా. అందువల్ల డిపార్ట్‌మెంట్స్‌లో పనులు ఆగిపోయే ప్రశ్నే ఉత్పన్నం కాదు. దానికి ఒక డెసిషన్ కూడా తీసుకోవడం జరిగింది.

వ్యవసాయ విస్తరణలో కాని, వ్యవసాయ శాఖలో కాని, అన్ని రకాల పోస్ట్‌లనూ నింపడానికి చర్యలు తీసుకుంటాము. యూజర్ ఛార్జెస్ తీసివేసిన తరువాత హాస్పిటల్స్‌లో పనిచేసే కాంట్రాక్ట్ సిబ్బందికి జీతాలు చెల్లించలేకపోవడం వల్ల పనులు ఆగిపోతాయని, రోగులకు అసౌకర్యం జరుగుతుందని అంటున్నారు. అసలు యూజర్ ఛార్జెస్ క్రింద లాస్ట్ టైమ్ కలెక్ట్ చేసింది ఎంత ? కేవలం రు.18 కోట్లు. దాని నుంచి మనం ఎవరికీ జీతభత్యాలు ఇవ్వడం లేదు సర్వీసెస్ ఆగిపోవడానికి. అందుకనే ఇవన్నీ బాగా అధ్యయనం చేయాలి. ఈ వివరాలన్నీ వచ్చిన తరువాత నిర్ణయాలు తీసుకుంటాము. మనకు నివేదిక వచ్చిన తరువాత, ఈ రోజు జరిగిన 304లో వచ్చిన సలహాలు, సూచనలనూ పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. ఎప్పుడూ చెప్పిన మాటకు కట్టుబడి వుంటుంది కాంగ్రెస్ పార్టీ. దానిని అతిక్రమించడం లేదు, కాదని అనడమూ లేదు. ఆ నివేదిక రాగానే దానిని అమలు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. on Monday the 26th July, 2004.

(The House then adjourned at 2.00 p.m. to meet again at 8.30 a.m. on Monday, the 26th July, 2004)